WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, మార్చి 30, 2025 | సంపుటి - 21 | సంచిక 193 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

టాప్ మెహందీ ఆర్టిస్ట్ పింకీ ఆత్మహత్య

కుటుంబ కలహాలతోనేనని పోలీసుల అనుమానాలు

టాప్ మెహందీ ఆర్టిస్ట్ పింకీ చున్నీతో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడిరది. స్థానికులు ఇచ్చిన సమాచారం అందుకున్న అత్తాపూర్ పోలీసుల హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. సంవత్సరం క్రితం అమిష్ లోయాతో పింకి కోర్టు మ్యారేజ్ చేసుకున్నారు. అయితే కుటుంబ కలహాల కారణంగానే ఆత్మహత్య చేసుకున్నట్లు తెలియవచ్చింది.

వివరాలు 2లో..

పది పేపర్ల తరలింపులో

పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం

జవాబు పత్రాలు డ్యామేజ్
ఆందోళనలో విద్యార్థులు.. తల్లిదండ్రులు

ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. ఎక్కడో ఒకచోట కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో అధికారులు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పదో తరగతి పరీక్షలకు సంబంధించిన సైన్స్ పేపర్ 1 ఆన్సర్ షీట్లను తరలించడంతో పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

వివరాలు 2లో..

హఫీజ్‌పేట్‌లో భారీ క్రికెట్

బెట్టింగ్ ముఠా

బెట్టింగ్ నిర్వహిస్తున్న దంపతుల అరెస్ట్

హైదరాబాద్‌లోని హఫీజ్‌పేట్‌లో భారీ క్రికెట్ బెట్టింగ్ ముఠాను మియాపూర్ ఎస్‌ఓటి పోలీసులు బట్టబయలు చేశారు. ఫేక్ కంపెనీల పేరిట బ్యాంక్ ఖాతాలను ఓపెన్ చేసి, ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న భార్యభర్తలను పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

2

ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

సుక్మా జిల్లా కెర్లాపాల్ సమీపంలో ఘటన

16 మంది మావోయిస్టుల హతం

భద్రతా బలగాలు.. మావోల మధ్య ఎదురుకాల్పులు • ఇద్దరు జవాన్లకు గాయాలు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):

మావోయిస్టులకు కంచుకోటగా పేరొందిన చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో మరో భారీ ఎన్‌కౌంటర్ కలకలం రేపుతోంది. సుక్మా జిల్లా కెర్లాపాల్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 16మంది మావోయిస్టులు మృతి చెందగా ఇద్దరు జవాన్లకు గాయాలయ్యాయి. ఇటీవలి కాలంలో వరుస ఎన్‌కౌంటర్‌లతో దండకారణ్యం దద్దరిల్లుతోంది. సుక్మా జిల్లా గోగుండా-ఉప్పన్ పల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశమయ్యారనే పక్కా సమాచారంతో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి.

2లో

భద్రతాబలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎదురు కాల్పుల్లో 16మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీస్ వర్గాలు వెల్లడించాయి. అయితే ఇంకా ఎదురు కాల్పులు జరుగుతున్నాయని, మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నట్లు ఓ పోలీస్ అధికారులు తెలిపారు. ఎదురుకాల్పులు జరిగిన ప్రదేశంలో మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. అలాగే గాయపడ్డ ఇద్దరు జవాన్లను ఆస్పత్రికి తరలించారు. సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ పర్యవేక్షణలో భద్రతా బలగాలు మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టినట్లు తెలుస్తోంది.

ముస్లింలకు ఎక్కువ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీయే

- కొడంగల్ ప్రజలు ఇచ్చిన శక్తితోనే పాలన
- వారి సమస్యలు తీర్చేందుకు ఎప్పుడూ సిద్ధమే
- ఇఫ్తార్ విందులో పాల్గొన్న సిఎం రేవంత్

ఇవరాలు 5లో..

వడ్డీ రాయితీ గడువు పొడిగించాలి

వరుసగా రెండ్రోజులు పండగలతో ఇబ్బందులు

ఇప్పటికే వేయికోట్లకు పైగా పన్ను వసూళ్లు

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఆస్తి పన్నుపై 'వన్ -టైమ్ సెటిల్‌మెంట్'కు మరో రెండు రోజులే గడువు ఉంది. ఇప్పటికే వేయికోట్ల మేర పన్నులు వసూలైనట్లు పురపాలక శాఖ తెలిపింది. ఆదివారం ఉగాది, సోమవారం రంజాన్ కారణంగా ప్రజలు పండగ బిజీలో ఉన్నారని, మరో వారం రోజుల పాటు పొడిగించాలని పలువురు కోరుతున్నారు.

2

సన్నబియ్యం పంపిణీ

చారిత్రాత్మక నిర్ణయం

- దేశంలో తెలంగాణలో మాత్రమే పంపిణీ
- సన్నబియ్యంతో అదనంగా 2800 కోట్ల భారం
- నేడు సిఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం
- పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

ఆపరేషన్ బ్రహ్మ..

- మయన్మార్‌లో వరుస భూకంపాలపై భారత్ సాయం అందచేత...
- భూ ప్రకంపనలతో వణికిపోతున్న జనాలు
- ఇప్పటికే వేయి దాటిన మృతుల సంఖ్య
- ముమ్మరంగా సహాయక చర్యలు

2

బీసీ రిజర్వేషన్ బిల్లుపై

బీజేపీ రివర్స్‌గేర్

అమిత్ షా ఎఫెక్ట్ ఉందని ప్రచారం

హైదరాబాద్, నినాదం:

బీసీలకు 42శాతం రిజర్వేషన్ల బిల్లుపై తెలంగాణ బీజేపీ రివర్స్ గేర్ వేసింది. ఇప్పటి దాకా విద్య ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో బీసీలకు అమల్లో ఉన్న 29 శాతం రిజర్వేషన్లను 42 శాతానికి రిజర్వేషన్ల పెంచుతూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది.

హైదరాబాద్‌లో లింక్ రోడ్ల నిర్మాణం

ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు సమయమూ ఆదా కావడమే ముఖ్యం

ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా నిర్మాణాలు | భూ సేకరణకు వెనకాడకుండా రోడ్లు

అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

2

హైదరాబాద్, మార్చి 29(నినాదం):

హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రోడ్ల విస్తరణకు అవసరమైన చోట భూ సేకరణ చేపట్టాలని, ధర ఎక్కువైనా వెనక్కి పోవద్దని అన్నారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూ సేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు

సీఎం సుఖ్వీందర్ సమక్షంలో ఎంవోయూ

నిరంతరంగా విద్యుత్ లభ్యతే కారణమన్న భట్టి

2

సిమ్లా, నినాదం: తెలంగాణలో వేగంగా పెరుగుతోన్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని అవసరమైన విద్యుత్ కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ మేరకు హిమాచల్‌తో ఒప్పందాన్ని చేసుకుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్‌తో ఒప్పందం చేసుకోగా ఇప్పుడు హిమాచల్‌తో ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది.

సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

దేశంలో తెలంగాణలో మాత్రమే పంపిణీ
సన్నబియ్యంతో అదనంగా 2800 కోట్ల భారం
నేడు సిఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం
పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

సూర్యాపేట,మార్చి29(నినాదం):

సన్నబియ్యం పంపిణీ రాష్ట్ర చరిత్రలో నిలిచి పోయే కార్యక్రమమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉగాది రోజున ఇది ప్రారంభం కానుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. శనివారం మెల్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెల్లరేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉగాది రోజున ఆదివారం హుజూర్‌నగర్ వేదికగా ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి అర్హులందరికీ రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా మరో 30 లక్షల మందిని రేషన్‌కు అర్హులుగా గుర్తించబోతున్నట్లు వెల్లడి రచారు. పేదలకు త్వరలో ఉప్పు, పప్పు, చింతపండు వంటి సరకుల్ని కూడా రేషన్‌దుకాణాల ద్వారా అందిస్తామని చెప్పారు. దొడ్డుబియ్యం స్థానంలో సన్నబియ్యం పంపిణీ వల్ల రాష్ట్రంపై రూ.2,800 కోట్ల అదనపు భారం పడనుంది. ఆ భారాన్ని భరించాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. దేశంలోనే పేదలకు సన్నబియ్యం అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలవబోతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించబోతున్నామని చెప్పారు. ప్రతి లబ్ధిదారుకు 6 కిలోల బియ్యం ఇస్తాం. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చని కూడా తెలిపారు. అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరుంటే కార్డులేకపోయినా రేషన్ తీసుకోవచ్చన్నారు. నా సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఇంత మంచి సంక్షేమ పథకాన్ని చూడలేదన్నారు. రేషన్‌కార్డుపై ప్రధాని ఫొటో గురించి ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని అన్నారు. కొత్తగా జారీచేసే వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్‌కార్డుల సంఖ్య కోటికి, లబ్ధిదారులు 3.10 కోట్ల మంది అవుతారని అంచనా వేస్తున్నట్లు వెల్లడిరచారు. సన్నబియ్యాన్ని రాష్ట్ర అవసరాలకే వాడతాం. ఎఫ్‌సీఐకి ఇవ్వం. దొడ్డు బియ్యం మాత్రమే ఇస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

టాప్ మెహందీ ఆర్టిస్ట్ పింకీ ఆత్మహత్య

హైదరాబాద్, నినాదం:

టాప్ మెహందీ ఆర్టిస్ట్ పింకీ చున్నీతో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడిరది. స్థానికులు ఇచ్చిన సమాచారం అందుకున్న అత్తాపూర్ పోలీసుల హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. సంవత్సరం క్రితం అమిష్ లోయాతో పింకి కోర్టు మ్యారేజ్ చేసుకున్నారు. అయితే కుటుంబ కలహాల కారణంగానే ఆత్మహత్య చేసుకున్నట్లు తెలియవచ్చింది. మరో ఘటన.. న్యూస్ లైన్ నిర్వాహకుడు యూట్యూబర్ శంకర్‌పై అంబర్‌పేట పోలీస స్టేషన్‌లో ఆత్యాచారం కేసు కేసు నమోదు అయింది. శంకర్ తనను ప్రేమ పెళ్లి పేరుతో మోసం చేశాడని, మాయ మాటలు చెప్పి అత్యాచారం చేశాడని ఓ మహిళ పిర్యాదు చేశారు. పెళ్లి చేసుకోమని అడిగినందుకు తనను బెదిరిస్తున్నాడంటూ ఆమె పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసింది. దీంతో శంకర్‌పె బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు శంకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం కోర్టులో హాజరు పరుస్తారు. కాగా నిజామాబాద్, ముబారక్ నగర్‌కు చెందిన బింగి కమల అనే మహిళ హత్య చేసుకుంది. పద్మ అనే మహిళతో గత 11 సంవత్సరాలుగా పరిచయం ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని పరస్థితిని సమీక్షించారు. మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పద్మ పెద్ద కుమారుడు కమలను కారులో తీసుకెళ్లి హత్య చేసినట్టు పోలీసులు భావిస్తున్నారు. కమల మెడలో ఉన్న బంగారం దొంగిలించడానికి హత్య చేసినట్టు ఆమె కుటుంబ సభ్యులు ఆరోపించారు. దాస్ నగర్ చెరువు దగ్గరలో ఉన్న చెట్ల పొదల్లో డెడ్ బాడీ దొరికింది. మృతురాలికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. పోసొలు దర్యాప్తు చేస్తున్నారు.

ఛత్తీస్‌గడ్‌లో భారీ ఎన్ కౌంటర్

కాగా ఆపరేషన్ కగార్ పేరిట హోం మంత్రి అమిత్ షా పర్యవేక్షణలో ఆపరేషన్ కగార్ కొనసాగుతున్న క్రమంలో ఇటీవలి కాలంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లలో సుమారు 30మంది మావోయిస్టులు మృతి చెందారు.

ఏప్రిల్ 4న బీజాపూర్ బంద్‌కు పిలుపు..

ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను హతమార్చడాన్ని ఖండిస్తూ ఏప్రిల్ 4న బీజాపూర్ బంద్‌కు మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది. మావోయిస్టు పశ్చిమ బస్తర్ కమిటి అధికారి ప్రతినిధి మోహన్ పేరిట లేఖను విడుదల చేశారు. మూడు మాసాల్లో చత్తీస్‌ఘడ్‌లో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్‌లలో సుమారు వంద మంది మావోయిస్టులు మృతి చెందారని,ఇవన్నీ ప్రభుత్వ హత్యలని ఆయన పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ పోరాటం విషయంలో రాజీపడేది లేదంటూ, ఎన్‌కౌంటర్‌ల పేరుతో మావోయిస్టులను హత్య చేయడాన్ని ఖండిస్తూ ఏప్రిల్ 04న బీజాపూర్ బంద్ పాటించాలని ఆయన లేఖలో పేర్కొన్నారు.

హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు

తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ– 2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో విద్యుత్ ఒప్పందం చేసుకోవడం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ భద్రతను పెంచుకునే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర భాగస్వామ్యంతో ఆర్థికంగా మేలైనది, స్వచ్ఛమైన విద్యుత్‌ను పొందేందుకు ఈ ఒప్పందం గొప్ప ముందడుగన్నారు. శనివారం ఆయన హిమాచల్ రాజధాని సిమ్లాలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖూతో సమావేశమైన భట్టి.. విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్నారు. థర్మల్ పవర్‌తో పోల్చినప్పుడు జల విద్యుత్ వ్యయం తక్కువగా ఉంటుందని భట్టి అన్నారు. అంతేకాకుండా థర్మల్ పవర్ ఉత్పత్తి ఖర్చు ఏటా పెరుగుతూ ఉండగా.. హైదల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతూ వస్తోందన్నారు. ఎక్కువ జీవనదులు ఉన్న రాష్ట్రం కావడంతో సంవత్సరంలో 9 నుంచి 10 నెలల పాటు నిరంతర హైదల్ పవర్ ఉత్పత్తికి అనువుగా ఉంటుందని అన్నారు. ఇక్కడ విద్యుత్ సరఫరా అధికంగా ఉండడమే ఒప్పందానికి కారణమన్నారు. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, పర్యావరణ హితమైన విద్యుత్‌ను అందించేందుకు అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్టులను తెలంగాణ జెన్‌కో నామినేషన్ విధానంలో చేపడుతుందని భట్టి తెలిపారు. తెలంగాణలో నిరంతర విద్యుత్‌కు అంతరాయం లేకుండా అసవరమైన మేరకు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రజలపై భారం పడకుండా కూడా జాగ్రత్తలు తీసుకున్నామని డిప్యూటి సిఎం భట్టి అన్నారు.

పదో పేపర్ల తరలింపులో పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం

ఖమ్మం :

ముఖ్యమైన పరీక్షల్లో అధికారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. ఎక్కడో ఒకచోట కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో అధికారులు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పదో తరగతి పరీక్షలకు సంబంధించిన సైన్స్ పేపర్ 1 ఆన్సర్ షీట్లను తరలించడంతో పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీస జాగ్రత్తలు పాటించకుండా టెన్త్ పరీక్షల ఆన్సర్ పేపర్లు తరలిస్తుండటంతో అవి నలిగి పోయి డ్యామేజ్ అయ్యాయి. దీంతో పదో తరగతి విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో జాగ్రత్తగా, భద్రంగా తీసుకెళ్లాల్సిన పదో తరగతి ఆన్సర్ పేపర్లను చిత్తు కాగితాల మాదరిగా మూటగట్టి తీసుకెళ్లడం పట్ల విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన ప్రశ్నాపత్రాలను ఎంతో జాగ్రత్తగా తీసుకెళ్లాల్సి ఉండగా.. ఈ విధంగా పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమని మండిపడుతున్నారు. తాము రాసిన ఆన్సర్ షీట్లు ఎక్కడ చిరిగిపోయాయో అని.. వాల్యూయేషన్ చేసే సమయంలో సిబ్బంది వీటిని ఏవిధంగా పరిగణలోకి తీసుకుంటారో అని, మార్కులు ఏ విధంగా వేస్తారో అని భయపడుతున్న పరిస్థితి. కారేపల్లిలో పదో తరగతి పరీక్షలు జరిగిన తర్వాత సైన్స్ పేపర్ 1కు సంబంధించి ఆన్సర్ పేపర్లను పోస్టల్ సిబ్బంది జాగ్రత్తగా ప్యాక్ చేసి తరలించాల్సి ఉంది. అయితే ఆన్సర్ పేపర్లను సరైన విధంగా ప్యాక్ చేయకుండా పేపర్లను తరలించడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పరీక్షలు రాసిన విద్యార్థులు కూడా భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎగ్జామ్ పేపర్లను పోలీసు భద్రతతో తీసుకెళ్లి పరీక్షా కేంద్రాల్లో ఇచ్చి, విద్యార్థుల చేత పరీక్షలు రాయిస్తారో.. అదే విధంగా పరీక్ష రాసిన పేపర్లను కూడా అంతే జాగ్రత్తగా తీసుకెళ్లాల్సి ఉంటుంది. కానీ ఆన్సర్ పేపర్లను తరలించడంతో విద్యాశాఖ అధికారులు, పోస్టల్ సిబ్బంది మాత్రం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించారు. డ్యామేజ్ అయిన ఆన్సర్ పేపర్ల పరిస్థితి ఏంటి అని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

హైదరాబాద్‌లో లింక్ రోడ్ల నిర్మాణం

రాజధాని నగరంతో పాటు హెచ్ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలో విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని సీఎం అన్నారు. అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్ తదితరులు పాల్గొన్నారు

వడ్డీ రాయితీ గడువు పొడిగించాలి

హైదరాబాద్, (నినాదం):

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఆస్తి పన్నుపై 'వన్ –టైమ్ సెటిల్‌మెంట్'కు మరో రెండు రోజులే గడువు ఉంది. ఇప్పటికే వేయికోట్ల మేర పన్నులు వసూలైనట్లు పురపాలక శాఖ తెలిపింది. ఆదివారం ఉగాది, సోమవారం రంజాన్ కారణంగా ప్రజలు పండగ బిజీలో ఉన్నారని, మరో వారం రోజుల పాటు పొడిగించాలని పలువురు కోరుతున్నారు. గడువును ఏప్రిల్ మొదటి వారం వరకు పొడిగించాలని పలుచోట్ల వినతులు అందిస్తున్నారు. తమకు కలిసిన నేతల ముందు వివరిస్తున్నారు. ఈ నెల 31 వరకు పన్ను బకాయిలు చెల్లిస్తే 90శాతం వడ్డీ రాయితీ ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం అవకాశం కల్పించింది. జీహెచ్ఎంసీ తరహాలో ఆస్తి పన్నుపై వడ్డీలో 90శాతం రాయితీ ఇవ్వాలని పురపాలక శాఖ నిర్ణయించింది. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవడంతో ఆస్తిపన్ను వసూళ్లు రూ.వెయ్యి కోట్లు దాటిందని రాష్ట్ర పురపాలక శాఖ తెలిపింది. రాష్ట్రంలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో కలిపి ఇప్పటివరకు రూ.1010 కోట్ల మేర ఆస్తిపన్ను వసూలైనట్లు అధికారికంగా వెల్లడిరచింది. మార్చి 31 నాటికి ఆస్తిపన్ను బకాయిలపై 10 శాతం వడ్డీ చెల్లించిన వారికి ఓటీఎస్ వర్తిస్తుందని పురపాలకశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నేపథ్యంలో మార్చి 30, 31న సెలువులై నప్పటికీ ప్రజలు ఆస్తి పన్ను చెల్లించవచ్చని తెలిపింది. రెండు రోజుల్లో ఆస్తిపన్ను చెల్లించి వడ్డీపై 90శాతం రాయితీ సద్వినియోగం చేసుకోవాలని పురపాలక శాఖ సూచించింది. ఈ రెండు రోజులు చెల్లింపులను తీసుకుంటామని అన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరారు.

బీసీ రిజర్వేషన్‌పై బీజేపీ చిత్తశుద్ధిని చాటుకోవాలి

నాడు బీసీలకు బీఆర్ఎస్ పెద్దపీట.. పలు ఉన్నత స్థానాలు
మోసం చేస్తే గుణపాఠం తప్పదు : కవిత

హైదరాబాద్ :

బీసీల రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ పార్టీ చిత్తశుద్ధిని చాటుకోవాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కామారెడ్డిలో శనివారం బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లుల స్థితిపై ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు. ఈ బిల్లులను కేంద్రం ఆమోదించడంపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సమాధానం చెప్పాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 52 శాతం అని తేలిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. కాంగ్రెస్ చేసిన కుల సర్వే ద్వారా బీసీల జనాభా తగ్గించి.. ఓసీల జనాభాను పెంచారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. గ్రామాల వారీగా కులాల వారీగా ప్రభుత్వం జనాభా లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. ఎంబీసీ కులాలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని అన్నారు. ఇంత వరకు ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఎందుకు ఏర్పాటు చేయలేదని నిలదీశారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. కానీ తమ పోరాటం వల్ల విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ చట్టాలు చేసిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ హయాంలో బీసీలకు లక్షా 55 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. కులవృత్తులను బలోపేతం చేస్తుంటే కొంత మంది ఎగతాళి చేశారని అన్నారు. కానీ గత 15 నెలలుగా కులవృత్తులు ఏ విధంగా కుదేలయ్యాయో చూస్తున్నామని చెప్పారు. బీసీ నాయకత్వం బలపడడానికి ఐదుగురిని రాజ్యసభకు, 8 మందికి ఎమ్మెల్సీ,58 మందికి కార్పొరేషన్ చైర్మన్ల పదవిని ఇచ్చామని గుర్తుచేశారు.

భారీ క్రికెట్ బెట్టింగ్ ముఠా

హైదరాబాద్ :

హైదరాబాద్‌లోని హఫీజ్‌పేట్‌లో భారీ క్రికెట్ బెట్టింగ్ ముఠాను మియాపూర్ ఎస్ఓటి పోలీసులు బట్టబయలు చేశారు. ఫేక్ కంపెనీల పేరిట బ్యాంక్ ఖాతాలను ఓపెన్ చేసి, ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న భార్యభర్తలను పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మాడిశెట్టి అజయ్, అతని భార్య సంధ్య కలిసి మూడు క్రికెట్ బెట్టింగ్ యాప్స్ ద్వారా భారీ స్థాయిలో బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. పోలీసులు వీరి అకౌంట్లను పరిశీలించగా, ఏకంగా 40 లక్షల రూపాయల విలువైన బెట్టింగ్ లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. పోలీసులు బెట్టింగ్ ముఠాను పట్టు–కునే క్రమంలో నిందితుల నుంచి రూ. 55,000 నగదు, బ్యాంక్ ఖాతాల్లో రూ.22 లక్షలు స్వాధీనం చేసుకున్నారు.. అంతేకాకుండా.. మొత్తం 7 అకౌంట్లను గుర్తించారు. అజయ్ గతంలోనే నాలుగు సార్లు క్రికెట్ బెట్టింగ్ కేసుల్లో పట్టు–బడ్డాడు. అయినప్పటికీ, మరోసారి బెట్టింగ్ నిర్వహిస్తూ పోలీసులకు దొరికిపోయాడు. పోలీసులు ఈ బెట్టింగ్ ముఠాతో సంబంధమున్న ముగ్గురు ఫంటర్లను అదుపులోకి తీసుకుని, వారిని మియాపూర్ పోలీసులకు అప్పగించారు. హైదరాబాద్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్ మాఫియా భారీగా విస్తరించిందని స్పష్టమవుతోంది. అధికారులు అలాంటి అక్రమ కార్యకలాపాలపై మరింత నిఘా ఉంచాలని కోరుతున్నారు.

బీసీ రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ రివర్స్‌గేర్

అమిత్ షా ఎఫెక్ట్ ఉందని ప్రచారం

హైదరాబాద్, నినాదం:

బీసీలకు 42శాతం రిజర్వేషన్ల బిల్లుపై తెలంగాణ బీజేపీ రివర్స్ గేర్ వేసింది. అయితే ఈ బిల్లు ఇప్పటికే శాసన సభలోను, శాసన మండలిలో ఆమోదం పొందింది. ఇప్పటి దాకా విద్య ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో బీసీలకు అమల్లో ఉన్న 29 శాతం రిజర్వేషన్లను 42 శాతానికి రిజర్వేషన్ల పెంచుతూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా కుల గణన నిర్వహించింది. ఈ గణనలో 56.36 శాతం బీసీలు రాష్ట్రంలో ఉన్నట్లు తేలింది. ఈ మేరకు బీసీలకు 42శాంత రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టినపుడు బీజేపీ ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదించదని కొన్ని పార్టీలు ప్రచారం చేస్తున్నాయని.. అది తప్పుడు ప్రచారమని అసెంబ్లీలో బీసీ రిజర్వషన్ల బిల్లుపై చర్చ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్దతు తెలిపిన తెలంగాణ బీజేపీ నేతలు ఇప్పుడు మాట మారుస్తున్నారు. రాష్ట్ర బీజేపీ వైఖరి మార్చుకోవడం వెనక అమిత్ షా ఎఫెక్ట్ ఉందని ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులతో ఢిల్లీ వెళ్లిన రాష్ట్ర బీజేపీ నేతలు కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిశారు. ఆ సమావేశంలో బీజేపీ కేంద్ర పార్టీ విధానానికి వ్యతిరేకంగా బీసీ బిల్లుకు ఎలా మద్దతు ప్రకటించారని అమిత్ షా ప్రశ్నించారని సమాచారం..తెలంగాణ బీజేపీ నేతలపై షా ఎఫెక్ట్ పడటంతో ముస్లింలను బీసీల్లో కలిపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లు రూపొందించడం తప్పని తెలంగాణ బీజేపీ నేతలు అభ్యంతరం తెలుపుతున్నారు. మొత్తానికి బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో సంపూర్ణ మద్దతు తెలిపిన తెలంగాణ బీజేపీ అమిత్ షా ఎఫెక్ట్‌తో ఇప్పుడు ఇరకాటంలో పడినట్లు కనిపిస్తోంది.

ఆపరేషన్ బ్రహ్మ..

న్యూఢిల్లీ,మార్చి29(నినాదం):

మయన్మార్, థాయ్‌లాండ్‌లో సంభవించిన భూకంపం తీవ్ర విషాదాన్ని మిగలల్చింది. మయన్మార్‌లో మరోమారు శనివారం భూకంపం సంభవించడంతో ప్రజలు వణికిపోయారు. ఇప్పటి వరకు భూకంపంతో 1600మందికి పైగా మృతి చెందినట్లు తెలుస్తోంది. మయన్మార్, థాయ్‌లాండ్ దేశాలను శుక్రవారం రెండు అత్యంత శక్తిమంతమైన భూకంపాలు కుదిపేసిన విషయం తెలిసిందే. నిమిషాల వ్యవధిలోనే చోటు చేసుకున్న భూ ప్రకంపనలతో మయన్మార్, థాయ్ దేశాలు వణికిపోయాయి. రోడ్లు, వంతెనలు, ఎయిర్‌పోర్ట్‌లు దెబ్బతిన్నాయి. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ విపత్తులో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ముఖ్యంగా మయన్మార్ ఈ విపత్తుకు తీవ్రంగా ప్రభావితమైంది. మృతుల సంఖ్య కూడా అక్కడ భారీగానే ఉంది. తాజా సమాచారం ప్రకారం రెండు దేశాల్లో భూకంపం కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 1,000 దాటింది. మయన్మార్‌లో కనీసం 1002 మంది మరణించినట్లు మయన్మార్ మిలిటరీ అధికారులు ఓ ప్రకటనలో వెల్లడిరచారు. మరో, 2376 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. శిథిలాల కింద వందల మంది చిక్కుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మర సహాయ చర్యలు కొనసాగుతున్నట్లు వెల్లడిరచారు. శిథిలాల తొలగింపు తరవాత మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా.. బ్యాంకాక్ లో 10 మంది మరణించగా.. ఓ భారీ భవంతి కూలిన ఘటనలో దాదాపు 100 మంది నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. అయితే రెండు దేశాల్లో మరణాల సంఖ్య 10 వేలు దాటే అవకాశం ఉన్నదని అమెరికా ఏజెన్సీ అంచనావేసింది. భూకంపం కారణంగా కూలిన 30 అంతస్తుల భవంతి కింద మరో 43 మంది చిక్కుకుపోయారు. వీరిని వెలికి తీసేందుకు సహాయకచర్యలు జరుగుతున్నాయి. అయితే మయన్మార్‌లో భూకంపం సంభవించిన వెంటనే ప్రధాన నరేంద్ర మోదీ ఆ దేశాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే భారత్ నుంచి ఆ దేశానికి సహాయపు సామాగ్రిని విమానంలో పంపించారు. భూవిలయంతో వణికిపోయిన మయన్మార్‌ను తాజాగా మరిన్ని ప్రకంపనలు కలవరపెడుతున్నాయి. శుక్రవారం అత్యంత తీవ్రతతో పలుసార్లు కంపించగా.. శనివారం కూడా ప్రకంపనలు వస్తున్నాయి. ఉదయం 11.53 సమయంలో 4.3తీవ్రతతో భూమి కంపించింది. మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత 3.8 తీవ్రతతో ఒకసారి, తాజాగా 2.50 గంటల సమయంలో 4.7 తీవ్రతతో మరోసారి ప్రకంపనలు వచ్చినట్లు– భారత్‌లోని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ వెల్లడిరచింది.

భూకంప బాధిత దేశాన్ని ఆదుకునేందుకు అంతర్జాతీయ సమాజం తమవంతు సాయాన్ని పంపిస్తున్న సమయంలో తాజా ప్రకంపనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. మయన్మార్‌లోని ఓ ప్రాంతంలో భూకంపం తర్వాత భూమిలో నుంచి నీళ్లు ఉబికి వస్తుండటం విస్మయానికి గురిచేసింది. ఒక్కోసారి వందల అడుగులు బోరు వేసినా దొరకని నీళ్లు భూకంపం దెబ్బకు పొంగుకుంటూ వస్తున్నాయని ఈ వీడియో చూసిన వాళ్లంతా నోరెళ్లబెట్టారు. అయితే.. భూకంపం వల్ల వాటర్ లైన్స్ పగిలిపోయి ఇలా అయి ఉండొచ్చని.. అంతేతప్ప ఇవి భూమి లోపల నుంచి వస్తున్న నీళ్లు కావని ఎక్కువ మంది నెటిజన్లు అభిప్రాయపడ్డారు. భూ ఫలకాల్లో మార్పులు సంభవించినప్పుడల్లా భూకంపాలు సంభవిస్తుంటాయి. నేపాల్, టిబెట్, భూటాన్, చైనాలోని ఎత్తైన ప్రాంతాలపై దీని ప్రభావం ఉంటుంది. భవిష్యత్‌లోనూ భూకంప ప్రమాదాలు పొంచి ఉన్నాయని సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు. పలుచోట్ల ఎత్తైన ఆలయాలు, గోపురాలు కుప్పకూలాయి. మండాలెలో ఇర్రవడ్డీ నదిపై ఉన్న అతి పురాతన అవా బ్రిడ్జి కూలిపోయింది. ప్రకృతి విలయంతో వణికిన మయన్మార్, థాయ్‌లాండ్‌లను ఆదుకునేందుకు ప్రపంచ దేశాలు ముందుకొస్తున్నాయి. ఇప్పటికే భారత్.. 'ఆపరేషన్ బ్రహ్మ' కింద మయన్మార్‌కు 40 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. టెంట్లు, దుప్పట్లు–, స్లీ

టీడీపీ జాతీయ భావాలు కలిగిన ప్రాంతీయ పార్టీ

- ఎన్టీఆర్‌కు భారత రత్న అవార్డు ఇవ్వాలి
- రైతు, ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు పాలాడి రామారావు



కరీంనగర్, మార్చి29 (నినాదం న్యూస్) : సినిమా రంగంపై తనదైన ముద్ర వేసి, క్షణం తీరికలేని పరిస్థితుల్లో ఉన్నప్పటికీ నాటి కాంగ్రెస్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడే లక్ష్యంతో నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని రైతు ప్రజా సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. ఎన్టీఆర్ సినిమా రంగంలోనే కాకుండా రాజకీయాలలో కూడా ఎనలేని కీర్తి సాధించారని తెలిపారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ఎలుగెత్తి చెప్పి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత టీడీపీకి దక్కిందని, ఇది దేశ రాజకీయ చరిత్రలోనే లిఖించదగిన పరిణామం అని రామారావు తెలిపారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ బైపాస్ రోడ్డు లోని ఎన్టీఆర్ విగ్రహానికి పోలాడి రామారావు నాయకుల తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వ అధినేతగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు పెన్నిధిగా నిలిచారని కొనియాడారు. మహిళలకు ఆస్తిలో వాటా, రెండు రూపాయలకు కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మండలాల ఏర్పాటు, ట్యాంకు బండ్‌పై విగ్రహాలు, హుస్సేన్‌సాగర్‌లో అతిపెద్ద బుద్ధ విగ్రహం ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని అన్నారు. తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం స్వర్గీయ నందమూరి తారక రామారావు నేతృత్వంలో తెలుగు దేశం పార్టీ ఆవిర్భవించి 9 నెలల్లోనే అధికారం లోకి వచ్చి సమాజమే దేవాలయం అనే సిద్ధాంతంతో ప్రజలే దేవుళ్లుగా భావించి రైతుల,బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి,రాష్ట్రాభివృద్ధికి, ఎంతో కృషి చేశారన్నారు. బీసీలలో రాజకీయ చైతన్యం తెచ్చిన గొప్ప మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. సమితి వ్యవస్థలను రద్దు చేసి, ప్రజలకు పాలన అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో మాండలిక వ్యవస్థను ఏర్పాటు చేశారని రామారావు చెప్పారు. ఎన్టీఆర్ పరిపాలనను చూసి ఓర్వలేక ఆనాటి కేంద్ర ప్రభుత్వ పెద్దలు 1984 లో ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని అప్రజాస్వామికంగా రద్దు చేయగా, ఉవ్వెత్తున ఎగిసిన ప్రజా పోరాటంతో నెల రోజులకే మళ్లీ ప్రభుత్వాన్ని పునరుద్ధరించిన విషయాన్ని గుర్తు చేశారు. 1984 లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ హత్య అనంతరం జరిగిన లోకసభ ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ 30 లోక్ సభ సీట్లు సాధించి లోక్ సభ లో ప్రధాన ప్రతిపక్షంగా సమర్థవంతమైన పాత్రను పోషించిందని అన్నారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు కు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డు ఇవ్వాలని పోలాడి రామారావు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

గుట్టలను మింగేస్తున్నారు

- అనుమతులు గోరంత తవ్వకాలు కొండంత
- అనుమతులు లేని గ్రానైట్ త్రవ్వకాలను సీజ్ చెయ్యాలి
- భూగర్భ గనుల శాఖ కు ఫిర్యాదు చేసిన గట్టు సాయిరాం

జమ్మికుంట, మార్చి 29 (నినాదం న్యూస్) : భూగర్భ గనుల అధికారుల నిర్లక్ష్యానికి కోట్లాది రూపాయల విలువచేసే ప్రభుత్వ ఖనిజ సంపద అన్యాక్రాంతమవుతుందని గోరంత అనుమతులు తీసుకొని కొండంత కొండలను తవ్వేస్తున్నారని సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం శనివారం భూగర్భ గనుల శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సాయిరాం మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమా, లేక రైతుల భుమా, అనే ఆలోచనలు లేకుండా తవ్వుకున్నామా, అమ్ముకున్నామా అనే విధంగా కొంత వరకు పరిమిషన్ను తీసుకొని ఆ కొండలు మొత్తమే లేకుండా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇనామ్ భూములు, అసైన్డ్ భూములు, లావాని పట్ట, వక్ఫ్ బోర్డ్ దేవుడు మాన్యం లాంటి తేడ లేకుండా ఎక్కడిక్కడ కనబడిందల్లా దోచుకోవడమే లక్ష్యంగా ఈ గ్రానైట్ యాజమాన్యాలు చేస్తున్న దందా కరీంనగర్ జిల్లాలోని పలు మండలాలలో కొంతమంది క్రషర్ యజమానులు జోరుగా కొనసాగిస్తున్నారని సాయి రామ్ తెలిపారు. మానకొండూర్, చెంజర్ల మొలంగూర్, కొతగట్టు, చింతలపల్లి, భేతిగల్, రంగాపూర్, లాంటి ప్రాంతాలలో అనేక ఎతైనకొండలను కొంత వరకు పరిమిషన్ తీసుకోని మొత్తమే లేకుండా తవ్వకాలు జరిపి కోట్ల రుపాయలకు ఇతర ప్రాంతాలకు అనుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ తవ్వకాల తో అనేక జీవులు తమ స్థావరాలను వదిలి గ్రామాల కి వెళ్తున్నాయని ఆయన అన్నారు. సహజ

వనరులతో ప్రజలు లబ్ధి పొందాల్సిందే కానీ కొంతమంది స్వార్థం వల్ల కోట్లాది రూపాయల విలువచేసే ఖనిజ సంపద అన్యాక్రాంతమవుతుందని దీనిద్వారా ప్రభుత్వానికి నష్టంతోపాటు ప్రజలకు ఎన్నో సమస్యలు తలెత్తుతున్నాయని ముఖ్యంగా భూకంపాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని గుట్ట పక్కనే ఉన్నటువంటి వ్యవసాయ భూముల రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. వెంటనే అధికారులు స్పందించి జిల్లాలో అక్రమంగా మైనింగ్ చేస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకొని వారి అనుమతులు రద్దు చేయకపోతే ధర్నాలు నిర్వహించి పోరాటాలు చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

శ్రీ వైష్ణవ సంఘం ఆధ్వర్యంలో పంచాంగ ఆవిష్కరణ

జమ్మికుంట, మార్చి 29 (నినాదం న్యూస్) : ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం లో శ్రీ వైష్ణవ సంఘం ఆధ్వర్యంలో విశ్వా వసు నూతన సంవత్సర పంచాంగాన్ని బ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఆవిష్కరణ జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలుగు సంస్కృతి సంప్రదాయాలు ఆచార వ్యవహారాలు నేటి ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని దీనివల్లనే ప్రపంచంలో సనాతన ధర్మం పట్ల మక్కువ పెరుగుతుందని, ఇదే సనాతన ధర్మ గొప్పతనం అని తెలిపారు. ఈ సందర్భంగా పంచాంగాన్ని అందించిన సిద్ధాంతి డాక్టర్ అవసరాల ప్రసాద్ శర్మ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సముద్రాల ప్రసాదాచార్యులు వంశీధార చార్యులు డింగరి రవికుమార్, శేషాచార్యులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పేదోడి ఇంట ప్రతిరోజు పండుగే

- నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

కోదాడ,మార్చి 29 (నినాదం న్యూస్) : ఉగాది పర్వదినం నుండి పేదోడి ఇంట ప్రతి రోజు పండుగే అని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్‌లో ఆదివారం జరిగే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభా ఏర్పాట్లపై శనివారం కోదాడలోని నివాసంలో కార్యకర్తలతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ూ% హుజూర్‌నగర్ నుండి రాష్ట్ర ప్రజలకి సన్నబియ్యం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గడిచిన 15 నెలల్లో కోదాడ నియోజకవర్గంలో రోడ్లు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు, యంగ్ ఇండియా పాఠశాలలు లాంటివి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల గురించి ఆలోచించి అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు జారీ చేస్తుందన్నారు. కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికీ 6 కేజీల సన్నబియ్యం ఉచితంగా ఇస్తామని, బీపీఎల్ కుటుంబ సభ్యుల కోసం ఆకుపచ్చ కార్డు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న, పీసీసీ డెలిగేట్ మెంబర్ చింతల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ట్రై సైకిల్లు, కృత్రిమ అవయవాలు పంపిణీ

కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 29(నినాదం న్యూస్) : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో శనివారం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన అలిమ్కో ఆధ్వర్యంలో మరో కేంద్ర సంస్థ అయిన బీడీఎల్ సహకారంతో వికలాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిల్లు, కృత్రిమ కాళ్లు, కృత్రిమ చేతులు, వినికిడి పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ 100 మందికి పైగా దివ్యాంగులకు చేయూతనందించడం చాలా సంతోషంగా ఉందని, సహకరించిన కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఆలిమ్కో భారత డైనమిక్స్ లిమిటెడ్ యజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. దివ్యాంగులకు సమాజం బాసటగా నిలవాలని, వారిని చిన్నచూపు చూసే ధోరణి విడనాడాలని ఆయన అన్నారు.

సంఘం అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి

- బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

కుత్బుల్లాపూర్, మార్చ్ 29 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పేట్ బషీరాబాద్ లోని క్యాంప్ కార్యాలయంలో "దళిత సంఘాల ఐక్యవేదిక -307" నూతన కార్యవర్గం సభ్యులు ముఖ్య సలహాదారులు కిషన్ రావు, గట్టు అశోక్, మజ్జల సత్యనారాయణ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ దళిత సంఘాల ఐక్యవేదిక నూతన కార్యవర్గం సభ్యులకు ముందుగా అభినందనలు తెలిపారు. నా గెలుపులో కీలక పాత్ర పోషించి హ్యాట్రిక్ విజయాన్ని అందించిన దళిత సంఘాల ఐక్యవేదిక సభ్యులందరికీ నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు మంగ రాంచందర్, ప్రధాన కార్యదర్శి మేకల ఎల్లయ్య, కోశాధికారి జి.జే.రత్నం, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, ఎం.సాయిబాబా, గౌరవాధ్యక్షులు సిహెచ్.బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- 42 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

జిన్నారం/పటాన్ చెరు మార్చి 29 (నినాదం న్యూస్) : శర వేగంగా విస్తరిస్తున్న పటాన్ చెరు డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం పటాన్ చెరు పరిధిలోని పంచముఖి హనుమాన్ దేవాలయం నుండి ఆల్విన్ కాలనీ చౌరస్తా వరకు 12 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన విధి దీపాలను ప్రారంభించారు. అనంతరం 30 లక్షల రూపాయలతో సింఫనీ కాలనీ నుండి చిన్న వాగు వరకు చేపట్టనున్న పూడికతీత పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములైనప్పుడే సార్థకత చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మల్లేష్ యాదవ్, నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT: AT: IBRAHIMPATNAM
O.S. No. 168 OF 2024
BETWEEN
Smt. R. Shivaranjini ...Plaintiff
VERSES
Sri Chippa @ Manthapuram Ramakrishna and others ..Defendants
To,
1. SMT. RAMAGIRI KALYANI, W/o Raju, D/o Amrutha, R/o H.No.8-25/13/1, Doctors Colony, Nakrekal Village and Mandal, Nalgonda District.
2. SRI MANTHAPURAM RAMULU S/o Late M. Shivalingam R/o Chintulla Village, Yacharam Mandal, Ranga Reddy District.
3.SRI. BHEEMREDDY RAM REDDY S/o Late B. Venkat Reddy R/o Gummadavally Village, Kandukur Mandal, Ranga Reddy District.
Defendant No. 4, 7 &9
Sir,
Please take summons and notices that the above named Plaintiff has filed the above suit for Partition and Separate Possession in respect of Plaint Schedule properties, and also for declaration to declare the impugned documents as null and void and not binding on her. The said case is posted on 17-04-2025 for your appearance. Along with suit she filed I.A No. 623 of 2024 under order 39 rule 1 & 2 of CPC seeking ad-interim injunction and the said I.A is also posted to 17-04-2025 for your appearance.
Therefore, make it convenient to present yourself either in person or through authorized agent before the above mentioned Court at 10.30 A.M. on 17-04-2025. Otherwise the matter will be decided in exparte.
(BY ORDER OF THE COURT)
CH.SRINIVAS
Advocate
First Floor, Satyapratap Nilayam, # 1-7-59, Plot No. 82, Chaitanyapuri, Hyderabad - 60.
COUNSEL FOR THE PLAINTIFF

IN THE COURT OF THE HONOURABLE IV ADDL. DISTRICT JUDGE, R.R.DISTRICT, AT: L.B.NAGAR.
O.P.NO.698 OF 2022
BETWEEN:
Smt. Challa Thirupathamma and others ....Petitioners
AND
Ganthi Prashanth others ....Respondents
To,
Mangaiahgari Raji Reddy, S/O. Ram Reddy,Owner of DCM, Eicher, B.R.NO. AP.28 AY 7517,R/O. H.NO. 305, Kousalya Colony, Bachupally, M.M. District.
Sir,
The above named Petitioners have filed above O.P. forCompensation against Respondents, and the said O.P. is posted to 11-04-2025 for appearance either personally or through the counsel at 10-30 A.M. Hence you are hereby requested to attend the above said court on 11-04-2025 at 10-30A.M. either personally or through counselotherwise the matter will be heard in your absence on merits.
(BY ORDER OF THE HON'BLE COURT)
P. CHITTI BABU
ADVOCATE,

IN THE COURT OF THE II ADDL JR. CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DIST. At :: L.B.Nagar.
O.S.No. 219 of 2025
Between:-
Sri. Nandikotkur Anirudh Vishwamitra, and anr .... Plaintiffs
AND
The Tahsildar and anr ... Respondent
To,
All Concern
Whereas the Sri. NandikotkurAnirudh Vishwamitra, has instituted as suit you for Declaration of Legal Hires the general public who has abjection hereby summoned to appear in this Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 8thday of April 2025 at 10.30 O'Clock. In the forenoon to answer the claim and further hereby directed to file within 30 days of service of this publication a written statement of your defence and to produce on the said day all documents in your possession or power upon which you base your defence.
Take notice that in default of appearance and to filedto file written statement within 30 days the suit will be heard and determined in their absence.
// BY ORDER OF THE COURT //
Sir. B.Narayana Rao Sheshu
B. Raghavendra Rao (TS 56/1995), (B.N.R.Sheshu,)
Advocate
3-3-42/201, Bhavani Residency, New Gokhale Nagar, Ramanthapur, Hyderabad -013

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్ లోన్ సెంటర్-ఎల్‌బి నగర్, నెం. 3-12-68/1/1, ప్లాట్ నెం. 40, సర్వే నెం. 66/5/4, మన్సూరాబాద్, సరూర్‌నగర్, హైదరాబాద్-500068.
స్వాధీనతా ప్రకటన (లాంఛనప్రాయం)
రూల్ 8(1) క్రింద స్థిరాస్తి/ల కొరకు)
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, యాక్ట్ 2002 (2002 లోని 54) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9తో చదవబడుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ జారీచేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
కానీ సదరు రుణగ్రహీతలు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సదరు చట్టంలోని రూల్ 9తో చదువబడు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని 24.03.2025న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనీయు ఒక వేళ జరిపినట్లయితే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెందవలసిన రుణబకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

క్ర. సం.	రుణగ్రహీత(లు), యజమాని (లు) పేరు & చిరునామా	తనఖాపెట్టిన ఆస్తి(ల) వివరణ	బకాయి మొత్తము
1	శ్రీ లెంకపోతుల సదానందం తండ్రి శ్రీ ఎల్. లక్ష్మయ్య గౌడ్, ఇ.నెం. 14-30, ఫ్లాట్ నెం. 30, సౌభాగ్య లక్ష్మీ నగర్ కాలనీ, అల్మాస్‌గూడ, హైదరాబాద్-500097. ఆఫీస్ అడ్రస్: శ్రీ లెంకపోతుల సదానందం, తెలంగాణ స్టేట్ టూరిజం డెవలప్‌మెంట్, ఫ్లాట్ నెం. 24, రాడిగంజ్, బస్టాప్ దగ్గర, హైదరాబాద్-500016. ఖాతా నెం. 37299800092, 62225254755 బ్రాంచ్: సిటీ సివిల్ కోర్ట్ (20930) డిమాండ్ నోటీసు తేది: 09.01.2025	జిల్లా రిజిస్ట్రార్ రంగారెడ్డి (ఈస్ట్) వద్ద నమోదైన రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 4977/2012 ప్రకారం జిల్లా రిజిస్ట్రార్ రంగారెడ్డి ఈస్ట్ అధికార పరిధిలో అల్మాస్‌గూడ గ్రామ పంచాయతీ క్రింద రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం అల్మాస్‌గూడ గ్రామం వద్ద సౌభాగ్య లక్ష్మీ నగర్‌లో సర్వే నెం.లు 86/2 మరియు 88లలో మొత్తం 142 చ.గ.లు తత్సమానమైన 118.72 చ.మీ.ల విస్తీర్ణము గల ఫ్లాట్ నెం. 30లో 600 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగి ఆర్‌సిసి రూఫ్‌తో ఇ.నెం. 14-30 (పాత నెం. 13-30) తో గల గృహము యావదాస్తి. శ్రీ లెంకపోతుల సదానందం తండ్రి శ్రీ ఎల్. లక్ష్మయ్య గౌడ్ పేరున కలిగియున్నది. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. 31, దక్షిణం: ఫ్లాట్ నెం. 29, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం. 8.	09.01.2025 నాటికి రూ. 13,24,502/- + వడ్డీ, ఛార్జీలు & అనుషంగిక ఖర్చులు అదనము

ప్రదేశము: హైదరాబాద్
తేది: 24.03.2025
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

equitas Small Finance Bank
ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
(పూర్వపు ఈక్విటాస్ ఫైనాన్స్ లిమిటెడ్)
నమోదిత కార్యాలయం : నెం.769, స్పెన్సర్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-2, అన్నా శాలై, చెన్నై, టి.ఎన్-600002. ఫోన్: 044-42995000, 04442995050.
డిమాండ్ నోటీసు
SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీస్
ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా దిగువ రుణగ్రహీత/లు ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ESFB) నుండి రుణమును వినియోగించుకున్నారు. సదరు రుణగ్రహీత/లు రుణము తిరిగి చెల్లింపు షెడ్యూళ్ళ ప్రకారం రుణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రుణ ఖాతాలు ఆర్‌బిఐచే జారీ చేయబడిన మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది. సెక్యూర్డ్ స్థిరాస్తి/లు, రుణం మరియు రుణగ్రహీత/ల ద్వారా ఈ తేది నాటికి చెల్లించాల్సిన బకాయి మొత్తం వివరాలు దిగువ తెలుపబడినవి. రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌గా అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు SARFAESI యాక్ట్, 2002లోని నిబంధనల క్రింద దిగువ రుణగ్రహీత(ల) పై చర్యలు ప్రారంభిస్తూ, ఈ నోటీసు తేది నుండి 60 (అరవై) రోజులలోగా వారి పేర్లకు ఎదురుగా తెలిపిన బకాయి మొత్తమును తిరిగి చెల్లించమని కోరుతూ విఫలమైనచో సదరు ఆస్తిపై ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని హెచ్చరించడమైనది. అంతేగాక SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద సంక్రమించిన అధికారములలో ఏదేని ఒకటి లేక అన్నింటిని వినియోగించుకొని ఆస్తులను స్వాధీనము చేసుకొని మరియు వాటిని అమ్ముటకు దిగువసంతకందారు హక్కు కలిగి ఉన్నారు.
రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు: డిమాండ్ నోటీసు: 18.03.2025, 1) శ్రీ మొహమ్మద్ రసూల్ బాషా తండ్రి శ్రీ మొహమ్మద్ పీర్ బాషా మరియు 2) శ్రీమతి షకీలా బిబి భర్త శ్రీ మొహమ్మద్ రసూల్ బాషా, ఇద్దరి నివాసం : ఫ్లాట్ నెం. 601, బ్లాక్ ఎ, ఆదిత్య ఇంపీరియల్ హైట్స్, హఫీజ్‌పేట్ ఫ్లైఓవర్, హఫీజ్‌పేట్, హైదరాబాద్-500 049, తెలంగాణ. రుణ ఖాతా నెం.లు : HI-700007435952, IL- 700007459842, రావలసిన బకాయి మొత్తం: తేది : 14.03.2025 నాటికి రూ.50,14,718/- (రూపాయలు యాభై లక్షల పద్నాలుగు వేల ఏడు వందల పద్దెనిమిది మాత్రమే), ఎన్‌పిఎ తేది: 10/03/2025.
సెక్యూర్డ్ ఆస్తి/ల షెడ్యూల్ : ఆస్తి యజమాని మొహమ్మద్ రసూల్ బాషా : హయత్‌నగర్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, హయత్‌నగర్ జిహెచ్‌ఎంసి పరిధిలో బ్లాక్ నెం.11, వార్డు నెం.4 క్రింద రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, హయత్‌నగర్ గ్రామం అన్నగల్ వద్ద గల సర్వే నెం.175భాగము, మరియు 176 భాగములో ఆర్‌సిసి రూఫింగ్‌తో గ్రౌండ్ ఫ్లోర్‌లో 753.36 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగి యుండి 136 చ.గ.లు లేదా 113.70 చ.మీ.ల విస్తీర్ణం, ఫ్లాట్ నెం.16లోని ఆస్తి యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : పొరుగువారి భూమి, దక్షిణం : ఫ్లాట్ నెం.17, తూర్పు : ఫ్లాట్ నెం.14 మరియు 15, పడమర : 30' వెడల్పు రోడ్ & పార్కు. భూమికి కలపబడిన అన్ని భవనాలు మరియు నిర్మాణాలు లేదా భూమికి కలపబడిన దేనికైనా శాశ్వతంగా బిగించబడినది, ప్రస్తుతము మరియు భవిష్యత్‌లో ఉండేవి మరియు దానికి జతపరిచిన అన్ని అనుభోగ మరియు మాములు హక్కులతో పాటుగా ఉన్నది.
తేది : 18.03.2025
ప్రదేశం : చెన్నై
అధీకృత అధికారి
ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.
డిమాండ్ నోటీసు
ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును తేది: 13.11.2022 నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడిన కంపెనీ) భారత కంపెనీల చట్టము 2013 క్రింద ఆర్‌బిఐ వద్ద నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీగా నమోదైన ఒక కార్పొరేట్ సంస్థ, నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు బ్రాంచ్ కార్యాలయం: కరీంనగర్-1(ఇకమీదట కంపెనీ/రుణదాతగా వ్యవహరించబడును) నుండి ఆర్థిక సహాయములను పొందినప్పటికినీ రుణ సహాయముకు సంబంధించి గడువు తేదీలోగా అసలు మరియు వడ్డీ చెల్లించుటలో రుణగ్రహీతలు/హామీదారులు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సె

విశ్వావసు ఉగాదికి స్వాగతం !

యుగం ఆరంభం కనుక ఉగాది అన్న అనర్థంలో కొత్త సంవత్సరానికి ఉగాది అని పిలుచుకోవడం పరిపాటి అయ్యింది. మన తిథి, వార, నక్షత్రాలు, గణాలు అన్నీ కూడా ఉగాదితోనే మొదలవుతాయి. అందుకే తెలుగువారికి ఉగాది చాలా ప్రత్యేకమైన పండగ అని చెప్పవచ్చు. చైత్రశుక్ల పాడ్యమినాడు విశాలవిశ్వాన్ని బ్రహ్మదేవుడు సృష్టించాడు కనుక సృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది జరుపుకుంటామని అంటారు. ఈ విశ్వావసునామ సవంత్సరం.మొత్తంగా 60 వసంతాలు ఉంటాయి. ప్రభవతో మొదలై 60 ఏళ్ల తర్వాత మళ్లీ ప్రభవ వస్తుంది. ప్రస్తుతం మనం విశ్వావసులోకి ప్రవేశిస్తున్నాం. ఉగాది అంటే యుగారంభం అని పురాణ ప్రవచనం. మనకు కొత్త వత్సరం ఉగాదితోనే ప్రారంభం అవుతుంది. బ్రహ్మదేవుడు ఇదే రోజున విశ్వాన్ని సృష్టించాడని పురాణోక్తి. భారతీయ సంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాడ్యమి నాడు.. అంటే ఉగాది రోజున సృష్టి జరిగిందని పురాణ ఐతిహ్యం. వేదాలను హరించిన సోమకుని వధించి మత్స్యావతారి విష్ణువు వేదాలను బ్రహ్మకు అప్పగించిన శుభతరుణ పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందన్న పురాణ ప్రచారం కూడా ఉంది. ఏది ఏమైనా జడప్రాయమైన జగత్తులో చైతన్యాన్ని రగిలించి మానవాళిలో నూతనాశయాలను అంకురింప చేసే శుభదినం ఉగాదిని చూడాలి. శిశిర ఋతువు ఆకురాలు కాలం. శిశిరం తరువాత వసంతం వస్తుంది. చెట్లు చిగుర్చి ప్రకృతి శోభాయమానంగా వుంటుంది. కోయిలలు కుహూకుహూ అని పాడుతాయి.ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం మొదలవుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ. ఉగాది అని చెప్పాలి. ఉగాది రోజున కొత్తగా పనులు ప్రారంభించుట పరిపాటి. అయితే ద్వాదశ రాసులు ఎలా ఉన్నా ఉగాది నుంచి అంతా మంచే జరుగాలని కోరుకుంటూ ముందుకు సాగడం ఆనవాయితీగా వస్తోంది. చైత్ర శుక్ల పాడ్యమి రోజున బ్రహ్మదేవుడు తన సృష్టి ముగించాడనీ, అదే యుగారంభమనీ చెబుతారు. అయితే, ఆ రోజునే సృష్టి ప్రారంభమయిందనీ అందుకే ఆ రోజు యుగాదిగా పరిగణన పొందిందనీ అంటారు. ఉగస్య ఆది అనేదే ఉగాది. ఉగ అనగా నక్షత్ర గమనం.జన్మ ఆయుష్షు అని అర్థాలు. వీటికి 'ఆది' అనగా మొదలు ఉగాది. అనగా ప్రపంచం జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక ఉగాది అయింది. ఇంకొకవిధంగా చెప్పాలంటే, 'యుగం' అనగా రెండు లేక జంట అని కూడా అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయనములనబడే ఆయన ద్వయ సంయుతం యుగం సంవత్సరం కాగా, ఆ యుగానికి ఆది యుగాది అయింది. అదే సంవత్సరాది. ఉగాది వసంతాలకు గల అవినాభావ సంబంధం, సూర్యునికి సకల ఋతువులకు ప్రాతః సాయంకాలాది త్రికాలములకు ఉషాదేవత యే మాతృస్వరూపం. ఆ రోజున ప్రాతః కాలమున లేచి ఇళ్లు, వాకిళ్లు, శుభ్ర పరచుకుంటారు. ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి అలంకరిస్తారు. తలంటి స్నానం చేసి, కొత్త బట్టలు ధరించి, ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభిస్తారు. ఉగాది పచ్చడి ఈ పండుగకు ప్రత్యేకమైంది. షడ్రుచుల సమ్మేళనం. తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచులు కలసిన ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకం. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుంది.. విశ్వావసు నామ సంవత్సరం ఆదివారం నాడు వస్తోంది. కాబట్టి రాజు సూర్యుడుగా పరిగణించాలి. సూర్యుడు మేషరాశిలోకి సంక్రమించే వారాన్ని బట్టి మంత్రిని, సింహరాశిలోకి ప్రవేశించే వారం ఆధారంగా సేనాధిపతిని, కర్కాటక సంక్రమణం చేసే వారాన్ని బట్టి సస్యాధిపతిని, ధనూరాశిలోకి వచ్చే వారం ఆధారంగా ధాన్యాధిపతిని, మిథున సంక్రమణ జరిగే వారాధిపతిని అర్ఘాధిపతిగా, తులలో ప్రవేశించే రోజును బట్టి రసాధిపతిని, మకరరాశిలో ప్రవేశించే వారం ఆధారంగా నీరసాధిపతిని.. ఇలా నవ నాయకులను నిర్ణయిస్తారు. సూర్యుడు.. ఆరుద్ర నక్షత్రంలోకి ప్రవేశించే వారం అధిపతి ఆధారంగా మేఘాధిపతిని నిర్ణయిస్తారు. నవనాయకులను బట్టి.. సంవత్సర ఫలితాలను పంచాగకర్తలు అంచనా వేస్తారు. సంవత్సరాది ఏ వారం వస్తుందో.. ఆ వారానికి అధిపతిని రాజుగా నిర్ణయిస్తారు. రాజు, మంత్రి, సేనాధిపతి పరిపాలనను నిర్ణయిస్తారు. సస్యాధిపతిని బట్టి వర్షపాతం, ధాన్యాధిపతిని బట్టి ధాన్యవృద్ధి, అర్ఘాధిపతిని ఆధారంగా నవ్వులు, మినుములు మొదలైన వాటి దిగుబడి, మేఘాధిపతి ఆధారంగా వర్షాలు, పంటలు ధరలు, రసాధిపతిని బట్టి పులుపు, చేదు మొదలైన పదార్థాల ధరల హెచ్చుతగ్గులు నిర్ణయిస్తారు. ఉగాది అంటేనే రానున్నకాలానికి విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. కాలచక్ర పరిభ్రమణం ఆధారంగా నవనాయకుల నిర్ణయం జరుగుతుంది. ఆ విశేషాలను జ్యోతిష శాస్త్రం తెలియ జేస్తుంది. ప్రతి సంవత్సరానికీ రాజు, మంత్రి, సేనాధిపతి, సస్యాధిపతి, ధాన్యాధిపతి, అర్ఘాధిపతి, మేఘాధిపతి, రసాధిపతి, నీరసాధిపతి అని తొమ్మిదిమంది నాయకులు ఉంటారు. వీరినే నవనాయకులు అంటారు. ఇక ఇళ్లలో కూడా పంచాంగానికి పూజలు చేయడం కూడా ఆనవాయితీగానే వస్తోంది. చంద్రుడి నక్షత్ర యోగాన్ని అనుసరించి చాంద్రమానం, సూర్య సంక్రమణాల ప్రకారం సౌరమానం, గురూదయాన్ని ఆధారంగా చేసుకొని బార్హస్పత్య మానం లెక్కిస్తారు. ఎవరి పరంపరాగతమైన, ప్రాంతాను సౌర మానాలు వారికి ప్రమాణాలు. ఇందులో వైరుధ్యాలేమీ లేవు. గణనలో విభిన్నత్వం ఉన్నా ఫలాల్లో, పంచాంగాల పద్ధతుల్లో పెద్దగా భేదమేదీ ఉండదు. ఈ పండగ రోజంతా కొత్త వాతావరణం స్ఫురిస్తూ ఉంటుంది. నూతనశోభ సర్వత్రా వెల్లి విరుస్తుంది. ప్రకృతి లోని చెట్టు, పుట్ట అంతా ఆనంద మయంగా, ఆహ్లాదకరంగా కనిపిస్తుంది. అలాంటి శుభవేళ మానవాళి అంతా ప్రకృతి పులకింతకు అనుగుణంగా మధురానుభూతులను పరస్పరం పంచుకోవాలన్న ఓ మహత్తర సమసమాజ స్థాపన లక్ష్యం ఉగాది పండగ వెనుక దాగి ఉంది. శాలివాహన చక్రవర్తి చైత్రశుక్లపాడ్యమి నాడే పట్టాభి షిక్తుడై తన శౌర్యపరాక్రమాలతో శాలివాహన యుగకర్తగా భాసిల్లిన కారణాన ఆ యోధాగ్రని స్మృత్యర్థం ఉగాది ఆచరింపబడుతుందని చారిత్రక వృత్తాంతం.

ఉగాది పచ్చడిలో ఔషధ గుణాలు

షడ్రుచుల్లో ఔషధ ప్రభావం

ఉగాది పచ్చడిలో ఉపయోగించే పదార్థాలన్నీ ఆరోగ్య పరిరక్షణకు ఉపయుక్తమయ్యే దివ్య ఔషధాలే. ఉగాది అనగానే పచ్చడి గుర్తుకు రావటం అతి సహజం. ఈ పచ్చడిలో ఉండే షడ్రుచులు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నాయి. అలాగే ఔషధ గుణాలూ ఉన్నాయి. ఉగాది పచ్చడి సేవనం వల్ల ఆరోగ్యం బాగుంటుందని నమ్మకం. ఉగాది రోజు మనం తినే ఆహారంలో షడ్రుచులు ఉంటాయి. వీటిలో ఏది లేకున్నా ఉగాది పచ్చడి సంపూర్ణం కాదు. ఆరోగ్యం పరిపుష్టం కోసమే ఇలా పెట్టారని పెద్దలు ఏనాడో చెప్పారు. మనశరీరం ఓ పద్ధతి ప్రకారం నిర్మితమై ఉంటుంది. ఉగాది ఆరోగ్యకరమైన పండగానే చెప్పుకోవాలి. శక్తి పెరుగుతుందని అంటున్నారు. ఉగాది రోజున చేసే ఉగాది పచ్చడిలో అన్నీ ఆరోగ్య లక్షణాలు ఉంటాయి. తీపి, చేదు, వగరు, ఉప్పు, కారం, పులుపుల మేళవింపుతో చేసే ఈ పచ్చడి అందించే రుచుల్లో దాగివున్న ఆరోగ్య రహస్యాలు ఉన్నాయని వైద్యులు సూత్రీకరిస్తారు. ఈ పచ్చడి కోసం నోరూరని తెలుగువారు ఉండరు. ఆయుర్వేదం ప్రకారం షడ్రుచులు మధుర, ఆమ్ల, లవణ, ఉప్పు, కటు, తిక్త రసాలు. మధుర రసం అంటే తీపి కూడా శరీరానికి అవసరం. ఇది వాతాన్ని తగ్గిస్తుంది, అవయవాలకు శక్తినిస్తుంది. శరీరానికి బలం, వర్ణం ఇస్తుంది. పైత్యం, దప్పికలను తగ్గిస్తుంది. చర్మానికి, కంఠానికి మృదుత్వాన్నిస్తుంది. దీన్ని ఎక్కువగా తీసుకుంటే శరీరంలో కొవ్వు తద్వారా బరువును పెంచుతుంది. అధిక నిద్రకు దారితీస్తుంది. చర్మ సమస్యలు, క్రిములు పెరుగుతాయి. కఫాన్ని పెంచుతుంది. ఆమ్ల రసం అంటే పులుపు నోటిలో లాలాజలాన్ని పెంచుతుంది. ఆహారానికి రుచిని, శరీర పుష్టిని ఇస్తుంది. వాత, కఫాలను తగ్గిస్తుంది. శరీర బరువును నియంత్రిస్తుంది. మానసికోల్లాసాన్ని ఇస్తుంది. లవణ రసం చాలా తక్కువ ప్రమాణంలో తీసుకోవాలి. కణజాల పనితీరుకు లవణం అవసరం. జ్వరం, వడదెబ్బలు రాకుండా నివారిస్తుంది.

ఆదిత్యహృదయ పఠనం ఆరోగ్యకరం

పంచాంగ శ్రవణంతో కాలగతుల వెల్లడి

ఏ మతంలో లేనన్ని పండగలు ఆచారాలు హిందూ సంప్రదాయంలో ఉన్నాయి. ఉగాది అనగానే ముందుగా స్ఫురణకు వచ్చేది పంచాంగ శ్రవణం. పండగ రోజు సాయంత్రం దేవాలయాల్లో జరిగే పురాణ శ్రవణం వినడం వల్ల కూడా సామాజిక సమభావన స్ఫూర్తి కలుగుతుంది. ఇక తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాలు- అనే అయిదు అంగాలను జ్యోతిషశాస్త్ర రీత్యా గణించిన గ్రంథమే 'పంచాంగం'. సంవత్సర ఆరంభంలో గ్రహ, నక్షత్ర, వారాదులు అనుసరించి కాలగమనాన్ని తెలుసుకోవడమే పంచాంగ శ్రవణం.

నక్షత్రాది స్మరణ కాల సంకీర్తన ఉంటుంది. అనునిత్యం ఈ సంప్రదాయాన్ని పాటించడం వల్ల, ఆ రోజుకు సంబంధించిన కాలభాగాలు జ్ఞప్తిలో ఉంటాయి. ఉగాదినాడు నూతన సంవత్సర ఆరంభాన్ని కాలస్వరూపుడైన భగవంతుడి ఆరాధనతో పవిత్రంగా ఆచరించడం భారతీయుల సంప్రదాయం. వివిధ వ్యాధులు దాడి చేస్తున్న క్రమంలో ఉగాది రోజు ఆదిత్యహృదయ పఠనం మంచిదని ఆర్యోక్తి. ఈ యేడు విశ్వావసు ఆదివారం రావడం,రాజు సూర్యుడు కావడం వల్ల సూర్యారాధన మంచిదని పండితులు చెబుతున్నారు. ఇది మనిషిలో శక్తికి కారణమవుతుందన్నారు. సూర్యోదయంతో మన ఉగాది ప్రారంభం రోజు ఆదిత్యహృదయ పఠనం మంచిదని పెద్దల ఉవాచ. ఉత్సాహం, ఆశాభావం, దేశహిత కాంక్షతో నూతన వత్సర విశ్వావసును స్వాగతిద్దాం. సమస్త ప్రాణికోటికి జీవన శక్తిని, ఆరోగ్య భాగ్యాన్ని ప్రసాదించే ప్రత్యక్ష దైవం సూర్యనారాయణుడు. ఆయనకు రవి, భాస్కరుడు, దినమణి, దివాకరుడు, ఆదిత్యుడు ఇలా అనేక పేర్లు ఉన్నాయి. అవన్నీ సూర్యుడి ప్రాభవాన్ని తెలియజేస్తాయి. సూర్య మహిమను 31 శ్లోకాల్లో 'ఆదిత్య హృదయం' పేరిట వాల్మీకి మనకు అందజేశారు. ఇది రామాయణం 'యుద్ధకాండ'లో ఉంది. రామ రావణ యుద్ధాన్ని ఆకాశం నుంచి దేవతలు, మహర్షులు, గంధర్వులు ఉత్కంఠగా చూస్తుంటారు. వారిలో అగస్త్య మహర్షి ఉంటాడు.

తపోశక్తితో పరమేశ్వరుడి అనుగ్రహం పొందిన రావణుణ్ని సంహరించడం ఎలా అని ఆలోచిస్తూ రాముడి వద్దకు వెళతాడు.

వెళ్ళి ఆదిత్య హృదయాన్ని ఉపదేశించడంతో, దాన్ని రాముడు పఠించి యుద్ధంలో విజయం సాధిస్తాడు. శాస్త్ర విధిని అనుసరించి ముందురోజే శుభ్రం చేసుకున్న గృహాన్ని మామిడి తోరణాలు, రంగవల్లులు, పసుపు గుమ్మాలతో అలంకరించడం సంప్రదాయం. బ్రాహ్మీ ముహూర్తంలో అభ్యంగన స్నానం చేసి గణపతిని, ఇష్టదేవతను పూజించాలి. వాణీ హిరణ్యగర్భు థ(సరస్వతి, బ్రహ్మ)లు, లక్ష్మీ నారాయణులు, ఉమా మహేశ్వరులతో పాటు దిక్పాల కులను, నవగ్రహాలను యథాశక్తి అర్చించాలి. సంవత్సరం, పగలు, రాత్రి, పక్షం, మాసం, అయనం, యుగం, కల్పం... వీటన్నింటికీ పేర్లు, లక్షణాలు ఉన్నాయి. వీటి పరిజ్ఞానమే సంస్కృతి సంబంధ వారసత్వంగా భారతీయులందరి కర్తవ్యం. ఈ కర్తవ్య పాలనలో ఉగాది ఒక మధుర ఘట్టం. పంచాంగ శ్రవణ అనంతరం ఉగాది పచ్చడిని నివేదించి, ప్రసాదంగా స్వీకరించడం విధి. వేప పూత, మామిడి, బెల్లం దీని ప్రధాన ద్రవ్యాలు అని శాస్త్రం చెబుతోంది. కాలం ఎటువంటివాటిని సూచిం చినా సంకల్ప బలం, సత్కర్మ ఆచరణ, సద్భావనతో సవరించుకోగలం అనే చక్కటి విషయాన్ని పలు ధార్మిక, జ్యోతిష గ్రంథాలు చెబుతున్నాయి.

వేర్వేరు ప్రాంతాల్లో ఉగాది ద్రావిడుల నుంచి మారాఠీలకు చేరిక

భారతీయ పండగల పరమార్థమే వేరు. కాలమానం ప్రకారం, ప్రకృతికి దగ్గరగా పండగల పరమార్థం ఉంటుంది.ఉగాది పండుగను ద్రావిడ భాషలు మాట్లాడే ప్రజలు మరాఠీ ప్రాంతానికి వ్యాప్తి చేసారు. అక్కడ ఈ పండుగ గుడిపడ్వాగా పేరుపొందింది. హిందువులకు అత్యంత శ్రేష్ఠమైన ఈ ఉగాది ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో విశేషంగా జరుపుకుంటారు. ఆంధ్ర, కర్ణాటకల్లో ఉగాదిగా పరిగణిస్తే మహారాష్ట్రలో 'గుడిపాడ్వా' పేరుతో పిలుస్తారు. తమిళులు 'పుత్తాండు' అనే పేరుతో, మలయాళీలు 'విషు' అనే పేరుతోను, సిక్కులు 'వైశాఖీ' గానూ, బెంగాలీలు 'పొయ్‌లా బైశాఖ్' గానూ జరుపుకుంటారు. అయితే పండుగను నిర్వహించడంలో పెద్దగా తేడాలు లేవనే చెప్పవచ్చును.ఉగాది రోజున పంచాంగ శ్రవణం జరుపుట ఆనవాయితీగా వస్తుంది.ఆ సంవత్సరంలోని మంచి చెడులను, కందాయ ఫలాలను, ఆదాయ ఫలాయాలను, స్థూలంగా తమ భావిజీవిత క్రమం తెలుసుకొని దాని కనుగుణమైన నిర్ణయాలు తీసుకోవటానికి ఇష్టత చూపుతారు.ఇట్లు ఉగాది పండుగను జరుపుకుంటారు. ఉగాది సంప్రదాయాను సారంగా రైతులను గౌరవించే వేడుకగా చెప్పడం జరిగింది. రైతులతో పాటుగా తెలుగు వారు ప్రతిఒక్కరు కూడా తమదిగా భావించే పండుగ ఉగాది పర్వదినం. ఇక పోతే కాలానుగుణంగా పరిశీలిస్తే వసంత ఆగమనానికి, కొత్త చివుళ్లకు సంకేతంగా చెప్పుకోవాలి. ఉగాది నుంచే వసంతోత్సవాలు నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. అంతేగాక ప్రకృతికి సంబంధం కూడా దాగి ఉంటుంది. మన సంప్రదాయం, పండగల వెనుక పరమార్థం తప్పకుండా ఉంటుంది. అంతే గాకుండా ప్రతి పండగ వెనకా ఓ సామాజిక చైతన్యం కూడా కనిపిస్తుంది. ఉగాది పండగ ఉత్సాహ, ఉల్లాస భరిత వాతావ రణంలో జరుపుకునే చేదుతీపిల కలయిక. కొత్తచిగుర్లు వేస్తున్న తరుణమిది.

వసంతాన్ని స్వాగతిస్తూ సర్వత్రా ఆనందమయ సుఖజీవనాన్ని కలిసి కట్టుగా గడపాలన్నది ఉగాది లక్ష్యం. సంవత్సరానికి ఆరు ఋతువులుగా కాలమానాన్ని వెల్లడిస్తోంది..

నాటి ఋషులు కాలమానాన్ని తొమ్మిది విధాలుగా విభజించారు. ప్రస్తుతం అయిదు కాలమానాలే ప్రాచుర్యంలో ఉన్నాయి. వాటిలో చాంద్రమాన, సూర్య మానాలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. సూర్య, చంద్రుల సంచారాన్ని బట్టి ఈ మానాలు ఏర్పడ్డాయి. కాలక్రమంలో యుగాది అనే మాట ఉగాదిగా ప్రాచుర్యం పొందింది. 'ఉగం' అంటే నక్షత్ర సంచారం. అది మొదటి నక్షత్రమైన అశ్వినితో ప్రారంభమవుతుంది. శ్రీ విష్ణోత్తర పురాణాన్ని అనుసరించి... భూమధ్య రేఖ పైనుంచి చైత్ర శుక్ర పాడ్యమి అశ్వని నక్షత్రంలో సూర్యుడు ఉదయించాడు. అదే యుగా రంభం అని వేద, పురాణాలు చెప్పాయి. చాంద్రమానాన్ని అనుసరించేవారు తెలుగువారు, కన్నడిగులు, మహారాష్ట్ర వాసులు, మరికొన్ని ప్రాంతాలవారు ఈ రోజును ఉగాది సంవత్సరాదిగా పండుగ జరుపు కొంటున్నారు. ఆ రోజునే వసంత ఋతువు ప్రారంభం కావడం సంవత్సరాదికి మరో విశేషం. కొత్త సంవత్సరం ఆరంభమైనప్పుడు... దాన్ని ఎలా పాటించాలో కూడా ఆనాడే ఋషులు నిర్ణయించారు. విధి విధానాలను స్పష్టంగా చెప్పారు. ఆ ప్రకారం... ప్రాతః కాలంలో తైలాభ్యంగన స్నానం చెయ్యాలి. దైవాన్ని ఆరాధించే సమయంలో నూతన పంచాంగాన్ని పూజించాలి. ఉగాది పచ్చడి నివేదించాలి.ఆయుర్వేద పరంగా ఇది గొప్ప ఔషధం. దీని వల్ల ఏడాది కాలం వాత, పిత్త, కఫ దోషాలు దరి చేరవని ఆయుర్వేదం చెబుతోంది. ఇంట్లో కానీ, దేవాలయాలలో కానీ పంచాగ శ్రవణం చేయాలి. మిగిలిన పండగలకన్నా ఉగాది ఎంతో ప్రత్యేకమైంది. సాధారణంగా పర్వదినాలన్నీ ఏదో ఒక దేవత లేదా దేవుడి పూజలకి సంబంధించి ఉంటాయి. ఉగాది ఇందుకు పూర్తి భిన్నంగా ఉంటుంది.

ఉగాది మనిషి జీవనంలో కీలకంగా, మూలకంగా ఆవిర్భవించింది. అంతేకాదు ఈ పర్వదినం పునరుజ్జీవనానికి సంకేతం.

అప్పటివరకు మోడుబారిన చెట్లు, తీగెలు ఉగాది రాకతో మళ్లీ చిగురించి పూలు, కాయలతో కళకళలాడినట్లు కష్టనష్టాలతో కుంగిపోతున్న మనిషి జీవితం ధైర్యంతో, ఆశతో ముందుకుసాగాలనే సందేశాన్ని అందిస్తుంది. సంవత్సరం తొలిరోజున ప్రతివ్యక్తీ శుభమే కలగాలని కోరుకుంటూ నిష్కల్మష హృదయంతో, ఆనంద పరవశ భావంతో ఉండటం సహజం. అలాంటి సంతోషవేళ తీసుకునే నిర్ణయం కూడా మంచి నిర్ణయమే అవుతుంది. షడ్రుచులు, పంచాంగ శ్రవణం, తీపివంటకాలు ఇవన్నీ కూడా మన బాధలను మరచి జీవితాన్ని కొత్తగా ఆరంభించ డానికి కొత్తగా ఆలోచించడానికి దోహదపడే చర్యలుగా గుర్తించాలి.ఈ సద్భావన ఉద్భవానికి పంచాంగ శ్రవణం దోహదం చేస్తుంది. కొత్త సంవత్సరం అంటే మనమంతా ఇక కొత్తగా ముందుకు సాగాలని అనుకోవడం. అలా ప్లవనామ సంవత్సరం అందరికీ శుభఫలితాలు ఇవ్వాలని కోరుకుందాం. మార్పు కోరుకునే సందర్భంలో అంతా కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని కోరుకోవడం సహజం.

భద్రాద్రి రామయ్య బ్రహ్మోత్సవాలకు సర్వం సన్నద్ధం

అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరుమల తర్వాత రాష్ట్రంలో ఆరు పెద్ద దేవాలయాలు ఉండేవి... అవి దేవాదాయ శాఖచే 6ఏ టెంపుల్స్ గా గుర్తింపు పొందాయి. శ్రీశైలం, అన్నవరం, ద్వారకా తిరుమల, విజయ వాడ కనక దుర్గమ్మ, భద్రాచలం, వేములవాడ దేవాలయాలను 6ఏ టెంపుల్స్ అని పిలిచే వారు. 6ఏ అంటే ఆరు ఏ గ్రేడ్ టెంపుల్స్ అని అర్థం. రాష్ట్ర విభజన తర్వాత ఈ ఆరు ఏ గ్రేడ్ టెంపుల్స్ లో వేములవాడ, భద్రాచలం తెలంగాణ లోకి రావడం జరిగింది.

తెలంగాణ రాష్ట్రం, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా, భద్రాచలం మండలం లోని రెవెన్యూ గ్రామం భద్రాచలం. ఇక్కడ భక్త రామదాసు నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానము కలిగిన గోదావరి నది దక్షిణ తీర పుణ్యక్షేత్రం. దీనిని భద్రాద్రి, శ్రీరామ దివ్యక్షేత్రం అనే పేర్లుతో కూడా పిలుస్తారు. పూర్వపు జిల్లా కేంద్రమైన ఖమ్మం పట్టణానికి 105 కి.మీ.ల దూరంలో ఉంది.

పూర్వం భద్రుడు అను భక్తుడు శ్రీ రాముడుకి తపస్సు చేసి, తను ఒక కొండగా మారి తనపై శ్రీ రాముడు వెలసే విధంగా వరం పొందాడని అంటారు. ఆ కొండకు భద్రుడు పేరు మీద భద్రగిరి అని తరువాతి కాలంలో ఆ పట్టణానికి భద్రాచలం (భద్ర + అచలం) అని పేరు స్థిర పడింది.

గోల్కొండ నవాబు అబుల్ హసన్ తానీషా పాలనా కాలంలో భద్రాచల ప్రాంతానికి తహశీల్దారుగా కంచెర్ల గోపన్న పని చేసే వాడు. ఇక్కడికి సమీపంలోని నేలకొండపల్లి గ్రామానికి చెందిన గోపన్న శ్రీరామ భక్తుడు. తాను ప్రజల నుండి వసూలు చేసిన పన్ను (6 లక్షల రూపాయలు) సొమ్మును ప్రభుత్వా నికి జమ చెయ్యకుండా,1645 – 1680 మధ్య కాలంలో భద్రగిరిపై శ్రీ రాముడు వెలసిన ప్రదేశ మందు రామాలయాన్ని నిర్మించాడు. సీతా రామచంద్ర స్వాములకు రకరకాల నగలు – చింతాకు పతకం, పచ్చల పతకం మొదలైనవి చేయించాడు.

ఆ సొమ్ము విషయమై తానీషా గోపన్నను గోల్కొండ కోటలో బంధించగా, ఆ చెరసాల నుండి తనను విముక్తి చెయ్యమని రాముణ్ణి గోపన్న ప్రార్థించాడు. ఆ సందర్భంలో రామునిపై రచించి, పాడిన పాటలే రామదాసు కీర్తనలుగా ప్రసిద్ధి చెందాయి. గోపన్న కీర్తనలకు తన్మయత్వం చెందిన రాముడు, దేవాలయ నిర్మాణానికి ఉపయోగిం చిన ప్రభుత్వ సొమ్మును తానీషాకు చెల్లించి, గోపన్నకు చెరసాల నుండి విముక్తి ప్రసాదించాడని ఐతిహ్యం. అలా కంచెర్ల గోపన్నకు రామదాసు అనే పేరు వచ్చింది.

దేవాలయ మందు సీతా, లక్ష్మణ, హనుమంత సమేతంగా శ్రీరామ చంద్రుడు ఇక్కడ అత్మారాముని రూపంలో కొలువు తీరి ఉన్నాడు. సీత, రాముని తొడపై కూర్చొని ఉన్నట్లు ఇక్కడి విగ్రహాలు చెక్కబడి ఉన్నాయి. మరే దేవస్థానంలోనూ లేని ప్రత్యేకత ఇది. ప్రతి సంవత్సరం శ్రీరామ నవమికి వైభవంగా జరిగే సీతారామ కళ్యాణ ఉత్సవానికి అశేష ప్రజానీకం వస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కళ్యాణోత్స వానికి ముత్యపు తలంబ్రాలు, పట్టు వస్త్రాలు పంపించడం సాంప్రదాయం. ఇక్కడ శ్రీరామ పట్టాభిషేకం వైభవంగా జరుగుతుంది. రామదాసు చేయించిన వివిధరకాల నగలు దేవస్థానపు ప్రదర్శన శాలలో ప్రదర్శనకు ఉంచారు. భద్రాచలం లోని శ్రీరాముడిని వైకుంఠ రాముడు అని అంటారు. ఇక్కడి రాముడు వైకుంఠమునకు వెళ్ళిన తరువాత మరల భూమి మీదకి వచ్చి, తన భక్తుడైన భద్రుడి కోరిక తీర్చి భద్ర పర్వతంపై నిలిచాడు.

భద్రాద్రి శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీరామ నవమి కల్యాణ బ్రహ్మోత్సవాల సందడి మొదలైంది. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. చాంద్రమాన విశ్వావసు నామ సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమి ఆదివారం నుండి చైత్ర శుద్ధ పూర్ణిమ శనివారం వరకు 30-03-2025 నుండి 12-04-2025 వరకు వసంత పక్ష ప్రయుక్త నవాహ్నిక శ్రీరామ నవమీ తిరుకళ్యాణ బ్రహ్మోత్సవములు నిర్వహించనున్నారు.

బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఇప్పటికే భద్రాచలం పట్టణాన్ని అందంగా ముస్తాబు చేశారు. ఇప్పటికే అధికారులు శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల వేడుకల నిర్వహణపై పలుమార్లు దేవస్థాన ఈవో రమాదేవి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లలో తలమునకలయ్యారు.

శ్రీ విశ్వావసు నామ సంవత్సరాది 'ఉగాది' పండుగ సందర్భంగా ఉదయం ఉగాది ప్రసాద వితరణ ఉ.9-00 నుండి ఉత్సవారంభం - ఋత్విక్ వరణం, రక్షాబంధనం, స్నపన తిరుమంజనం, సా. మృత్సం గ్రహణము, తిరువీధి సేవ (కల్పవృక్ష వాహనం) నూతన పంచాంగ శ్రవణము అంకురార్పణమ్ తో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.

12-04-2025న ఉ. చక్రతీర్థం, సా.గం.6.00లకు పూర్ణాహుతి, శేషవాహన సేవ, ధ్వజావరోహణము, దేవతోద్వాసనము, ద్వాదశ ప్రదక్షిణలు, ద్వాదశారాధనలు, శ్రీ పుష్పయాగం బ్రహ్మోత్సవముల సమాప్తి జరుగనుంది.

రామ కిష్టయ్య సంగన భట్ల...

షెడ్యూల్ కులాల అభివృద్ధికి ప్రత్యేకచర్యలు

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- అట్రాసిటీ కేసుల పరిహారం నిబంధనల ప్రకారం సకాలంలో అందించాలి
- జిల్లా అధికారులతో సమీక్షించిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్

పెద్దపల్లి, మార్చి 29(నినాదం): జిల్లాలో షెడ్యూల్ కులాలు,షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ , డిసిపి,ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్,కే.లక్ష్మీనారాయణ, కుత్రం నీలాదేవి,రేణిగుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు. పెద్దపల్లి జిల్లాకు వచ్చిన ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్,సభ్యులను అదనపు కలెక్టర్ సాదరంగా స్వాగతించారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను,విద్య,వైద్యం సంక్షేమ రంగంలో ఎస్సీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను అదనపు కలెక్టర్ వివరించారు. రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ,జిల్లాలో పెండింగ్ ఉన్న ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.కోర్టులలో పెండింగ్ ఉన్న కేసులు శిక్ష వచ్చేలా సాక్ష్యాలను ప్రవేశ పెట్టాలని అన్నారు. ఎస్సీ,ఎస్టీ సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీస్ కేసులకు సంబంధించి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు కొరకు తహశీల్దార్ ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద ఎస్సీ, ఎస్టీలకు100% పని దినాలు కల్పించాలని,వేసవి దృష్ట్యా పని ప్రదేశాలలో చల్లని త్రాగునీరు, నీడ,ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ శాఖలలో ఎస్సీ,ఎస్టీ అధికారులకు రోస్టర్ పాయింట్ ప్రకారం పదోన్నతులు సజావుగా పారదర్శకంగా వచ్చేలా వ్యవహరించాలని కోరారు. ఎస్సీలు హత్యకు గురి కాబడితే చట్టం ప్రకారం వారి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం,పెన్షన్,భూమి మంజూరు చేయాలని అన్నారు.గత 5సంవత్సరాలుగా ఎస్సీ హత్య కేసుల్లో అందించిన పరిహార వివరాలు అందించాలని,నెల రోజుల వ్యవధిలో పెండింగ్ పరిహారం,ఉద్యోగం పెన్షన్ మంజూరు చేయాలని అన్నారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను సకాలంలో పరిష్కరించాలని, అందించిన ఫిర్యాదులకు వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి సంబంధిత నేరస్తులను అరెస్టు చేయాల్సి ఉంటుందని అన్నారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్,సభ్యులను జిల్లా అధికారులు, ఉద్యోగులు,వివిధ వర్గాల ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య,పెద్దపల్లి, గోదావరిఖని ఏ.సి.పి.లు,జిల్లా అధికారులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఎక్కువ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీయే..

- కొడంగల్‌లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కొడంగల్, మార్చి 29 (నినాదం న్యూస్): ముస్లింలకు ఆనాటి నుండి ఈనాటి దాకా ఎక్కువ అవకాశాలు కల్పించిన పార్టీ ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ పట్టణంలోని రాఘవేంద్ర గార్డెన్‌లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి హాజరైన సీఎం మాట్లాడుతూ.. కొడంగల్ ప్రజలు నాకు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించే శక్తినిచ్చారని గుర్తుచేశారు. నేనేం చేస్తానో.. ఏం చేయనో మీకంటే ఎక్కువగా ఎవరికీ తెలియదని కొడంగల్ ప్రజలనుద్దేశించి అన్నారు. వక్ఫ్ బిల్లు అంశాన్ని అక్బరుద్దీన్ కంటే మొదటగా లేవనెత్తింది తానేనని గుర్తుచేశారు. ఆనాటి నుంచి ఇప్పటివరకు ముస్లింలకు ఎక్కువ అవకాశాలు కల్పించింది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని, ముస్లింల అభివృద్ధి కి మరింత కృషిచేస్తానని అన్నారు.కొడంగల్ లో ముస్లింల అభివృద్ధికి ఎమ్మెల్యే నిధుల నుంచి 25 శాతం నిధులు మంజూరుచేసినట్లు వివరించారు.ఒక్క సంతకంతో కొడంగల్ కు అన్నీ వస్తాయనీ, మీరు వెళ్లి ఎవరినో అడగాల్సిన పని లేదనీ,ఈ ప్రాంత అభివృద్ధి కి ఏంకావాలో ఒక్క చిట్టి రాసిస్తే చాలు నేను కొడంగల్ కు వచ్చి అన్నీ పూర్తి చేయిస్తా, కొడంగల్ ను అభివృద్ధి పథంలో నిలబెడతానని నొక్కిచెప్పారు.కొందరికి కుర్చీ పోయిందని బాధతో అక్కసు వెల్లగక్కితే వారిని పట్టించుకోరాదనీ బిఆర్ ఎస్ నాయకులనుద్దేశించి అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ గురునాథ్ రెడ్డి,తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ రాజేష్ రెడ్డి, పిసిసి కమిటీ సభ్యుడు యూసుఫ్, కాంగ్రెస్ నాయకులు ముద్దప్ప దేశ్ ముఖ్, శ్రీరాంరెడ్డి,నందారం ప్రశాంత్, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి కోరుకునేది..
బీఆర్ఎస్ పార్టీనే

- రచ్చపల్లి గెజిట్‌ను 9 నెలలుగా బయటకు రానియ్యలే
- సింగరేణి చరిత్రలోనే కొత్త ప్యాకేజీలు ఇప్పించాం
- కాంగ్రెస్ హయాంలో అనేకగ్రామాలు పునరావాసానికి నోచుకోలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని మార్చి 29 (నినాదం న్యూస్): గ్రామాల అభివృద్ధి ప్రజల బాగోగులు కోరుకునే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీనేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథని మండలంలో నూతనంగా ఏర్పాటైన ఆర్అండ్ఆర్ కాలనీ రచ్చపల్లికి గ్రామపంచాయతీ గెజిట్ నోటిఫికేషన్ ఫలించిన సందర్భంగా శనివారం మంథని పట్టణంలోని రాజగృహాలో గ్రామమాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మిర్యాల ప్రసాదరావు, ఉపసర్పంచ్ సదానందం ఆధ్వర్యంలో గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోతాను ఎమ్మెల్యేగా సింగరేణి ప్రభావిత గ్రామమైన రచ్చపల్లికి పునరావాస కాలనీ ఏర్పాటు చేయించామన్నారు. గ్రామాన్ని పొందించి సస్యశ్యామలం చేసి అన్ని సౌకర్యాలు, వసతులతో గ్రామంగా గుర్తింపు తీసుకువచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన గుర్తు చేశారు. ఈనాడు అధికారంలో ఉంటేనే కాంగ్రెస్సోళ్లు గ్రామాల్లో కనబడుతారని, అధికారం కోల్పోతే మంథని ఎమ్మెల్యే హైదరాబాద్‌కు పరిమితం అవుతాడని ఆయన విమర్శించారు. గ్రామ మాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మిర్యాల ప్రసాద్‌రావు, మాజీ ఉపసర్పంచ్ సదానందంలు రచ్చపల్లికి గ్రామపంచాయతీ గెజిట్ కోసం ఎంతో శ్రమించారని, వారు పడిన కష్టానికి ఈనాడు ఫలితం దక్కిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత తాను ఎమ్మెల్యేగా రచ్చపల్లి, అక్కెపల్లి, లద్నాపూర్ గ్రామాలకు పునరావాస కాలనీలను ఏర్పాటు చేశామన్నారు, అంతేకాకుండా సింగరేణి చరిత్రలో లేని పథకాల అమలు చేశామన్నారు. ప్యాకేజీలు వర్తించని పిల్లలకు ఎక్స్‌గ్రేషియా ఇప్పించామని, స్టూడెంట్ కూలీ, వివాహం అయిన ఆడబిడ్డలకు ప్యాకేజీలు ఇప్పించామని ఆయన గుర్తు చేశారు. ఓట్ల కోసం మాత్రమే కాంగ్రెస్సోళ్లు వస్తరని, డిల్లీ నుంచి గల్లీ వరకు చూస్తే కనుబడుతుందని ఆయన విమర్శించారు. రచ్చపల్లి గ్రామ ఏర్పాటులో ఏ కంట్రీబ్యూషన్ లేని కాంగ్రెస్ నాయకులు ఈనాడు మేమే సిపాయిలమంటూ తిరుగుతున్నారని, తాము ఆలయాలు కట్టిస్తే కళ్యాణాలు, విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల్లో కూర్చుంటామనడం విడ్డూరంగా ఉందన్నారు. సింగరేణి చరిత్రలో రచ్చపల్లి భూ నిర్వాసితులు గొప్ప ఫలితాలు పొందారని, ఈ గ్రామం సింగరేణి భూనిర్వాసితులకు ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ఈసందర్భంగా పేర్కొన్నారు. అనంతరం రచ్చపల్లి గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌కు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడలతో మానసికోల్లాసం

- వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఏసిపి కిషన్

చేవెళ్ళ, మార్చి 29 (నినాదం న్యూస్): క్రీడాలలు ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించి శరీర దృఢత్వానికి తోడ్పడతాయని చేవెళ్ల ఏసిపి కిషన్ అన్నారు. శనివారం చేవెళ్ల

మున్సిపాలిటీలోని దామరగిద్ద వార్డ్‌లో వాలీబాల్ నేషనల్ ఆటగాడు బోడ అనిల్ జ్ఞాపకార్థం 6వ వాలీబాల్ పోటీలను చేవెళ్ల ఏసిపి కిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోనే దామరగిద్దలో వరుసగా 6వసారి ఏర్పాటు చేసినందుకు నిర్వహకులను అభినందించారు.అలాగే క్రీడాకారులు అందరు మంచి ఆట కనబరచాలని కోరారు. జిల్లా స్థాయిలో మంచిగా ఆడి జిల్లాకు మంచి పేరు తీసుకరావాలన్నారు.ఆటలు ఆడి స్పోర్ట్స్ కోటాలో కూడా ఉద్యోగాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్పల్లి కృష్ణ రెడ్డి, బండారి ఆగిరెడ్డి, దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, డాక్టర్ వైభవ్ రెడ్డి, అత్తేల్లి అనంతరెడ్డి,వెంకటేశం గుప్తా, మధుసూదన్ గుప్తా, మద్దెల శ్రీనివాస్,జాహింగిర్, అల్లాడా శ్రీనివాస్ రెడ్డి,గోపాల్ రెడ్డి,బేకులపల్లి శ్రీనివాస్ నరేందర్, అంజయ్య, అనిల్, సుశాంత్, బోడ సామెల్, దప్పు రాజు తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లు ఆగదు

- మజ్లిస్ దేశద్రోహ పార్టీ
- మతం కోణంలో అడ్డుకుంటే ప్రజలే తిరగబడతారు
- దేశం కోసం కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు వెనకాడబోం
- కరీంనగర్‌లో బండి సంజయ్‌ను సన్మానించిన న్యాయవాదులు

కరీంనగర్, మార్చి 29(నినాదం న్యూస్): భారత రాజ్యాంగానికి భవిష్యత్‌లో ఆర్ఎస్ఎస్ భావజాలంతోనే ముప్పు పొంచి ఉందంటూ మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. మజ్లిస్ పార్టీయే అసలైన దేశద్రోహ పార్టీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం జాతీయవాద భావజాలంతో పనిచేస్తోందన్నారు. వక్ఫ్ బోర్డు బిల్లు పై దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తోందన్నారు. ఒవైసీసహా కుహనా లౌకిక వాదులు ఎంత అడ్డుకున్నా పార్లమెంట్ లో అతి త్వరలోనే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఆమోదం పొందుతుందని స్పష్టం చేశారు. దేశం ప్రజల కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడబోదని ఉద్ఘాటించారు. కరీంనగర్ లోని జిల్లా కోర్టు కాంప్లెక్స్ లోని న్యాయవాదుల డిజిటల్ లైబ్రరీ కోసం బండి సంజయ్ రూ.15 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులంతా బండి సంజయ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజ్ కుమార్, కార్యదర్శి బేతి మహేందర్, బాస సత్యనారాయణ, కోమాల ఆంజనేయులు తదితరులు హాజరై ప్రసంగించారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ, ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసి కేసులు ఎదుర్కొన్న. 109 కేసులు నాపై ఉన్నాయి. పలుమార్లు జైలుకు పోయిన. ప్రతిసారి నన్ను కాపాడుతోంది న్యాయవాదులే. వారి సంక్షేమం కోసం అన్ని విధాలా సహకరిస్తా. న్యాయవాదుల కాన్ఫరెన్స్ కోసం సీఎస్సార్ ఫండ్స్ నుండి మరో రూ.50 లక్షల సాయం చేసేందుకు నావంతు క్రుషి చేస్తా.. వక్ఫ్ బోర్డు బిల్లుపై మజ్లిస్ నేత ఒవైసీ అడ్డగోలుగా మాట్లాడుతున్నడు. దేశమంతా వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు పలుకుతున్నరు. ఒవైసీలాంటి ఎంత మంది వచ్చినా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదు. పార్లమెంట్ లో ఆమోదించి తీరుతామన్నారు.ఈ దేశ ప్రజల ఆస్తిపాస్తులు కాపాడాల్సిన బాధ్యత మాపై ఉంది. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై అందరి అభిప్రాయాలు తీసుకున్నాం. దేశమంతా తిరిగి అభిప్రాయాలను సేకరించాం. పార్లమెంట్ సంఘం సమావేశమై నివేదిక కూడా సమర్పించింది. అతి త్వరలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందడం తథ్యం అన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల అదుపు

- సీఐ భూపాల్ శ్రీధర్
- ఊరెళ్ళ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు లక్ష రూపాయల చెక్కును అందజేసిన మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్

చేవెళ్ల, మార్చి 29 (నినాదం న్యూస్): ప్రతి గ్రామంలో ప్రతి ఇంటి లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం తప్పనిసరి అని సీఐ భూపాల్ శ్రీధర్ పేర్కొన్నారు.శనివారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపాలిటీ పట్టణ పరిధిలోని ఊరెళ్ళ గ్రామంలో సీసీ కెమెరా ఏర్పాటుకు చేవెళ్ల మాజీ ఎంపీపీ కర్నె శివ ప్రసాద్, చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ కు లక్ష రూపాయల చెక్ ను అందచేశారు. ఈ సందర్భంగా సిఐ బూపాల్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనే కాకుండా ప్రతి ఇంటికి కూడా వీలైనంత వరకు సీ సీ కెమెరా లను ఏర్పాటు చేసుకోవడం వలన నేరాలను నియంత్రించవచు అని అన్నారు. అందుకు గాను తమ గ్రామంలో సీ సీ కెమెరా లను ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు వచ్చి లక్ష రూపాయల చెక్ ను అందించిన కర్నె శివ ప్రసాద్ ను ఆయన అభినందించారు. అంతే కాకుండా ఈ మధ్య కాలం లో చాలా మంది యువకులు డ్రగ్స్ కి బానిసలు అవుతున్నారు అని వాటికి బానిసలు కాకుండా వాళ్ళ తల్లి తండ్రులు పిల్లలపై కాస్త శ్రద్ధ తీసుకోవడం తో పాటు క్రీడల పై ఆసక్తి కల్పించడం వలన చెడు అలవాట్లకు దూరంగా ఉంచ వచ్చు అన్నారు. అనంతరం ఈ మధ్య కాలం లో డాక్టర్ వైభవ్ రెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించిన మెగా వైద్య శిబిరం లో భాగంగా కంటి పరీక్ష చేసుకున్న వారికి కంటి అద్దాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎస్సైలు సంతోష్ రెడ్డి, శిరీష, ఊరెల్ల మాజీ సర్పంచ్ లు జహంగీర్, ఊరడి నర్సింలు,చేవెళ్ల బీజేపీ మండల ప్రెసిడెంట్ అతెల్లి అనంత్ రెడ్డి, ఊరెళ్ళ మాజీ ఉపసర్పంచ్ విఠలయ్య,బూత్ ప్రెసిడెంట్ కరుణాకర్,పవన్ కుమార్ ఊరెళ్ళ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వేసవిలో దాహార్తి నుండి ప్రజలకు ఊరట

అల్వాల్, మార్చి 29 (నినాదం న్యూస్): అన్ని దానాల కన్నా నీటి దానం గొప్పదని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు.మచ్చ బొల్లారం లో డోలి రమేష్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో సెలెక్ట్ టాకీస్ ప్రభుత్వ పాఠశాల వద్ద చలివేంద్రము లను ప్రారంభించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాజీ ఎంబీసీ చైర్మన్ నంది కంటి శ్రీధర్. వేసవి కాలంలో దాహార్తి నుండి ప్రజలకు ఊరట కల్పించేందుకు చలివేంద్రములు ఎంతో తోడ్పడు ఉంటాయని వారు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ పరమేష్, నార్ల సురేష్, చరణ్ గిరి, శోభన్ బాబు, రవీందర్ రెడ్డి ,రాజు, ప్రశాంత్ రెడ్డి, మహేష్ ,సతీష్ ,రేవంత్ రెడ్డి, జావిద్ మహిళ నాయకురాలు సులోచన, హరిత ముదిరాజ్, స్వరూప, ఉన్నవారు పాల్గొన్నారు

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును తేది: 13.11.2022 నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడిన కంపెనీ) భారత కంపెనీల చట్టము 2013 క్రింద ఆర్‌బిఐ వద్ద నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీగా నమోదైన ఒక కార్పొరేట్ సంస్థ, నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు బ్రాంచ్ కార్యాలయం: **కరీంనగర్-1.** (ఇకమీదట కంపెనీ/రుణదాతగా వ్యవహరించబడును) నుండి ఆర్థిక సహాయములను పొందినప్పటికినీ రుణ సహాయముకు సంబంధించి గడువు తేదీలోగా అసలు మరియు వడ్డీ చెల్లించుటలో రుణగ్రహీతలు/హామీదారులు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయబడిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు.
సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించుచున్నాము. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు	ఎన్‌పిఎ తేది: 08.12.2023	డిమాండ్ నోటీసు తేది: 15.02.2025
1) **కుమార స్వామి ఒర్సు తండ్రి యాకయ్య,** వయస్సు: 38 సంవత్సరాలు, వృత్తి: కాంట్రాక్టర్, ఇంటి నెం: 8-2-69/డి/5, రామచంద్రపూర్ కాలనీ, కరీంనగర్, సెల్: 9966882226, పిన్ కోడ్: 505001 **మరియు మరియొకటి కూడా కుమార స్వామి ఒర్సు తండ్రి యాకయ్య,** వయస్సు: 38 సంవత్సరాలు, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్ న్యాయపరిధి క్రింద మరియు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కరీంనగర్ టౌన్, రాంపూర్ ప్రాంతంలోని సర్వే నెం. 951లో మొత్తం ఏరియా 294.25 చ.గజాలు లేదా 247.17 చ.మీ.ల విస్తీర్ణములోని ఆర్‌సిసి రూఫ్ గృహము మున్సిపల్ డోర్ నెం. 8-2-69/డి/5/1. 2) **ఒర్సు పద్మ భర్త కుమార స్వామి,** వయస్సు: 36 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, ఇం.నెం. 8-2-69/డి/5, రామచంద్రాపూర్ కాలనీ, కరీంనగర్, సెల్: 9966855311, పిన్ కోడ్: 505001. 3) **మైకాల ప్రభాకర్ తండ్రి సర్వయ్య,** వయస్సు: 52 సంవత్సరాలు, వృత్తి: కాంట్రాక్టర్, ఇం.నెం. 5-139/1, కోరట్‌పల్లె, రామడుగు, కరీంనగర్, సెల్: 9440507473, పిన్ కోడ్: 505531.	రుణము మొత్తం రూ. 20,00,000/-	రాపలసిన బకాయి మొత్తం రూ. 23,99,289/-

సెక్యూర్డ్ ఆస్తుల అస్తి చిరునామా: KMNGRTF2207070001 - స్థిరాస్తి వివరణ: ఆస్తి యజమాని పేరు: **కుమార స్వామి ఒర్సు.** తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: 30.06.2022, తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 7574/2022, **కరీంనగర్** సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. రిజిస్ట్రేషన్ సబ్‌జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ న్యాయపరిధి క్రింద మరియు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కరీంనగర్ టౌన్, రాంపూర్ ప్రాంతంలోని సర్వే నెం. 951లో మొత్తం ఏరియా 294.25 చ.గజాలు లేదా 247.17 చ.మీ.ల విస్తీర్ణములోని ఆర్‌సిసి రూఫ్ గృహము మున్సిపల్ డోర్ నెం. 8-2-69/డి/5/1 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఇతరుల ఖాళీ భూమి, **పడమర:** 27 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ఒర్సు రమేష్ ఇల్లు, **దక్షిణం:** ఒర్సు అల్లయ్య ఇం.నెం. 8-2-69/డి/4.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజుకు ఇచ్చుట లేదా ఇతరత్రా వ్యవహరించుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.

తేది: 28.03.2025, అధీకృత అధికారి
ప్రదేశం: కరీంనగర్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమ

ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మంగపేట, మార్చి 29 (నినాదం న్యూస్) : తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఆ పార్టీ సీనియర్ నాయకులు కొడాలి రఘు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం మండల కేంద్రంలోని గంపోనిగూడెం క్రాసు వద్ద తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రతిపాదిత స్థలం వద్ద టిడిపి సీనియర్ నాయకులు కొడాలి రఘు టీడీపీ జెండాను ఎగురవేసి వేశారు. అనంతరం మండలంలోని కమలాపురం, రాజుపేట గ్రామాలకు చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన టిడిపి జెండాలను ఎగురవేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొడాలి రఘు మాట్లాడుతూ తెలుగుదేశం రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు నేడు పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు వెల్లడించారు. తెలుగు రాష్ట్రంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి పేదల పక్షాన పోరాడిన మొట్టమొదటి పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలకు అనుగుణంగా ఆ పార్టీని ముందుకు తీసుకు వెళుతున్నామని అన్నాడు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పోతుమర్తి రమేష్, జాగర్లమూడి నాగేశ్వరరావు, మన్యం నాగేశ్వరరావు, మహబూబ్ ఖాన్, అనంతుల శ్రీను, బొల్లె రాములు, భోగినేని శ్రీను, అనంత రామయ్య, ధూళిపాల రవి, ఏ.వెంకటేశ్వరరావు, భాస్కర్ రెడ్డి, చిట్టిబాబు, జేజేలు, ఆంజనేయులు, వై.నాగేశ్వరరావు, పొన్నం రాంబాబు, పూనెం బజారు తదితరులు పాల్గొన్నారు.ఐ

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

వనపర్తి ప్రతినిధి మార్చి 29 (నినాదం న్యూస్) గోపాల్ పేట మండలం బుద్దారం గ్రామానికి చెందిన ఏషమోని ఆంజనేయులు ఇటీవల మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు యస్.శ్రావణ్ కుమార్ శనివారం వారి ఇంటికి వెళ్ళి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి భరోసా కల్పించి ధైర్యంగా ఉండాలని సూచించారు. మానవతా దృక్పథంతో తన వంతు రూ.2 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఏషమోని శేఖర్, ఎండి. గౌస్, తోళ్ల రవి, పానుగంటి ఓంకార్, తోళ్ల మద్దిలేటి, ఏషమోని శ్రీను, నందిమల్ల యాదయ్య, మాసయ్య తదితరులు పాల్గొన్నారు

అందరి సహకారంతో సంఘ అభివృద్ధి

- పీఏసీఎస్ చైర్మన్ సోమ శాంత కుమార్

మహాముత్తారం, మార్చి 29, (నినాదం న్యూస్): అందరి సహకారంతో సంఘ అభివృద్ధి జరుగుతుందని పీఏసీఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్ అన్నారు. శనివారం మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో సంఘ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలపై సభ్యులు తీర్మాణం చేశారు. సంఘం ఆధ్వర్యంలో పురుగు మందుల వ్యాపారం, కామన్ సర్వీస్ సెంటర్ నిర్వహణ, పెట్రోల్ పంపు, ఎల్పీజీ గ్యాస్, బోర్లగూడెంలో నూతన పీఏసీఎస్ ఏర్పాటుపై సభ్యులు తీర్మాణం చేశారు. ఈ సమావేశంలో సహకార శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్ రిలీఫ్ రెడ్డి,వైస్ చైర్మన్ వెల్మరెడ్డి అనిల్ రెడ్డి, డైరెక్టర్లు లింగమల్ల చిన్న రాజయ్య, అజ్మీర సుజాత, తూడి భాస్కర్ రెడ్డి, వేల్పుల సమ్మక్క, కంపే రాజయ్య, సోదరి మల్లమ్మ, మాజీ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సీఈఓ మార్క శ్రీధర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఉపవాస దీక్షలు ఉండడం ముస్లింల గొప్పతనం

-సామాజిక సేవకుడు గుంటి సత్యం

వనపర్తి ప్రతినిధి, మార్చి 29 (నినాదం న్యూస్): వనపర్తి జిల్లా గోపాల్ పేట్ మండలం పోలికే పహాడ్ గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా శనివారం రాత్రి ముస్లిం సోదరులకు సామాజిక సేవకుడు గుంటి సత్యం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్షలు ఉండడం వారి గొప్పతనమని అన్నారు. ముస్లిం సోదరులు ఐక్యంగా ఉండాలని, వారు ఎల్లవేళల క్షేమంగా ఉండాలని ఆయన వేడుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

రెండు గ్రామాలలో పెసా గ్రామ సభలు సక్సెస్

మంగపేట, మార్చి 29 (నినాదం న్యూస్) : మండలంలోని మల్లూరు, చుంచుపల్లి గ్రామాలలో శనివారం నిర్వహించిన పెసా గ్రామ సభలు సక్సెస్ అయ్యాయి. మల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలో రిజిస్టర్డ్ ఇసుక లేబర్ కాంట్రాక్టర్ సొసైటీలలో ఇసుక రీచ్ నిర్వహణ కోసం సొసైటీని గుర్తించడం కోసం మల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని మామిడిగూడెంలో మల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి పోరిక్ రూప సింగ్ ఆధ్వర్యంలో పెసా గ్రామ సభ నిర్వహించారు. మల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలో మొత్తం 268 మంది గిరిజన ఓటర్లు ఉన్నారు. గ్రామసభ నిర్వహించాలంటే గ్రామంలోని గిరిజన ఓటర్లలో మూడవ వంతు (90)మంది హాజరు కావాలి. మల్లూరులో శనివారం నిర్వహించిన పెసా గ్రామ సభకు 130 మంది హాజరయ్యారు. నిభందనల ప్రకారం కోరం ఉండడంతో అధికారులు గ్రామ సభను నిర్వహించారు. సొసైటీని గుర్తించడం కోసం చేతులు ఎత్తి అభిప్రాయం తెలిపే పద్ధతిలో అధికారులు ఓటింగ్ నిర్వహించారు. గ్రామంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ ఇసుక మరియు మొరం కాంట్రాక్ట్ సొసైటీకి ఇసుక రీచ్ నిర్వహణ భాద్యతలు అప్పగించడానికి గ్రామ సభకు హాజరయిన వారందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో సభ్యుల అభిప్రాయం మేరకు శ్రీ సమ్మక్క సారలమ్మ ఇసుక మరియు మొరం కాంట్రాక్ట్ సొసైటీకి అప్పగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అదే విధంగా చుంచుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో పెసా గ్రామ సభ నిర్వహించారు. చుంచుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మొత్తం 601 మంది గిరిజన ఓటర్లు ఉన్నారు. గ్రామసభ నిర్వహించాలంటే గ్రామంలోని గిరిజన ఓటర్లలో మూడవ వంతు (200)మంది హాజరు కావాలి. చుంచుపల్లిలో శనివారం నిర్వహించిన పెసా గ్రామ సభకు 203 మంది హాజరయ్యారు. నిభందనల ప్రకారం కోరం ఉండడంతో అధికారులు గ్రామ సభను నిర్వహించారు. సొసైటీని గుర్తించడం కోసం చేతులు ఎత్తి అభిప్రాయం తెలిపే పద్ధతిలో అధికారులు ఓటింగ్ నిర్వహించారు. గ్రామంలోని చెంచులక్ష్మి ఎస్టీ ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్ట్ కో ఆపరేటివ్ సొసైటీకి ఇసుక రీచ్ నిర్వహణ భాద్యతలు అప్పగించడానికి గ్రామ సభకు హాజరయిన వారందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో సభ్యుల అభిప్రాయం మేరకు చెంచులక్ష్మి ఎస్టీ ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్ట్ కో ఆపరేటివ్ సొసైటీకి అప్పగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆయా గ్రామాలలో జరిగిన పెసా గ్రామసభల సందర్భంగా ఎలాంటి గొడవలు, ఆందోళనలు జరగకుండా మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్. సూరి ఆదేశాల మేరకు ట్రైనీ ఎస్సైలు బొంకూరి మహేష్, లంకదాసరి శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో పోలీసులు తగిన బందోబస్తు నిర్వహించారు. ఈ గ్రామ సభలలో ఏటూరునాగారం ఐటీడీఏ పెసా కో ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, మంగపేట తహశీల్దార్ తోట రవీందర్, ఎంపీడీఓ భద్రు నాయక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మల్లూరు గ్రామ ప్రత్యేక అధికారిణి తెల్లం విజయ లక్ష్మి, చుంచుపల్లి గ్రామ ప్రత్యేక అధికారి యాకయ్య పాల్గొన్నారు.

నల్ల బెల్లం పట్టివేత : ఎస్సై సతీష్ గౌడ్

డోర్నకల్ /మరిపెడ మార్చ్ 29(నినాదం న్యూస్): సారా తయారీ కోసం ఉపయోగించే నల్ల బెల్లం పటికను తరలిస్తున్న వాహనాన్ని అదుపులోకి తీసుకున్నట్లు మరిపెడ ఎస్సై సతీష్ గౌడ్ తెలిపారు.. పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానస్పదంగా ఉన్న భూక్యా వేంకన్నా స్టేజ్ తండా గ్రామపంచాయతీ మేగ్య తండా,తేజవత్ నాన్య వాల్య తండా, అజ్మీరా కోటయ్య గోపా తండా నరసింహుల పేట మండల వాస్తవ్యుడు,10.5 క్వింటాల నల్ల బెల్లం,క్వింటా పటిక స్వాధీనం చేసుకుని నిందితులపై ఎస్సై సతీష్ గౌడ్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు...

రఘునాధపల్లి భూముల లొసుగులను తేల్చాలి

- జేఏసీ నాయకులు గేట్ మీటింగ్ పెట్టి తీరాలి

మంగపేట, మార్చి 29 (నినాదం న్యూస్) : బిల్ట్ కార్మికుల శ్రమతో జనగామ జిల్లా రఘునాధ పల్లిలో కొనుగోలు చేసిన 64 ఎకరాల భూమికి సంబంధించిన లొసుగులను వెంటనే జెఎసి నాయకులు తేల్చాలని బిల్డ్ కార్మికులు గుల్లగట్టు విజయరావు, కాట ఆనందరావు, బలిజ మొగిలిలు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని కమలా పురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు బిల్ట్ కార్మికులు మాట్లాడుతూ బిల్ట్ కర్మాగారం నడుస్తున్న క్రమంలో కార్మికులుగా తాము పడిన కష్టానికి ప్రతిఫలంగా కోట్ల రూపాయల లాభాలు వచ్చాయని అన్నారు. ఆ నిధులతో బిల్ట్ యాజమాన్యం రఘునాధపల్లిలో సుమారు 64 ఎకరాల భూమిని కొనుగోలు చేసిందని కాగా ఆ భూమిని కార్మికులకు తెలియకుండా కర్మాగారం మూత పడిన అనంతరం జేఏసీ నాయకులతో కుమ్మక్కై యాజమాన్యం అమ్ముకున్నారని ఆరోపించారు. భూములను అమ్ముకుంటున్న సమయంలో కార్మికులకు రావాల్సిన వేతనాలు, గ్రాడ్యువీటీని పీఎఫ్ ను ఇవ్వకుండా ఉండేందుకు యాజమాన్యంతో కలిసి మోసం చేసిన జేఏసీ నాయకులలోని 12 మంది ఒక్కో ఫ్లాట్ ను తీసుకున్నారని ఆరోపించారు. జేఏసీ నాయకులు యాజమాన్యంతో కలిసి కార్మికులను దగా చేసి కార్మికుల కుటుంబాలను రోడ్డున వేశారని ఆరోపించారు. కార్మికులు అమాయకులని వారికేమి తెలియదనే సాకుతో కార్మిక శాఖను సైతం మోసం చేసి కార్మికులకు తెలియకుండా లేబర్ కోర్టులోని కేసులను కార్మిక శాఖ అధికారులతో కలిసి విరమించుకున్నారని ఆరోపించారు. గత కొంత కాలంగా పోరాటం చేస్తూ కార్మిక శాఖ అధికారులను కలిసి వివరణ కోరగా జేఏసీ నాయకులు, బిల్ట్ డీజీఎం కేశవరెడ్డి, కార్మిక శాఖ అధికారిణి సునీతతో కలిసి ఎవ్వరికి తెలియకుండా కోర్టులో కేసులను విరమించుకున్నారని, తీర్పు కాపీలను కూడా కనపడకుండా దాచి పెట్టిన సంగతి కార్మిక శాఖ అధికారులు వివరించారని తెలిపారు. జేఏసీ నాయకులు యాజమాన్యం రఘునాధపల్లిలోని 64 ఎకరాల భూమిని ఎవరు కొన్నారు, ఎందుకు విక్రయించారు అనే విషయాన్ని గేట్ మీటింగ్ ఏర్పాటు చేసి కార్మికులకు చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జేఏసీ నాయకులు, బిల్ట్ యాజమాన్యం కేశవరెడ్డి, జేసీఎల్ సునీత పై పిర్యాదులు చేస్తామని వారు హెచ్చరించారు.

ముఖ్యమంత్రి పర్యటనకు

పోలీసు పటిష్ట బందోబస్తు

-బందోబస్తులో 1500 మంది పోలీసు సిబ్బంది

-సభకు వచ్చే ప్రజలు, వాహనదారులు పోలీసు సూచనలు పాటించాలి

-సూర్యాపేట జిల్లా ఎస్పీ కె .నరసింహ

కోదాడ, నినాదం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం హుజుర్నగర్ పర్యటన సందర్భంగా అన్ని రక్షణ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ .కె నరసింహ తెలిపారు.హుజుర్నగర్ లో ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను,మార్గాలు, సభా ప్రాంగణాన్ని, పార్కింగ్ ప్రదేశాలను, హెలిపాడ్ ప్రదేశాన్ని ఎస్పీ,పోలీసు అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...1500 పోలీసు సిబ్బంది రక్షణ బందోబస్తు నిర్వహిస్తారు అన్నారు.వాహనాల మళ్లింపు, వాహనాల పార్కింగ్ ప్రణాళిక చేశాం అన్నారు. సభాప్రాంగణానికి చేరుకునేలా అన్ని మార్గాల్లో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయడం జరిగినది అన్నారు. కార్యక్రమానికి వచ్చే వారు వారి యొక్క వాహనాలను ఆయా మార్గాల్లో ఏర్పాటుచేసిన పార్కింగ్ ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకోవాలి,మార్గం మధ్యలో పోలీసు వారి సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేసేరు.ఎస్పీ వెంట అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, హుజూర్నగర్ సీఐ చరమంద రాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, పోలీసు సిబ్బంది ఉన్నారు.పాలకీడు, నేరేడుచర్ల, గరిడేపల్లి వైపుగా వచ్చే బస్సులు, ట్రక్కులు హుజూర్నగర్ టౌన్ ఇందిరగాంధీ చౌరస్తా నుండి కుడివైపుగా వెళ్లి సాయిబాబా థియేటర్ నుండి వెళ్లి గ్రీన్-హుడ్ స్కూలు వెనకాల నుండి పార్కింగ్ ప్రదేశానికి చేరుకోవాలి.పాలకీడు నేరేడుచర్ల గరిడేపల్లి నుండి వచ్చే కార్లు, ఆటోలు, ఇతర చిన్న వాహనాలు హుజూర్నగర్ టౌన్ ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద కుడివైపుగా వెళ్లి, శాంతిస్తూపం నుండి ఎడమ వైపుగా కే ఎస్ ఆర్ కాలని కామిశెట్టి రామయ్య నగర్ కాలనీ వద్ద ఏర్పాటు చేసిన ప్రదేశంలో పార్కింగ్ చేసుకోవాలని పోలీసులు తెలిపారు..మఠంపల్లి వైపుగా వచ్చే బస్సులు, ట్రక్కులు చౌటపల్లి, బక్కమంతుల గూడెం గ్రామాల మీదుగా వేపలసింగారం వైపు నుండి ఎడమ వైపు తిరిగి హుజూర్నగర్ బైపాస్, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి విపిఆర్ అర్వెంచర్ వద్ద పార్కింగ్ చేసుకోవాలి.మఠంపల్లి వైపుగా వచ్చే కార్లు జీపులు ఆటోలు ఇతర చిన్న వాహనాలు వేపల సింగారం వైపు నుండి ఎడమవైపుకు తిరిగి హుజూర్నగర్ బైపాస్ మీదుగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి కుడివైపుకు తిరిగిన తర్వాత జె ఎస్ డి పిట్టల రవి వెంచర్ నందు పార్కింగ్ చేసుకోవాలి.చింతలపాలెం, మేళ్లచెరువు మండలాల వైపు నుండి వచ్చే బస్సులు, ట్రక్కులు వేపు సింగారం ఎఫ్ సి ఐ గోదాం మీదుగా హుజూర్నగర్ బైపాస్ లో గల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి కుడివైపుకు తిరిగి విపిఆర్ వెంచర్ కాళీ ప్రదేశంలో పార్కింగ్ చేసుకోవాలి.చింతలపాలెం, మేళ్లచెరువు వైపు నుండి వచ్చే కార్లు, జీపులు, ఆటోలు వేపుల సింగారం ఎఫ్ సి ఐ గోదాం మీదుగా హుజూర్నగర్ బైపాస్ లో గల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి ఎడమవైపుకు వచ్చిన తర్వాత జె ఎస్ డి పిట్టల రవి వెంచర్ కాళి ప్రదేశంలో వాహనాలు పార్కు చేసుకోవాలని తెలిపారు.మోతే, నడిగూడెం, మునగాల, అనంతగిరి, కోదాడ పట్టణం మొదలగు ప్రాంతాల నుండి వచ్చే బస్సులు, ట్రక్కులు హుజూర్నగర్ ఎన్ఎస్పి కాలువ ఎడమవైపు బైపాస్ మీదుగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి కుడివైపు వచ్చి వి పి ఆర్ వెంచర్ కాళీ ప్రదేశంలో పార్కింగ్ చేసుకోవచ్చు. కాలువ ఎడమవైపు మీదుగా ఎమ్మెల్యే కాంప్ ఆఫీస్ నుండి కుడివైపుగా వచ్చి పిట్టల రవి వెంచర్ కాళీ ప్రదేశంలో వాహనాలు పార్కింగ్ చేసుకోవాలని సూచించారు.

మందు బాబులకు అడ్డాగా మినీ ట్యాంక్ బండ్

చెన్నూర్ మార్చ్ 29 (నినాదం న్యూస్): చెన్నూరు పట్టణంలో నీ మినీ ట్యాంక్ బండ్ రాత్రి పగలు తేడా లేకుండా మందు బాబులకు అడ్డాగా మారింది గత ప్రభుత్వం ఉన్నప్పుడు పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మార్చడానికి అప్పటి ఎమ్మెల్యే బాల్క సుమన్ ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున నిధులు తెచ్చి మినీ ట్యాంక్ బండ్ గా పనులు చేపట్టారు ప్రభుత్వంమారడంతో మినీ ట్యాంక్ బండ్ పనులు అక్కడికే ఆగిపోయాయి దానిని అదునుగా చేసుకొని మందు బాబులకు అడ్డాగా మారిన మినీ ట్యాంక్ బండ్ ప్రస్తుత ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చొరవ తీసుకొని మిగిలిన పనులను వెంటనే చేయించి ప్రజలకు మినీ ట్యాంక్ బండ్ అందుబాటులోకి వచ్చేలా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు అలాగే మినీ ట్యాంక్ బండ్ పై మందు సేవిస్తున్న మందు బాబులను కట్టడి చేయాలని పట్టణ సమీప ప్రజలు పోలీసులను కోరుతున్నారు

జగన్ అప్పులతో రాష్ట్రానికి శాపం

కడప,మార్చి29(నినాదం న్యూస్): ఏపీలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఉద్ఘాటించారు. జగన్ చేసిన అప్పుల దరిద్రమే ఈ పథకాల అమలుకు ఆలస్యం అవుతుందని చెప్పారు. ఎన్నో సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిపై ఆదినారాయణ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వైనాట్ 175 అని 11స్థానాలకు దిగజారిపోయారని.. మళ్లీ పోటీచేస్తే ఆ ఉన్న 11సీట్లు కూడా వైసీపీకి రావని విమర్శలు చేశారు. భవిష్యత్ ఎన్నికల్లో అవినాష్‌ను ఎంపీగా, జగన్‌ను ఎమ్మెల్యేగా ఒడిస్తానని అన్నారు. జగన్‌కు స్కీంలు తెలియవు.. స్కాంలు మాత్రమే తెలుసునని ఆరోపించారు. జగన్, అవినాష్‌లు లోపలకు పోయే -టైమ్ ఆసన్నమైందని ఆదినారాయణ రెడ్డి హెచ్చరించారు. జగనన్నను చూసి అధికారులు పరిగెత్తారని అవినాష్ చెప్పడం విడ్డురంగా ఉంది. ఉన్నది లేనట్లు- లేనిది ఉన్నట్లు- చెప్పడంలో వాళ్లు దిట్టలు.. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ విచారణ జరిగింది.. జగన్, అవినాష్‌లకు అంతా తెలుసు. అవినాష్ రెడ్డికి వివేకా కేసులో ప్రమేయం లేదా. పాడా నిధులు రూ.800 కోట్లు- వాడుకున్నారు. చిత్రావతి నీళ్లు పులివెందులకే చేరలేదు. అయిదు రోజుల క్రితం జగన్‌పై నేను చేసిన వాఖ్యలపై ఎంపీ అవినాష్ స్పందించారు. నన్ను బాగా గమనిస్తున్నారు. వాళ్ల కుటు-ంబ సభ్యులు చనిపోతారని మాకేమైనా ముందే తెలుసా. వచ్చిన ప్రతిసారి రెండేళ్లలో మళ్లీ అధికారంలోకి వస్తానని అంటు-న్నావ్..నువ్వు కేసుల్లో ఇరుక్కున్నావు. వివేకా హత్య విరీకు తెలిసి జరిగింది కాదా..విరీరు విరీరు కొట్లాడుకొని మావిరీద పడి చచ్చారు ఎందుకు.. అయిదు రోజులు నేను కనపడటం లేదని.. క్లబ్‌లో ఉంటాడని వారు ఆరోపించారు. రూ.800 కోట్ల పాడా నిధులు వాడుకుని బిల్లులు చెల్లించలేదు. కడపకు నువ్వు ఏమి చేశావ్... కడపకు జేఎస్‌డబ్ల్యూ ఆధ్వర్యంలో స్టీల్ ఫ్యాక్టరీ రాబోతుంది. 30ఏళ్లు నువ్వు వచ్చేది లేదు.. సచ్చేది లేదు. విరీరిందరూ ఇంట్లో లెక్క ఒక్క పైసా బయటకు తీయరు.. సాయం చేయరు. ఆ పథకాలు అవినాష్ రెడ్డికి ఏమైనా తెలుసా..గత జగన్ ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఇవ్వలేదు. ఇప్పుడు అమలు చేస్తున్నాం. ముందు వివేకా హత్య కేసులో విరీరు ముద్దాయిలు కాదని తేల్చండి' అని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సవాల్ విసిరారు.

తప్పిపోయిన పిల్లల జాడను కనిపెట్టిన పోలీసులు

కోనసీమ,మార్చి29(నినాదం న్యూస్): తల్లిదండ్రులు మందలించారని అలిగి ఇంటి నుంచి వెళ్లిపోయిన ఆరుగురు విద్యార్థుల జాడను పోలీసులు 24 గంటలు గడవకుండానే తెలుసుకున్నారు. ఆలమూరు ఖండ్రిగ పేటకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఈనెల 24వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోగా శుక్రవారం తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీ మోహన్ పర్యవేక్షణలో రావుల పాలెం రూరల్ సిఐ విద్యాసాగర్, ఎస్సై ఎం.అశోక్ గాలింపు చర్యలు చేపట్టారు. సిఐ విద్యాసాగర్ బృందం బాలలను గుర్తించి ఆలమూరు తీసుకుని వస్తున్నారు. విద్యార్థుల జాడ కనుక్కోవడానికి కృషి చేసిన విరీడియాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

చౌటుప్పల్, మార్చి 29(నినాదం న్యూస్): సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని మాజీ వార్డు కౌన్సిలర్ సందగళ్ళ విజయసతీష్‌గౌడ్ అన్నారు.14వ వార్డులో గల వేలకుర్తి గోవింద్‌చారికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫారసుతో మంజూరైన సీఎం రిలీఫ్‌ఫండ్ రూ.42,500 చెక్కును ఆమె అందజేశారు. ఈకార్యక్రమంలో కాలనీవాసులు తండా లక్ష్మమ్మ, సప్పిడి యాదమ్మ ,విజయ, ధనమ్మ, సరిత ,రేణుక, ర్జన్సీ ,పారిజాతం,మమత ,అండాలు శాంతి పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

సూర్యాపేట ప్రతినిధి మార్చి 29 (నినాదం న్యూస్) : కుడ కుడ ప్రభుత్వ పాఠశాలలో సువెన్ ఫార్మా అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు నోట్ బుక్స్ షూ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో విద్యాశాఖకు అత్యధిక నిధులను కేటాయించిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ఎమ్మెల్సీ ఎంపీ నిధులతో అభివృద్ధి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్, మాజీ కౌన్సిలర్ వేములకొండ పద్మ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, సునీల్ రెడ్డి, ఆలేటి మాణిక్యం, సువెన్ ఫార్మా హెచ్ ఆర్ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు ప్రజలు జరుపుకునే పండుగ ఉగాది: వలివేటి వీరభద్ర శర్మ

సూర్యాపేట ప్రతినిధి మార్చి 29 (నినాదం న్యూస్) : తెలుగు ప్రజలు జరుపుకునే పండుగలలో ఉగాది పండుగ ముఖ్యమైనదని తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ ఐక్య కార్యచరణ సమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు వలివేటి వీరభద్ర శర్మ అన్నారు. చైత్ర శుద్ధ పాడ్యమి పర్వదినాన ఉగాది పండుగ జరుపుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలకు విశ్వ వసు నామ తెలుగు సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

ఎపిలో మండుతున్న ఎండలు

-పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం

అమరావతి,మార్చి29(నినాదం న్యూస్): ఎపిలో ఎండలు మండుతున్నాయి. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా 35 మండలాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని, 223 మండలాల్లో ఓ మోస్తరు వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించినట్లుగానే ఎండల తీవ్రత పెరిగింది. శ్రీకాకుళం జిల్లా -6, విజయనగరం-9, పార్వతీపురంమన్యం -12, అల్లూరి సీతారామరాజు-3, కాకినాడ-3, తూర్పుగోదావరి-2 మండలాల్లో తీవ్రవడగాలులు (35) ప్రభావం చూపే అవకాశం ఉంది.ఆదివారం 85 మండలాల్లో వడగాలులు వీచేందుకు అవకాశం ఉందని ఎపి విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించింది. నేడు రాష్ట్ర వ్యాప్తంగా 15 మండలాల్లో తీవ్ర వడగాలులు, 90 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉంది. శుక్రవారం ప్రకాశం జిల్లా తాటిచెర్ల, వైఎస్సార్ జిల్లా కమలాపురంలో అత్యధికంగా 42.6 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నంద్యాల జిల్లా ఆలమూరులో 42.5 డిగ్రీలు, తిరుపతి జిల్లా వెంకటగిరిలో 42.2 డిగ్రీలు, అనకాపల్లి జిల్లా రావికమతంలో 42.1 డిగ్రీలు, అన్నమయ్య జిల్లా వతలూరులో 42 డిగ్రీలు, అనంతపురం జిల్లా గుంతకల్లు, పల్నాడు జిల్లా నడిగడ్డలో 41.9 డిగ్రీలు, విజయనగరం జిల్లా నెలివాడలో 41.8 డిగ్రీలు, నెల్లూరు జిల్లా నెల్లూరుపాలెంలో 41.5 డిగ్రీలు, చిత్తూరు జిల్లా నగరి, కర్నూలు జిల్లా ఉలిందకొండలో 41.1 డిగ్రీల చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే నిన్న 181 ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డు మోత మోగించాయి.

పురస్కారాలు అందచేయనున్న ప్రభుత్వ

సింగరేణిలో అత్యవసర సేవలకు కావాలి. .టోల్ ఫ్రీ

- 08 తరహాలో వినియోగిస్తే కార్మికులకే మేలు
- సింగరేణికి ప్రత్యేక టోల్ ఫ్రీ ఏర్పాటు చేయాలి.

మంచిర్యాల ప్రతినిధి, మార్చి 28(నినాదం న్యూస్): కుయ్ కుయ్ కుయ్ మని శబ్దం చేస్తూ ప్రమాదాలు జరిగిన ప్రాంతానికి వచ్చి క్షత్ర గాత్రులను సకాలంలో ఆసుపత్రులకు చేర్చుతుంది 108 అంబులెన్స్ . పోన్ చేసిన వెంటనే సాధ్యమైనంత వరకు ప్రజల ప్రాణాలు కాపాడ టానికి ప్రయత్నిస్తుంది. అలాగే ప్రతి సమస్యలకు అసవరం ఏదైన ఒక్క పోన్‌తో సాయం పొందవచ్చు. ప్రమాదాల నుంచి రక్షణ పొందాల న్న తోటి వారికి సాయ పడాలన్నా సెల్ ఫోన్ లో బ్యాలెన్స్ ఉండాల్సిన అవ సరం లేదు. మేలు చేయాలన్న తపన ఉంటే చాలు అత్యవపర సమ యాల్లో వివిధ శాఖలకు సేవలను చాలా సులువుగా పొందవచ్చు. 24 గంటలు నిరంతరంగా సేవలందించడంలో టోల్ ఫ్రీ నంబర్లు ఉన్నాయి.

సింగరేణి కావాలి.. టోల్ ఫ్రీ

వరుస లాభాలు సాదిస్తూ సింగరేణి బొగ్గు గనుల సంస్థ ప్రభుత్వ రంగ సంస్థలకు ఆదర్శంగా నిలుస్తోంది. సింగరేణి దేశంలో అగ్రగామి సంస్థగా నిలపడానికి సీఎండీ బలరాం కృషి చేస్తున్నారు. కొత్త గనుల ఏర్పాటు, థర్మల్ సోలార్ విద్యుత్తును మరింతగా విస్తరింప చేస్తున్నారు గాని కార్మికులకు అత్యవసర సేవలకు మాత్రం 108 తరహాలో అంబులెన్స్ సేవలు అందించడంలో కాస్త వెనుకంజలో ఉంది. ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబరు ఏర్పాటు చేసి పారదర్శకంగా వైద్య సేవలు అందించాలని

పలువురు కోరుతున్నారు.అంబులెన్స్‌లు పూర్తి స్థాయిలో అందుబాటులో రావాలి. .ఉద్యోగులు ఏదైన అనారోగ్య సమస్యతో స్థానిక డిస్పెన్సరీకి వచ్చినపుడు రిఫరల్ సమయంలో మాత్రమే సింగరేణి అంబులెన్స్ లను వినియోగిస్తున్నారు. ఉద్యోగులను అంబులెన్స్ లో తరలిస్తున్నారు. ఇంటి వద్ద నుంచి రావడానికి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు. 108 తరహాలో ఉద్యోగుల కోసం కొత్త నంబరు టోల్ ఫ్రీ ఏర్పాటు చేసి పోన్ చేస్తే ఇంటి వద్దకు అంబులెన్స్ వచ్చి ఆసుపత్రికి తీసుకు వెళ్లేలా చర్యలు తసుకుంటే మంచిదని కార్మికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఫోన్ చేస్తే నివాసానికి రావాలి...

సింగరేణి అంబులెన్స్ లు టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేస్తే నివాసాల కు వచ్చి ఆసుపత్రులకు తీకుసువెళ్లేలా చర్యలు తీసుకుంటే కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు ఉపయోగకరంగా ఉంటుందని పలు అభిప్రాయాలు వ్యక్త మవుతున్నాయి. ఉద్యోగులు విధులకు వెళ్లినపుడు వారి కటుంబ సభ్యులకు జ్వరం, కడుపునొప్పి తదితరర సమస్యలు వచ్చినపుడు అసుపత్రికి వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఉద్యోగి ఇంటికి వచ్చిన తర్వాత ఆసుపత్రికి తీసుకు వెళ్లే పరిస్థితులు నెలకొన్నాయి.

డెలివరీ తర్వాత ఇంటికి తరలించాలి..

సింగరేణిలో మహిళలు డెలివరీ తర్వాత చంటి పాపతో ఇంటికి తరలించడానికి అంబులెన్స్ సౌకర్యం కల్పించడం లేదుకార్మికుల సంక్షేమం కోసం పెద్ద పీట వేస్తున్నామని చెబుతున్న సింగరేణి యాజమాన్యం ప్రసవానంతరం వారి నివాసాలకు తరలిస్తే ఏమవుతుందని ప్రశ్నిస్తున్నారు. ఏదీ ఏమైన ప్రత్యేకంగా 108 తరహాలో కొత్తగా టోల్ ఫ్రీ నంబరు ఏర్పాటు చేసి ఉద్యోగులకు అంబులెన్స్ సేవలు సద్వినియోగం చేసుకునేలా సీఎండీ బలరాం చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

జై భీమ్ మాలకుల అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

కుత్బుల్లాపూర్, మార్చి 29 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 - గాజుల రామారం డివిజన్ దేవేందర్‌నగర్‌కు చెందిన జై భీమ్ మాలకుల అసోసి యేషన్ నూతన కార్యవర్గం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్ర మంలో డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నూతన అధ్యక్షులు ఎస్.శంకర్, వైస్ ప్రెసిడెంట్ కుమారి పండిటి, జాయింట్ సెక్రటరీ రాములు, కోశాధికారి ఆంజనేయులు, సభ్యులు అశోక్ఎర్రోళ్ల పాల్గొన్నారు.

మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,మార్చి29,(నినాదం న్యూస్): అమావాస్య సందర్భంగా ఉప్పల్ భగాయత్‌లో కాల భైరవ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కాలభైరవ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉం డాలని వారు సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్రకు స్వాగతం

పలికిన అల్వాల్ ఉద్యమకారుల ఫోరం సభ్యులు

అల్వాల్, మార్చి 29 (నినాదం న్యూస్): తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉద్యమ కారులకు ఇచ్చిన హామీ ప్రకారం 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని పెన్షన్లను అమలు చేయాలని గ్రేటర్ హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా లో చైతన్య బస్సు యాత్ర నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం చైర్మన్ చీమ శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ పట్లోళ్ల సురేందర్ రెడ్డి, మల్కాజ్గిరి ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు పుట్నాలకృష్ణ, శోభన్ బాబు, డోలి సుధీర్, సంతోష్, సతీష్, వెంకటేష్ యాదవ్, జామా మహేందర్, సుకన్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికానందం, శారీరక దృఢత్వం కలుగుతుంది

బ్యాట్మెంటన్ విజేతలకు బహుమతి ప్రధానోత్సవంలో పాల్గొన్న కె ఎస్ ఆర్

కుత్బుల్లాపూర్, మార్చి 29 (నినాదం న్యూస్): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ శ్రీనివాస నగర్ కాలనీ ఎస్ ఆర్ సి ఎ బ్యాట్మెంటన్ లీగ్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచి పోటీలలో విజేతలుగా నిలిచిన వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా కొలను శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసి కోలాసాన్ని, శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయన్నారు. బ్యాట్మెంటన్ క్రీడల్లో రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయి విజేతలుగా నిలుచుటకు కావలసిన నైపుణ్యం సాధించాలని సూచించారు. క్రీడలతో ఉత్సాహాన్ని పొందడంతోపాటు, మానసిక ఒత్తిళ్ల నుండి ప్రశాంతతను పొందవచ్చని ఖాళీ సమయాలను వృధా చేయకుండా ఎవరికి ఇష్టమైన క్రీడల్లో వారు రాణించేలా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. క్రీడాకారులను ప్రోత్సహించుటకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతంలో క్రీడా స్టేడియంలు నిర్మించుకోవడానికి కావలసిన కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగుల మధుసూదన్ రెడ్డి, పంగా శ్రీనివాసరావు, ఫణి, బాలకృష్ణ, ఎస్ ఆర్ డి ఏ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

కష్టసుఖాల మేళవింపు - తీపి చేదుల ఉ(యు)గాది పచ్చడి

(30 మార్చి "విశ్వావసు ఉగాది పర్వదినం" సందర్భంగా)

ఉగాది లేదా యుగాది అనబడే "చంద్ర - సౌర క్యాలండర్" లేదా "పంచాంగం" ప్రకారం దక్షిణ భారత తెలుగు రాష్ట్రాలు, కర్నా టక ప్రజలు ఘనంగా నిర్వహించుకునే నూతన సంవత్సర తొలి రోజు వేడుక. యుగ అనగా యుగం అని, ఆది అనగా ప్రారంభ లేదా తొలి రోజు అని అర్థం. యుగాది అనగా యుగానికి మొదటి రోజు అని అర్థం చేసుకోవాలి. పం చాంగ వివరాల ప్రకారం 60 సంవత్సరాల క్యాలెండర్ లేదా "సాకా సంవత్" ప్రకారం, గ్రెగో రియన్ క్యాలెండర్ తేదీ 30 మార్చి 2025న విశ్వావసు నూతన సంవత్సరం ప్రారంభం అవుతున్న శుభ గడియల్లో చైత్ర మాస వేళ ఉగాది పర్వదినాన్ని జరుపుకోవడం అనాదిగా వస్తున్నది.

ఉగాది పర్వదినాన పరమార్థం:

ప్రతి ఏట మార్చి లేదా ఏప్రిల్ నెలల్లో ఈ పండుగ వస్తుంది. 12వ శతాబ్దపు గణితశాస్త్రవేత్త భాస్కరాచార్య ప్రారంభించిన ఉగాది పండుగను కృష్ణావతార సమాప్తి తర్వాత నిర్వహించడం విశేషం. పురాణాల ప్రకారం రాముడు వనవాసం పూర్తి చేసి అయోధ్యకు వచ్చిన శుభ గడియలను ఉగాదిగా భావిస్తారు. విశ్వాన్ని బ్రహ్మ సృష్టించిన తొలి రోజుగా కూడా ఉగాదిని పరిగణిస్తారు.

భారతంలో పలు పేర్లతో యుగాది:

ఆంధ్ర, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల్లో ఉగాది పండుగ జరుపుకుంటూ ఉండగా మహా రాష్ట్రలో 'గుడి పడ్వా', తమిళనాడులో 'పతండు', అస్సాంలో 'బిహూ', పంజాబ్‌లో 'బైసాఖీ', రాజ స్థాన్‌లో 'తపన', మణిపూర్‌లో 'సాహిబ్ నోంగ్మా పంబ', పశ్చిమ బెంగాల్లో 'సబ వర్షా', సింధు సమాజంలో 'చెట్టీ ఛాంద్' పేర్లతో ఉగాదిని జరుపుకోవడం మన భారతీయ సాంప్రదాయం. ఆధ్యాత్మిక, సాంస్కృతిక, వ్యవసాయ సీజన్ ప్రత్యే కతగా ఉగాది పర్వదినం జరుపుకుంటున్నాం. ఆనం దం, సంపదలు, సమన్వయ సమాజ వేడుకగా ఉగాదికి గుర్తింపు ఉన్నది.

షడ్రుచుల ఉగాది పచ్చడి పరమార్థం:

ఉగాదితో మొదలై నవరాత్రుల పాటు దుర్గా మాతను పూజించే సంస్కృతి కూడా ఉన్నది. ఈ పర్వదినం రోజున తైల మర్ధనంతో స్నానాలు చేసి, తీపి చేదుల కలయికగా షడ్రుచుల ఉగాది పచ్చడి (వేప పువ్వు, మామిడి ముక్కలు, చింతపండు, బెల్లం లేదా చక్కెర, కారం లేదా పచ్చి మిరప కాయ, ఉప్పు)ని తీర్థ ప్రసాదాల వలె తీసుకొని జీవితంలో కష్టసుఖాలను పంచుకునే ధైర్యాన్ని పోగుచేసుకొని, మందిరాల్లో పూజలు చేసుకొని, ఊరు వాడ సంబరాలు చేసుకొని, భక్షాలు లేదా బొబ్బట్లు లాంటి రుచికరమైన పిండి వంటలతో సరదాగా, భక్తి భావనలతో పంచాంగ శ్రవణాలకు హాజరై తమ రాశి పలాలను తెలుసుకోవడం ఆచారంగా వస్తున్నది. ఆరు రుచుల ఉగాది పచ్చ డి జీవిత పరమార్థాన్ని వివరిస్తుంది. కష్టాల్లో కుం గడం, సుఖాల్లో పొంగడం సరియైన జీవన విధానం కాదని ఉగాది పర్వదినం బోధిస్తున్నది. పరస్పర సహకార భావన, ఐక్యత, వివేకవంత మైన జీవనశైలిని అలవాటు చేసుకొని పౌర సమాజం శాంతి సౌభాగ్యాలతో ముందుకు సాగాలని కోరుకుందాం. విశ్వా వసుసంవత్సర ఉగాది శుభాకాంక్షలను తెలియజేద్దాం.

అసమాన సేవా తత్పరుడు జనరల్ తిమ్మప్ప

మార్చి 30...కె.ఎస్.తిమ్మయ్య జయంతి

జనరల్ కోదండర సుబ్బయ్య తిమ్మయ్య భారత సైన్యంలో ఒక విశిష్ట సైనికుడు. అయన 1957 నుండి 1961 వరకు భారత చైనా దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న సమ యంల ో భారత సైన్యంలో ఛీఫ్ ఇన్ ఆర్మీ స్టాఫ్‌గా కీలకమైన సేవలను అందించారు. రెండవ ప్రపంచ యుద్ధం పదాతి దళానికి నాయ కత్వం వహించిన ఏకైక భారతీయుడు. ఆయన భారత సైన్యం అందించిన విశిష్ట అధికారిగా గుర్తింపు పొందారు. కొరియా యుద్ధం తరువాత, యుద్ధ ఖైదీలను వారి వారి దేశాలకు తిరిగి పంపే పనిలో ఐక్యరాజ్య సమితి విభాగానికి నాయ కత్వం వహిం చారు. ఆర్మీ నుండి పదవీ విరమణ చేసిన తరువాత 1964 జూలై నుండి డిసెంబరు 1965 వరకు సైప్రస్ దేశంలో ఐక్యరాజ్య సమితి శాంతి సంరక్షక దళానికి కమాండ ర్‌గా నియమించ బడ్డారు. సైప్రస్ లో 18 డిసెంబరు 1965లో మరణించారు.

ఆయన కర్ణాటక రాష్ట్రం కొడగు జిల్లా (పూర్వపు పేరు కూర్గ్) మద్దికెరి గ్రామంలో 1906, మార్చి 30వ తేదీన తిమ్మయ్య సీతమ్మ దంపతులకు జన్మించారు. తల్లి సీతమ్మ విద్యావంతురాలు, సంఘ సేవకురాలు. ఆమెకు బ్రిటిష్ ప్రభు త్వం కైసర్ - ఎ- హింద్ బిరుదును ప్రదానం చేసింది. ఆయ న అన్న పొన్నప్ప, తాను, తమ తమ్ముడు సోమయ్య ము గ్గురూ భారత సైన్యంలో అధికారులుగా పని చేశారు. మెరుగైన విద్య అభ్యసించాలనే ఉద్దేశం తో తన 8వ యేటనే తమిళ నాడు రాష్ట్రం కూనూ రులోని సెయింట్ జోసెఫ్ కాలేజీలో చేరారు. ఆ తర్వాత బెంగళూరు లోని బిషప్ కాటన్ బాయ్స్ స్కూలులో చదివారు. ప్రాథమిక విద్య ముగిసి న తరువాత డెహ్రాడూన్ లోని ప్రిన్స్ ఆఫ్ వేల్స్ రాయల్ ఇండియన్ మిలటరీ కాలేజీలో చేరారు. అక్కడి నుండి పట్టా పొందిన తరువాత ఆయన ఇంగ్లాండు లోని రాయల్ మిలటరీ కాలేజీకి తర్వాత శిక్షణ కోసం ఎంపిక చేయ బడ్డారు.

మిలటరీ శిక్షణ తరువాత 1926 ఫిబ్రవరి 4న అయనను బ్రిటిష్ ఇండియన్ ఆర్మీలో సెకండ్ లెఫ్ట్‌నెంట్‌గా నియమించారు. ఆ బ్యాచ్‌లో నియమింప బడిన వారిలో ఆయన తరువాత ఛీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా పనిచేసిన ప్రాణ్ నాథ్ థాపర్ ఉన్నారు. తిమ్మయ్య 19వ హైదరాబాద్ రెజిమెంట్‌కు చెందిన 4వ బెటాలియన్‌లో 1927 మే 28 న నియమించ బడ్డారు. 1928 మే 4 న ఇతడు లెఫ్ట్‌నెంట్‌గా పదోన్నతి పొందారు. 1930లో రెజిమెంటల్ సహాయాధికారిగా నియమించిన తరువాత తన నైపుణ్యంతో నార్త్ వెస్ట్ ఫ్రంటియర్ (నేటి పాకిస్తాన్) లోని పఠాన్ ఆదివాసీ తిరుగుబాటు దారులను అణచ గలిగారు.

సైన్యంలో ఆ పదవిని వరించిన తొలి భారతీ యుడు తిమ్మయ్య. పదాతి దళం అడవులలో యుద్ధ శిక్షణను పొంది రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ సేనలను బర్మాలో ఎదుర్కొంది. 1944లో అయన లెఫ్ట్‌నెంట్ కల్నల్‌గా పదోన్నతి పొంది బర్మాలో 8వ, 19వ హైదరాబాద్ రెజిమెంట్ లకు కమాండింగ్ ఆఫీసర్‌గా పనిచేశారు.

భారత సైన్యం నుండి పదవీ విరమణ తరువాత ఐక్యరాజ్య సమితి ఆయన సేవలను మరోసారి ఉపయోగించ తలపెట్టి, సైప్రస్‌లో ఐక్యరాజ్య సమితి సేన లకు కమాండర్‌గా జూలై 1964లో నియమించింది. ఆ పదవిలో ఉన్న సమయం లోనే 1965, డిసెం బరు 17న మరణించారు. ఆయన పార్థివ దేహాన్ని అంత్యక్రియల కోసం బెంగళూరుకు తరలించారు. అయన స్మృత్యర్థం బెంగళూరు, పూనే, సైప్రస్‌లోని లార్నకా నగరాలలో కొన్ని వీధులకు జనరల్ తిమ్మయ్య రోడ్ అని నామకరణం చేశారు. 1966లో రిపబ్లిక్ ఆఫ్ సైప్రస్ ఇతని స్మారక తపాలా బిళ్ళను విడుదల చేసి గౌరవించింది.

రాష్ట్ర ప్రజలందరికీ భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ ఉగాది శుభాకాంక్షలు

మహేశ్వరం, మార్చి 29 (నినాదం న్యూస్): తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం నూతన నామ సంవత్సరం సందర్భంగా శ్రీ భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. చైర్మన్ మాట్లాడుతూ... ఆకులు రాల్చిన ప్రకృతి కొత్త చిగురులతో వసంతాన్ని మోసుకొస్తూ, నూతనోత్తేజాన్ని సంతరించుకుంటూ అహ్లాదకరమైన కొత్త జీవితానికి ఉగాది ఆహ్వానం పలుకుతుందని చైర్మన్ తెలిపారు. ఉగాది విశిష్టత, చరిత్ర.. చైత్ర మాసం శుక్లపక్షం పాడ్యమి రోజున ఆ విధాత ఈ జగత్తును సృష్టించాడని నమ్ము తారు. సోమకుడు వేదాలను తస్కరించిన కారణంగా మత్సావతారం ధరిం చిన విష్ణువు అతడిని సంహరించి వాటిని తిరిగి బ్రహ్మదేవుడికి అప్పగించిన సందర్భంగా 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందని పురాణప్రతీతి. చైత్ర శుద్ధ పాడ్యమి రోజున సూర్యోదయ వేళలో బ్రహ్మ దేవుడు సృష్టిని సృష్టించాడని అంటారు. అంటే కాలగణాన్ని గ్రహ, నక్షత్ర, రుతు, మాస వర్ష, వర్షాది

.కులను బ్రహ్మదేవుడు ఆ రోజు వర్తింపజేస్తాడని నమ్మకం. అంతేకాకుండా వసంత రుతువు కూడా ఈ రోజు నుంచే ప్రారంభమవుతుంది. చరిత్రలో ఈ రొఅందుకే నూతన జీవితానికి నాందిగా ఉగాది పండుగను జరుపుకుంటారు. శాలివాహనుడు పట్టాభిషక్తుడైన ఈ రోజు ప్రాశస్త్యంలోకి వచ్చిందని మరో గాథ ఉంది, 'ఉగాది', 'యుగా ది' అనే రెండు పదాలు వాడు కలో ఉన్నాయి. 'ఉగ' అంటే నక్షత్ర గమనం. నక్షత్ర గమ నానికి ఆది ఉగాది అంటే సృష్టి ఆరంభమైన దినమే ఉగాది. యుగం అనగా 'ద్వయం: లేదా 'జం ట' అని అర్థం. ఉత్తర యణ, దక్షిణాయణ ద్వయ సంయుతం యుగం కాగా.. ఆ యుగానికి ఆది యుగాదిగా మారింది. ఉగాది శబ్దానికి ప్రతిరూపంగా ఉగాదిగా రూపొందింది. అప్పుడప్పుడే చిగురించే వేప పుతాను మామిడి కతాను చేతికందే చింతపండులాంటి ప్రకృతి ఫలాలను తీపి వగరు చేదు రుచుల పచ్చడి సేవించి పండుగను జరుపుకుని సందేశాన్నిస్తున్నదని భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ అన్నారు. మనిషి జీవితంలో కష్ట సుఖాలు మంచి చెడుల వంటిజీవిత సారాన్ని తాత్వికంగా గుర్తుచేసుకునే గొప్ప సజీవ సంప్రదాయనికి చిహ్నంగా ఉగాది పచ్చడిని సేవిస్తారని శ్రీ భగవాన్ ఫౌండేషన్ చౌహాన్ తెలిపారు.

పాడుతా తీయగా కార్యక్రమంలో న్యూజనరేషన్ విద్యార్థులు

కొడంగల్ , మార్చి 28(నినాదం న్యూస్): కొడంగల్ పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన బాలాజీ ఆడుతా పాడుతా తీయగా కార్యక్రమంలో న్యూ జనరేషన్ స్కూల్ బాపల్లి తాండ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. చక్కటి వేషాధారణతో నృత్యాలు చేస్తూ అలరించారు. ఈసందర్భంగా విద్యార్థులను ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు.పాఠశాల కరస్పాండెంట్ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ దేవుని సన్నిధానంలో సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొనే అవకాశం తమ పాఠశాల విద్యార్థులకు ఇవ్వడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. తమ సంస్థలో చదువుతున్న ఎంతోమంది విద్యార్థులకు మంచి భవిష్యత్తుని ఇవ్వడానికి ఆ భగవంతుని ఆశీస్సులు కోరుకుంటూ, సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వంజరీ సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి29,(నినాదం న్యూస్): వంజరి సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగా కలిసి పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తెలంగాణ వంజరి సంఘం రాష్ట్ర కార్యవర్గం ఉప్పల్ బాగాయత్ లోవంజరి కుల ఆత్మగౌరవ భవనం నిర్మానానికి నిధులు కేటాయించాలని బండారి లక్ష్మారెడ్డి గారిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు నరేష్ ప్రధాన కార్యదర్శి వెంకటేశం, కోశాధికారి అమరేందర్ సలహాదారులు ముత్తయ్య, సురేందర్ ఆంజనేయులు ప్రచార కార్యదర్శి ప్రవీణ్ నాయకులు జై నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని కాలనీలలో మౌలిక వసతులకు కృషి

కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

అల్వాల్, మార్చి 29(నినాదం న్యూస్): అల్వాల్ డివిజన్ ఎం ఈ ఎస్ కాలనీలో అధికారులతో పర్యటించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి. డ్రైనేజీ వ్యవస్థ అవుట్లెట్ లేక ఇబ్బందిగా ఉందని ,అంతర్గత రోడ్లు చిందరవందరగా తయారయ్యాయని, పార్కులో ఇండోర్ షటిల్ కోర్టు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కార్పొరేటర్ శాంత శ్రీనివాస్ రెడ్డికి తెలిపారు.మౌలిక వసతులు కల్పించుటముఖ్య ఉద్దేశం అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు జలమండలి మేనేజర్ కృష్ణమాచారి, ,శేఖర్ , ఏఈ వరుణ్ , కాలనీ ప్రెసిడెంట్ మధుకర్ , వైస్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి , శివ ప్రసాద్, గుప్తా, శివ ప్రసాద్, నారాయణ,హరీష్ స్థానిక నాయకులు యాదగిరి గౌడ్, సాజిద్ ,భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ తోఫా, చీరల పంపిణీ

జిన్నారం/ పటాన్ చెరు మార్చి 29 (నినాదం న్యూస్): పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని, ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా మరియు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పటాన్‌చెరు లయన్స్ క్లబ్ ఫౌండర్ జైపాల్ ముదిరాజ్ పాల్గొని, ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ.. రంజాన్ అనేది త్యాగం, భక్తి, సహనానికి ప్రతీక. ఈ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు మా వంతు సహాయం అందించేందుకు గత ఎనిమిది సంవత్సరాలుగా నిర్వహిస్తున్నాము అని పృథ్వీరాజ్ తెలిపారు. ఎండిఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ ప్రజల సేవలో ఉంటుంది అని తెలిపారు. అదేవిధంగా మీ మద్దతుతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను అని పేర్కొన్నారు. ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు. ఈ పవిత్ర మాసం మీకు శాంతి, ఆనందం, ఆరోగ్యాన్ని అందించాలి అని ఆయన కోరారు.

రాంపూర్ హైస్కూల్లో ఉగాది "బాలకవుల సమ్మేళనం"

మెదక్ జిల్లా నిజాంపేట మండలము, మార్చి 29 (నినాదం న్యూస్): మండల పరిధిలోని రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీ విశ్వావసు తెలుగు ఉగాది నామ సంవత్సర ముందస్తు వేడుకలు ఘనంగా జరిగాయి. తెలుగు భాషోపాధ్యాయులు యాడవరం చంద్రకాంత్ గౌడ్ గారి ఆధ్వర్యంలో "బాలకవుల సమ్మేళనం" నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల చక్కటి కవితాగానం అందరినీ ఆకట్టుకున్నాయి. విశ్వావసు తెలుగు నామ సంవత్సరంలో విద్యార్థులందరికీ మంచి చదువు ,జ్ఞానం అభివృద్ధి కావాలని పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పబ్బోజి ఈశ్వరయ్య ఆకాంక్షించారు. కవి సమ్మేళనంలో కవితాగానం చేసిన బాల కవులకు కథల పుస్తకాలను బహుమతులుగా ప్రదానం చేశారు. విద్యార్థులందరికీ షడ్రుచుల తో కూడిన ఉగాది పచ్చడిని అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్ ,కుమారస్వామి , షాదుల్లా పాల్గొన్నారు.

ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ వంచ శ్రీనివాసరెడ్డి

కరీంనగర్, మార్చి 29(నినాదం న్యూస్): తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయం లో కన్వీనర్ వంచ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మొదలు కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. తర్వాత స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి ఈరోజుతో 43 సంవత్సరాలు పూర్తి చేసుకునీ 44వ సంవత్సరం లోకి అడుగు పెట్టిన సందర్భంగా వారికి తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గం తరఫున జోహార్లు తెలియజేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం అనే ఆశయాలపై పురుడు పోసుకుంది. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు ప్రజల ఆత్మగౌరవం ఢిల్లీలో తాకట్టు పెట్టడం జరిగిందని అది చూసి చలించిపోయిన అన్న ఆత్మగౌరవం కోసం హైదరాబాద్ నడిబొడ్డున తెలుగుదేశం పార్టీనీ స్థాపించడం జరిగింది.

భారతదేశంలో సంక్షేమ రాజ్యానికి స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆద్యులు. సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళని నినదించి పేదలకు కూడు, గూడు, గుడ్డ అందించడమే రాజకీయ సిద్ధాంతమని వెలిగెత్తిచాడమే గాక ఆచరణలు చూపించడం జరిగిందన్నారు. 1995 సెప్టెంబర్ 1న చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి తెలుగుదేశం పార్టీ బలో పేతమై దిగ్విజయంగా ముందుకు సాగుతూనే ఉంది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పీఠాన్ని అవరోధించిన తర్వాత తనదైన శైలిలో పాలనా సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. జన్మభూమి, ప్రజల వద్దకు పాలన, శ్రమదానం లాంటి వినూతన కార్యక్రమాలు చేపట్టారు. పేదరికం లేని సమాజాన్ని సృష్టించాలనే లక్ష్యంగా సిబిఎన్ పాలన అందిస్తున్నారు. తొలి నుంచి స్వర్గీయ నందమూరి తారక రామారావు , నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం ప్రగతి సామ్యంలో భాగమైంది. అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలకు అనుగుణంగా పార్టీని నారా చంద్రబాబు నాయుడు , లోకేష్ నడిపిస్తున్నారు. నిజం 2020 వల్ల జరిగిన అభివృద్ధి హైదరాబాదులో కనిపిస్తుంది. విజన్ 2047 నాటికి భారతదేశాన్ని నెంబర్ వన్ స్థానంలో ఉంచాలనే ఆశయంతో చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కళ్యాడ ఆగయ్య, మాజీ నియోజకవర్గ ఇంచార్జ్, దామేర సత్యం, రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి, పర్లపల్లి రవీందర్ మాజీ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సందే బోయిన రాజేశం, ఎరవెల్లి రవీందర్, రొడ్డ శ్రీధర్, బోలుమల్ల సదానందం, రొడ్డ శ్రీనివాస్, నందాల శివ, లొంక భాస్కర్, ఎర్రవెల్లి వినీత్, కోమ్మెర నరేందర్ రెడ్డి, ఆకుల కాంతయ్య, మేకల రాజమల్లు, నరేందర్ దత్తు, కల్లేపల్లి అబ్రహం, బోడిగేమల్లేశం.తదితర నాయకులు పాల్గొనీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

దివ్యాంగులకు పరికరాలు అందజేత

ధర్మారం మార్చి 29 (నినాదం న్యూస్): మండల విద్యావనరులకేంద్రంలొ అలీంకో మరియు సమగ్ర శిక్షా వారి సహకారంతో మండలంలోని వివిధ రకాల వైకల్యం కలిగిన దివ్యాంగ పిల్లలకు మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ చేతులమీదుగా ఉపకరణములు పంపిణీ చే సారు.ఎర్ర కృష్ణగ్న నాయకంపల్లి –హియరింగ్ ఎయిడ్ పిట్టల కీర్తన,పెర్కపల్లి మైనేని స్వాతి నాయకంపల్లి క్యాలిపర్స్, మార్కరక్షిత రామయ్యపల్లి, బ్రెయిలీ కిట్ అందించడంజరింగింది. ఈకార్యక్రమములో మండల విలీన విద్యా ఉపాధ్యాయులు బి.దుర్గ ప్రసాద్ మరియు దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జిల్లా బ్రాస్ బ్రాండ్ మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

సుల్తానాబాద్, మార్చి 29(నినాదం న్యూస్): జిల్లా బ్రాస్ బ్రాండ్ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో 2 వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలనే వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. శనివారం సు ల్తానా బాద్ మండల కేం ద్రంలోని పూసాల రోడ్లో గల బ్రాస్ బ్యాండ్ కార్యాలయం ముందు తేదీ 8. 4.2025 రోజున సాయిరాం గార్డెన్లో నిర్వహిస్తున్న 2వ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాస్ బ్రాండ్ వర్కర్స్ యూనియన్ మహాసభలు విజయ వంతం చేయం డి అనే పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి హాజరై, ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాస్ బ్రాండ్ మండల అధ్యక్షు డు బూరుగు శ్రీకాంత్, కోశాధికారి చర్లపల్లి గోపాల్, అజ్జు, జహంగీర్, జిల్లా ఉపాధ్యక్షుడు కే లింగయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సీతారామ సేవా సంస్థ అధ్యక్షులుగా కేవీఎల్ఎన్ హరిబాబు

మంథని టౌన్ మార్చి 29 (నినాదం న్యూస్): మంథని పట్టణంలోనిశ్రీ సీతారామ సేవ సదన్ సంస్థ కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కేవీఎ ల్ఎన్ హరిబాబు, ఉపాధ్య క్షులుగా శ్రీనివాస్, కార్యదర్శిగా దుద్దిల్ల గణపతి, కోశాధికారిగా అంబరీష్ రావు, సంయుక్త కార్యదర్శిగా పల్లి ప్రహ్లాద్, కార్యవర్గ సభ్యులుగా సువర్ణ మహదేవ్, గట్టు ప్రదీప్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

బొల్లోనిపల్లిలో సిమెంట్ రోడ్ పనులు ప్రారంభం

భీమదేవరపల్లి మార్చి 29 (నినాదం న్యూస్): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని బొల్లోనిపల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు.బొల్లోనిపల్లి కాం గ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లి సుమన్ ఆధ్వర్యంలో సుమారు ఐదు లక్షల విలువచేసే సిమెంట్ రోడ్డు పనులు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులతో నిర్మించ నున్న ఈ పనులను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ గోనెల సంపత్,మాజీ ఉపసర్పంచ్ బొల్లి కనకయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోల్సాని గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తుగా ఉగాది సంబురాలు

మల్లాపూర్, మార్చి 29 (నినాదం న్యూస్): మల్లాపూర్ మండలంలోని కొత్త దాంరాజ్ పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలో శనివారం ముందస్తు ఉగాది సంబరాలను అత్యంత ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ఒకరికొకరు ఉగాది శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు జరుపుల సుధాకర్ మాట్లాడుతూ మనిషి జీవి తంలో ఏర్పడే బాధ, కష్టం, సంతోషం మొదలైన భావనల గుర్తుగా మనం ఉగాది పచ్చడిని స్వీకరిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని, ఈ తెలుగు నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని అందరికి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ, ప్రియాంక, కార్యదర్శి వంశీధర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిరుపేదల పాలిటి పెన్నిధి

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్, మార్చి 29 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని జిహెచ్ ఎంసి, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీ, కొంపల్లి మున్సిపా లిటీ ప్రాంతాలకు చెందిన సుమారు 139 మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారు లకు మంజూరైన 47 లక్షల రూపాయల వి లువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు లను ఆయా డివిజన్లకు చెందిన ప్రజా ప్రతి నిధులు, అధ్యక్షులు, నాయకుల చేతుల మీ దుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతీ ఒక్క నిరుపే దను అదుకుంటూ భరోసా కల్పించే నాయ కులు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే

కెపి.వివేకానంద్ అని అన్నారు. అనారోగ్య సమస్యతో ఆసుపత్రుల పాలై ఆర్థికంగా సమ స్యలు ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి సహాయ నిధి గొప్ప వరమని అన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మహమ్మద్ రషీద్ రఫీ, మంత్రి సత్యనారా యణ, సురేష్ రెడ్డి, కెఎం.గౌరిష్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూది మెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు మక్సుద్ అలీ, గుబ్బల లక్ష్మీనారాయణ, శేఖర్ రావు, గౌస్, బస్వరాజు, సంపత్ మాధవ రెడ్డి, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, కిషోర్ చారి, ప్రభాకర్ గుప్తా, మహమ్మద్, అజం, ఓంకార్ రెడ్డి, నదీమ్ రాయ్, బొంబాయి శ్రీను, ఈశ్వర్ గౌడ్, ప్రకాష్ లింగాయత్, తోకల నగేష్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, యేసు, విజయ్ హరీష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో ముందస్తు ఉగాది, వేడుకలు

ముఖ్యఅతిథిగా నారాయణ పాఠశాలల ఏజీఎం చైతన్య రావు

గోదావరిఖని మార్చి 29 (నినాదం న్యూస్): నారాయణ పాఠశాలల జిఎం గోపాల్ రెడ్డి డీజీఎం రమణారెడ్డి ఆదేశాలతో ఏజీఎం చైతన్య రావు ఆధ్వర్యంలో గోదావరి ఖని మార్కండేయ కాలనీ లోని నారాయణ పాఠశాలలో ఘనంగా ఉగాది, రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నారా యణ పాఠశాలల ఏజీఎం చైతన్య రావు మాట్లాడుతూ ఉగాది అంటే అందరికి గుర్తుకు వచ్చేది తెలుగు వారి పండుగ. తెలుగు సం వత్సరం ఈ రోజు నుంచే ప్రారంభమవు తుంది. కాబట్టి ఇది తెలుగు వారి పండుగ గుర్తింపు తెచ్చుకుంది. చైత్ర శుద్ధ పాడ్యమి నాడు వచ్చే ఈ పర్విదినానికి ఎంతో ప్రాము ఖ్యత ఉంది. ఈ నూతన సంవత్సరంలో రాశి ఫలాలు, గ్రహస్థితులు ఎలా ఉన్నాయో తెలుసు కొని గ్రహశాంతులు లాంటివి జరిపించుకొని సుఖంగా ఉండేందుకు పంచంగ శ్రవణాన్ని

చేస్తారు అని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ ఏ. రజిని మాట్లాడుతూ ఉగాది రోజు ముఖ్యమైన వంటకం ఉగాది పచ్చడి. షడ్రచుల సమ్మేళనం గా చేసే ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుంది. జీవితంలో అన్ని భావనలను చెప్పే భావం ఇందులో ఇమిడి ఉంది. పచ్చడి ఒక్కొక్క పదార్థం ఒక్కో భావానికి, అనుభవానికి ప్రతీక.

బెల్లం– తీపి– ఆనందానికి ప్రతీక

ఉప్పు– జీవితంలో ఉత్సాహం, రుచికి సంకేతం వేప పువ్వు– చేదు– బాధకలిగించే అనుభవాలు చింతపండు– పులుపు– నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులు

పచ్చి మామిడి ముక్కలు– వగరు – కొత్త సవాళ్లు కారం– సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం చైతన్య రావు తో పాటుగా ఈ ఛామ్స్ కోఆర్డినేటర్ శ్రావణి,పాఠశాల ప్రిన్సిపల్ ఏ. రజిని, అకాడమిక్ డీన్ ఆంజనేయులు, ఏవో శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ లు సౌభాగ్య, రమాదేవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మహాలక్ష్మి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కొడంగల్, మార్చి 29 (నినాదం న్యూస్): కొడంగల్ పట్టణంలో వెలసిన శ్రీమహాలక్ష్మి వేంకటేశ్వర స్వామిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం దర్శించుకున్నారు.స్వామి వారి ఆలయం లో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారిని దర్శించుకోడానికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ కి చేరుకున్న సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, నారాయణ పేట్ కలెక్టర్ సిక్త పట్నాయక్, జిల్లా ఎస్పీ లు హెలిప్యాడ్ దగ్గర పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు.అనంతరం శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి 45 వ వార్షిక బ్రమోత్సవా ల సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆలయానికి చేరుకున్న సందర్భంగా ఆలయ వేద పండితులు పూర్ణ కుంభం తో బాజా భజంత్రి లతో స్వాగతం పలికారు. 45 వ వార్షిక బ్రాహ్మత్సవ ము సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వామి వారికీ శేష వస్త్రాలు సమర్పించారు.. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు అందజేసి,వేద ఆశీర్వచనము చేశారు. ఆలయ అర్చకులు తిరుమల తిరుపతి స్వామి వారి శేష వస్త్రాలు ముఖ్య మంత్రి కి బహుకరించారు. బ్రమోత్స వాలలో నాలుగవ రోజు యాగ శాలలో ఉత్సవ మూర్తులను దర్శించుకున్నారు బ్రాహ్మణ లచే ఆశీర్వాదం పొందారు.ఈ కార్యక్రమంలో తాండూర్ శాసనసభ్యులు మనోహర్ రెడ్డి,పరిగి ఎమ్మెల్యే టి.రాంమోహన్ రెడ్డి, రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, దేవాదాయ శాఖ కమీషనర్ శ్రీధర్, ఆలయ ఇ ఒ రాజేందర్ రెడ్డి, వేద పండితులు పాల్గొన్నారు..

మల్లికార్జున స్వామిని దర్శించుకున్న భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్

మహేశ్వరం, మార్చి 29 (నినాదం న్యూస్) : భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ స్థానిక నాయకులు సభ్యులతో కలిసి శ్రీశైలం. మల్లికార్జున స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉం డాలని స్వామివారిని వేడుకున్నట్టుగా భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. లోక కల్యాణం కోసం నిర్వహించిన స్వామివారి పాలాభిషేకం ప్రత్యేక పూజలు రాష్ట్ర ప్రజలను కాపాడుతుందని తెలిపారు. ఆలయ అభివద్ధి భక్తుల సహకారంతో జరుగుతుందన్నారు. స్వామివారి ఆశీర్వాదంతో నిత్యంపూజ పునస్కారాలు జరుగుతునే ఉంటాయన్నారు. అనం తరం స్థానిక భక్తులు వారికి ఆహ్వానం పలుకుతూ వేదమం త్రోచ్చారణలతో పూలమాలలు వేసి శాలువతో సత్కరించారు. ప్రపంచ దేశాల తెలంగాణ రాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్, ప్రజలందరికీ ఉగాది, రంజాన్ పండుగ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన నాయకులు కేతావత్ శ్రీను నాయక్, భారత్ గోర్ బంజారా సేవ సమితి తెలంగాణ రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ సింగ్ స్థానికులు భక్తులు, పెద్దలు అభిమానులు ప్రధాన అర్చకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా బంజారా నాయకుడికి ఘన సన్మానం

మహేశ్వరం, మార్చి 29 (నినాదం న్యూస్): ఆల్ ఇండియా బంజారా అఖిల భారత్ సంగ్ అధ్యక్షులు పృద్వి సింగ్ కు మాజీ ఎంపీ మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధారావత్ రవీందర్ నాయక్, ఎంపీ బలరాం నాయక్, డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్, మాజీ ఎమ్మెల్యే బాపూ రావు రాథోడ్, మాజీ ఎంపీటీసీ జోజి, తమిళనాడు బంజారా నాయకులు రవి నాయక్‌తో భేటీ సందర్భంగా ఆయనకు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరిం చారు. శనివారం హైదరాబాద్ జిల్లా యాకుత్ పురా నియోజక వర్గం పరిధిలోని గోర్ బోలి భాషను 8వ షెడ్యూల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారాగా గుర్తించి భారత రాజ్యాంగం 8వ షెడ్యూల్లో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఉగాది రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దలు స్థానిక బంజారా నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చిందు కళాకారుల యక్షగాన ప్రదర్శనకు హాజరైన బలగం చిత్ర దర్శకుడు వేణు

సుల్తానాబాద్, మార్చి 29 (నినాదం న్యూస్): బలగం హిట్ చిత్రం తరువాత కొత్తగా తెరకెక్కిం చనున్న ఎల్లమ్మ చిత్రానికి గాను సుల్తానాబాద్ లో భక్త ప్రహ్లాద యక్షగాన ఆడియేషన్ ప్రదర్శన నిర్వ హించారు.స్థానిక శ్రీ వేణు గోపాలస్వామి ఆలయం ఆవరణలో నిర్వహించారు. పెద్దపల్లి జిల్లాకు చెం దిన పదిమంది చిందు కళాకారులు భక్త ప్రహ్లాద యక్షగానం ప్రదర్శనలో జరిపారు. ఈ ఆడియేషన్ కార్యక్రమానికి బలగం మూవీ డైరెక్టర్ వేణు హాజరై తిలకించారు. కళాకారుల బృందం ప్రతినిధి గడ్డం సంజీవ్, ఆలయ అర్చకులు శ్రావణ్ కుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు. వేణు రాకతో సు ల్తానాబాద్ పట్టణంలో సందడి ఏర్పడింది.ఈ సం దర్భంగా ఆయనతో ఫోటోలు దిగేందుకు,ఆటో గ్రాఫులు తీసుకునేందుకు పలువురు పోటీ పడ్డా రు.రోజురోజుకు తగ్గిపోతున్న మానవ సంబంధా లను పెంపొందించే విధంగా హిట్ చిత్రాన్ని అం దించిన బలగం మూవీ డైరెక్టర్ వేణును ఈ సంద ర్భంగా పలువురు స్థానిక జర్నలిస్టులు అభినందిం చారు.

మున్సిపల్ తైబజార్ వేలం పాట వాయిదా

మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్

సుల్తానాబాద్, మార్చి 29 (నినాదం న్యూస్): సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని తై బజార్ వేలం పాట వాయిదా పడినట్లు కమిషనర్ మహ్మ ద్ నియాజ్ తెలిపారు. శనివారం మున్సిపల్ కా ర్యాలయంలో 2025-26 సంవత్సరమునకు గా ను తైబజార్ కు ప్రభుత్వ ధర10 లక్షల రూపాయ లు నిర్ణయించగా, 27వ తేదిన వేలంలో పాల్గొ న్న డిపాజిట్ దారులు 3 లక్షల 25వేలరూపాయల వే లం పాడారు.తిరిగి శనివారం వేలంపాడగా డిపా జిట్ దారులు 04 లక్షలు పాట పాడగా తైబజార్ వేలం పాటను వాయిదా వేసినట్లు కమీషనర్ తె లిపారు. తిరిగి ప్రభుత్వం నిర్వహించిన రేటు వ చ్చినప్పుడే వేలంపాట నిర్వహిస్తామన్నారు.ఆసక్తి గలవారు 01 లక్ష రూపాయలు డిపాజిట్ చెల్లించి మరల నిర్వహించే వేలం పాటలో పాల్గొనుటకు అవకాశం కలదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ అలిమొద్దిన్, మున్సిపల్ సిబ్బంది, డిపా జిట్ దారులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న సీఐలు

చెన్నూర్ మార్స్ 29 (నినాదం న్యూస్): పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం శనివారం చెన్నూర్ పట్టణంలోని జామా మసీద్ లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న చెన్నూర్ రూరల్ సీఐ డి సుధాకర్ పట్టణ సీఐ దేవేందర్ రావు పాల్గొన్నారు.సామూహిక ఇఫ్తార్ ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అని పేర్కొన్నారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని వారు ఆకాంక్షించారు అనంతరం ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఇఫ్తార్ విందుకు వచ్చిన సిఐలకు శాలువాతో సత్కరించిన రైజింగ్ సన్ స్కూల్ కరస్పాండెంట్ ఖాజా ఖుర్రుద్దీన్ సిఐలకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మసీదు గురువులు తదితరులు పాల్గొన్నారు..

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతకు సన్మానం

- ఘనంగా సత్కరించిన బిజెపి నాయకులు

చేవెళ్ల మార్చి 29 (నినాదం న్యూస్): కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చేవెళ్ల సబ్ రిజిస్టర్ డాక్టర్ వెంకటరమణను బిజెపి నాయకులు ఘనంగా సత్కరించారు. డాక్టర్ రమణ 2014లో కేంద్ర సాహిత్య అకాడమీలో రచించిన "ఆనందం" కథల సంపుటి నుండి మొదటి కథను మహారాష్ట్రలోని సోలాపూర్ యూనివర్సిటీలో బిఏ డిగ్రీ పాఠ్యాంశంగా ఎంపిక చేసిన నేపథ్యంలో డాక్టర్ వెంకటరమణ కు శుభాకాంక్షలు ప్రశంసలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా శనివారం బిజెపి మండల అధ్యక్షుడు అత్తేల్లి అనంతరెడ్డి డాక్టర్ వైభవ్ రెడ్డి అభిలాష్ బాబు లు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

గిరిజన తండాల అభివృద్ధి సుంకిరెడ్డితోనే సాధ్యం

మహేశ్వరం, మార్చి 29(నాదం న్యూస్): గిరిజన తండాల అభివృద్ధి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ అండ్ టాస్క్ సి ఓ ఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి తోనే సాధ్యమని మాజీ సర్పంచ్ హంసి రామ్ లాల్ నా యక్ అన్నారు. శనివారం ఆయనకు ప్రత్యేక ఉగాది శుభాకాంక్షలు తెలి పారు. అత్యంత వైభవంగా శ్రీ తుల్జా భవాని అమ్మవారి ఆలయంలో ఏర్పా టుచేసిన ప్రత్యేక పూజలు హాజరై ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం కాట్రగాని తండా అమ్మవారు భక్తులు పెద్దలు అభిమానులు ఆయనకు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ.. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించాలి అన్నారు.

అమ్మవారి ఆశీర్వాదంతో అమ్మవారి ఆశీర్వాదంతో పాడిపంటల సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హంసి రాంలాల్ నాయక్, నరసింహ,దేవు,రాములు,అమర్ సింగ్,రవీంద్ర,యువజన నాయకులు పవన్,హరి,రాజు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నాగిళ్ళ శివ తదితరులు పాల్గొన్నారు.

ఎండాకాలం నీటి సమస్య ఉండకుండా చూసుకోవాలి

- అపర భగీరథుడు కేసీఆర్
- మిషన్ భగీరథతో ఇంటింటికి స్వచ్ఛమైన నీరు
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, మార్చి 29 (నినాదం న్యూస్) : ఎండలు తీవ్రతరం అవుతున్నాయని నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలలోని 60 వార్డులకు, 107 గ్రామాలకు ఎలాంటి నీటి సమస్య రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులు తీసుకోవాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటుచేసిన మిషన్ భగీరథ అధికారుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం మొదలుపెట్టిందే నీళ్లు, నిధులు, నియామకాల కోసమని, తెలంగాణ ఏర్పాటు తర్వాత ప్రజలు కు ఎలాంటి నీటి సమస్య ఉండకూడదని ఒకవైపు కాలేశ్వరం లాంటి మహత్తరమైన ప్రాజెక్టు కట్టి మరోవైపు మిషన్ కాకతీయతో తెలంగాణ రైతులకు నీళ్లు అందించిన ఘనత కెసిఆర్ దేనని, అలాగే తాగునీటి సమస్యను పూర్తిస్థాయిలో నిర్మించాలని మిషన్ భగీరథతో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీళ్లు అందించి ప్రజల దాహార్తిని తీర్చిన మహనీయుడని అన్నారు. 60 ఏళ్ల పాలనలో నీళ్ల కోసం గోసపడ్డ తెలంగాణ ప్రజలకు కాలేశ్వరం కట్టి దేశంలోనే అత్యధిక వరి పండించే రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దారని అన్నారు. తెలంగాణ మొత్తాన్ని సస్యశ్యామలం చేసి రైతును రాజు చేసిన ఘనత కూడా కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏనాడు ప్రజలకు నీటి సమస్య రాలేదని, ఇప్పుడు కూడా అలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని అన్నారు. నియోజకవర్గంలో ఏయే ప్రాంతాలలో నీటి సమస్య ఎక్కువ ఉందో ఆ ప్రాంతాలను గుర్తించి వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నీటి ఎద్దడి ఉండే ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి మరి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ప్రతిరోజు నీటి సమస్యపై అధికారులు ఆరా తీస్తూ నీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటిని అందించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ డీలు బాలరాజు, శ్రీనివాస్ తో పాటు ఏ.ఈ పాల్గొన్నారు.

మార్కెట్ అభివృద్ధి కై నిధులు మంజూరు చేయండి

- మంత్రి పొన్నంను కలిసిన ఏఎంసీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం

జమ్మికుంట, మార్చి 29 (నినాదం న్యూస్) : జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలిసి వినతి పత్రం సమర్పించిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం. శనివారం హుస్నాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన చైర్మన్ దంపతులు మార్కెట్ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహాయ సహకారంతో నిధులు మంజూరు కోసం కృషి చేస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. రాబోయే రోజుల్లో రైతులకు మరిన్ని మెరుగైన సేవలు అందిస్తామని రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి మద్దతు ధరను అందిస్తూ ముందుకు కొనసాగుతామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఏసీబీకి చిక్కిన వ్యవసాయ
మార్కెట్ సెక్రటరీ పురుషోత్తం

కరీంనగర్, మార్చి 29(నినాదం న్యూస్) : కరీంనగర్ లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న వ్యవసాయ మార్కెట్ సెక్షన్ గ్రేట్ సెక్రటరీ పురుషోత్తం ఔట్సోర్సింగ్ ఎంప్లాయ్ శ్రీనివాస్ రెడ్డి 60000 లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ పురుషోత్తం శ్రీనివాస్ రెడ్డి,పండ్ల వ్యాపారాల లైసెన్స్ రెన్యూవల్ కోసము డబ్బులు అడిగారంటూ ఏసీబీకి ఫిర్యాదు చేసిన పండ్ల వ్యాపారస్తుడు సమాచార నిమిత్తము పురుషోత్తం శ్రీనివాస్ రెడ్డిలను రెడ్ అండ్ గా పట్టుకున్న కరీంనగర్ ఏసీబీ అధికారి వివి రమణమూర్తి ఏసీబీ డిఎస్పి తదితరులు ఉన్నారు.

31వ డివిజన్లో ఇంటింటికి
కాషాయ ధ్వజం పంపిణీ

కరీంనగర్ మార్చి 29(నినాదం న్యూస్) : కరీంనగర్ పట్టణం 31 డివిజన్ పరిధిలోని లక్మినగర్ నివాసి దేవసాని సరస్వతి సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వస్తిశ్రీ విశ్వవసు తెలుగు నూతన సంవత్సరం ఉగాది సందర్భంగా ప్రతి ఇంటికి కాషాయ ధ్వజం పంపిణీ చేశారు.ఇట్టి కార్యక్రమంలో కరుణాకర్, రాజేష్, శంకర్, రామారావు, పాపన్న, పవన్ ,బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నాంపల్లి శ్రీనివాస్,ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడిచెర్ల రాజు,ఈస్ట్ జోన్ అధ్యక్షులు అవదుర్తి శ్రీనివాస్, సెంట్రల్ జోన్ కన్వీనర్ తణుకు సాయికృష్ణ, మాసం గణేష్, పసుపులేటి శివానందం, గర్దాస్ సతీష్, వంగ సంపత్ పటేల్, వంశీ. శశికాంత్ రాకేష్ సంతోష్ తిరుపతి, తదితరులుపాల్గొన్నారు.

4వ తరగతి ఉద్యోగుల సంఘం
అధ్యక్షునిగా గాండ్ల రమేష్ పటేల్

కరీంనగర్, మార్చి 29(నినాదం న్యూస్) : పెద్దపెల్లి జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గాండ్ల రమేష్ పటేల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా తోటి ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు వచ్చిన ముం దుండి ఆ సమస్యలకు పరిష్కారం దొరికేవరకు నాతోటి ఉద్యోగుల అం దరము కలిసి ఉన్నతా ధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం దొరికే వరకు ఉద్యమిస్తాం అని అన్నాడు దీనికి సహకరించిన తోటి ఉద్యోగులకు, పెద్దలకు నా యొక్క ధన్యవాదాలు అని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాల్లో ముందస్తు ఉగాది, రంజాన్ సంబురాలు

జమ్మికుంట, మార్చి 29 (నినాదం న్యూస్) : కుల, మతాలకు అతీతంగా మానవులందరు కలిసిమెలిసి సోదర భావంతో జీవించినప్పుడే శాంతియుత సమాజము రూపొందుతుందని ఈ లక్షణాలను విద్యార్థి దశ నుండే ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జెరినా అంజూమ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ సంవత్సరం ఉగాది, రంజాన్ కలిసి రావడం హిందూ ముస్లింల ఐక్యతకు సూచిక అని ఉగాది రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఉపాధ్యాయులు సందేశమిచ్చినారు. విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి పాఠశాలను, మామిడి తోరణాలతో అలంకరించగా ఉపాధ్యాయులు పిండివంటలైన బక్ష్యాలు, ఉగాది పచ్చడి, సేమియాలు తయారు చేశారు. ఉగాది పండుగలో ప్రధానమైనది ఉగాది పచ్చడి, ఇది తీపి, పులుపు, కారం, ఉప్పు, చేదు, వగరు అనే ఆరు రకాల రుచులతో తయారు చేస్తారని. షడ్రుచుల సమ్మేళనమే జీవితమని,బెల్లం– తీపి– ఆనందానికి ప్రతీకని, ఉప్పు– జీవితంలో ఉత్సాహాన్ని నింపుతుందని, అది రుచికి సంకేతమని.వేప పువ్వు– చేదు– బాధకలిగించే అనుభవాలని,చింతపండు– పులుపు– నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులని,పచ్చి మామిడి ముక్కలు– వగరు – కొత్త సవాళ్లని,కారం– సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులని తెలుగు ఉపాధ్యాయులు శ్రీ మర్రి అవినాష్ వివరించగ రంజాన్ ప్రత్యేకతను రమేష్ గారు వివరించారు. ఈ కార్యాక్రమములో ఉపాధ్యాయులు రాజేందర్, ఐలయ్య,స్వామి, సంతోష్, స్రవంతి,రేణుక, మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.నమూనా పంచాంగ శ్రవణాన్ని విని విద్యార్థునీ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

- కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీ.రమేష్

జమ్మికుంట, మార్చి 29 (నినాదం న్యూస్) : జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెలరోజుల పాటు విద్యార్థులకు అందించే ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ బీ రమేష్ అన్నారు. కళాశాలలో శనివారం ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమ గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులకు తేది ఏప్రిల్ 7 నుంచి తరగతులను ప్రారంబిస్తామన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు తమ రెండు పాస్ ఫోటోలు, ఇంటర్ హాల్ టిక్కెట్ జిరాక్స్ కాఫీలను ధరఖాస్తు ఫాంకు జతచేసి కళాశాలలోని కార్యాలయంలో సమర్పించాలన్నారు. విద్యార్థులకు ఎంఎస్ వర్డ్, ఎక్సెల్, పవర్ పాయింట్ వంటి తదితర అంశాలపై భోదన చేయడం జరుగుతుందని తెలిపారు. మిగతా వివరాలకు కంప్యూటర్ విభాగం ఇంచార్జీ వి.కిరణ్ కుమార్ 8985658097, డా. రవిప్రకాష్ రావు 9110574314, ఎస్.రమేష్ 9390223707 లను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ – ప్రిన్సిపాల్ ఓదెలు కుమార్ , డా. రాజేంద్రం, డా. గణేష్ , డా. రవి, డా. సుష్మా, రవిందర్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

డా.రజనీ ప్రియదర్శినికి అత్యుత్తమ వైద్య సేవా పురస్కారం

కరీంనగర్, మార్చి 29(నినాదం న్యూస్) : పార్లమెంట్ సభ్యులు రఘు నందన్ రావు చేతులమీదుగా హైదరాబాద్ లోని టి హబ్ లో ప్రధానం. ఇన్ఫర్టిలిటీ వైద్య విభాగంలో అత్యుత్తమ సేవలు అందిస్తున్నందుకు గాను రాధే గ్రూప్ వారి డాక్టర్స్ ఎక్సెలెన్స్ అవార్డ్ 2025 ను హైదరాబాద్ గచ్చిబౌలి లోనీ టి హబ్ లో మెడక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు చేతులమీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా డా.రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ,ఈ అవార్డు రావడం చాల సంతోషంగా ఉందని, నేడు సమాజంలో పిల్లలు పుట్టకపోవడం అనేది అతి ముఖ్యమైన సమస్యగా మారిందని, ప్రతి సంవత్సరం పది మంది దంపతులకు రజనీ ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా ఉచిత ఇన్ఫెర్టిలిటీ వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని అన్నారు ఇలాంటి అవార్డ్స్ అందుకోవడం ద్వారా తన బాధ్యత ఇంకా పెరిగిందని రాబోయే రోజుల్లో తెలంగాణా వైద్య సమాజానికి ఉపయోగపడే విధంగా చేపట్టే ప్రతి కార్యక్రమానికి తన వంతు సహకారం అందిస్తానని ఆమె తెలిపారు. ఈ అవార్డు సాధించిన సందర్భంగా ఐ ఎం ఎ కరీంనగర్ శాఖ అధ్యక్షుడు డా. ఎనమల్ల నరేష్ కుమార్, కార్యదర్శి నవీన్ కుమార్ , కోశాధికారి విజయ్ కుమార్ , తెలంగాణా మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.రాజ్ కుమార్ రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ ప్రో.డా బంగారి స్వామి గారు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతి కార్యకర్తకు అండగా బీఆర్ఎస్

- కార్యకర్తల సంక్షేమమే బిఆర్ఎస్ లక్ష్యం
- మృతి చెందిన కార్యకర్తల కుటుంబానికి భీమా చెక్కు అందించిన ఎమ్మెల్యే

జమ్మికుంట, మార్చి 29 (నినాదం న్యూస్) : టిఆర్ఎస్ కార్యకర్తలను పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలుస్తుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మృతి చెందిన టిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబానికి ఆయన పార్టీ అందించిన ప్రమాద బీమా చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి కార్యకర్తకు నాయకుడికి అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని పార్టీ కోసం కష్టపడ్డా ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలకు సుమారు నాలుగు లక్షల విలువచేసే ప్రమాద భీమా చెక్కులను ఆయన అందజేశారు. భవిష్యత్తులో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఏ కష్టం వచ్చినా అన్న అని పిలిస్తే నేను వస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండా శ్రీనివాస్ జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్ జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు హుజురాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

జమ్మికుంట, మార్చి 29 (నినాదం న్యూస్) : జమ్మికుంట పట్టణంలోని సువర్ణ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులు అతి పవిత్రమైన పండుగగా భావించే రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పవిత్ర ఉపవాస దీక్షలు చేయడం ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయం. దీనిలో భాగంగా ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తాసిల్దార్ రమేష్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు పొన్నగంటి సంపత్, మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులందరూ ఎంతో నిష్ఠతో ఉపవాస దీక్షలు చేస్తున్నారని వారు కోరిన కోరికలు నెరవేరాలని కోరుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇఫ్తార్ విందును ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లతోపాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డీసీసీలో జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ సన్నాహక సమావేశం

కరీంనగర్, మార్చి 29(నినాదం న్యూస్) :
కరీంనగర్ డిసిసి కార్యాలయం ఇందిరా గార్డెన్స్ లో జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమ ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో భాగంగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో గ్రంధాలయ చైర్మన్ సత్తు మల్లేశం, సుడా చైర్మన్ కొమటి రెడ్డి నరేందర్ రెడ్డి, రుద్ర సంతోష్ తో కలిసి పాల్గొన్న కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురామల్ల శ్రీనివాస్ ఇట్టి కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు ఆరెపల్లి మోహన్, వైద్యుల అంజన్ కుమార్, కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు కాంరెడ్డి రాంరెడ్డి, కొత్తపల్లి మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, వివిధ గ్రామాల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, 32డివిజన్ మాజీ కార్పొరేటర్ కోడూరి రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విశ్వావసు నామ సంవత్సర
పంచాంగ ఆవిష్కరణ



జమ్మికుంట, మార్చి 29 (నినాదం న్యూస్) : జమ్మికుంట పట్టణంలోని శ్రీ సంతోషిమాత దేవాలయం మండపంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి విచ్చేసినటువంటి బ్రాహ్మణ పురోహితుల సమక్షంలో నూతన సంవత్సర పంచాంగం ఆవిష్కరణ జరిగినది. ఈ సందర్భంగా విప్ర ఫౌండేషన్ చైర్మన్ వల్లూర్ పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ తెలుగు సంస్కృతి సంప్రదాయాలు ఆచార వ్యవహారాలు నేటి ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని దీనివల్లనే ప్రపంచంలో సనాతన ధర్మం పట్ల మక్కువ పెరుగుతుందని, ఇదే సనాతన ధర్మ గొప్పతనం అని తెలిపారు. ఈ సందర్భంగా పంచాంగాన్ని అందించిన సిద్ధాంతి డాక్టర్ అవసరాల ప్రసాద్ శర్మ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలబాక ప్రసాద్ శర్మ, రేవూరి రామ్ రతన్, తెల్లావజ్జల ప్రదీప్ శర్మ, భైరవభట్ల నరేంద్ర శర్మ, దుర్గా శర్మ, కురవి మురళి శర్మ పాల్గొన్నారు.

పారమిత స్కూల్లో ఘనంగా
ఉగాది, రంజాన్ వేడుకలు

కరీంనగర్, మార్చి 29(నినాదం న్యూస్) : స్థానిక మంకమ్మ తోటలోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో ముందస్తు ఉగాది రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమాన్ని పారమిత పాఠశాలల డైరెక్టర్ ప్రసూన ప్రసాదరావు కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రకంలో చిన్నారులు ఉగాది ప్రాధాన్యతను తెలియజేసే క్రమంలో షడ్రుచులతో కూడిన పచ్చడిని స్వయంగా తయారు చేసి అందరికి ఆ పంచి ఆ పచ్చ డి యొక్క గొప్పతనాన్ని వివరించిన వైనం అందరిని ఆకట్టుకుంది . కార్యక్రమంలో భాగంగా ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ స్నేహ భావానికి ప్రతీకగా నిర్వహించారు. ఇందులో భాగంగా చిన్నారులు కురాన్ యొక్క ప్రత్యేకతను చాలా చక్కగా వివరించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పారమిత పాఠశాలల అధినేత డా:ఇనుగంటి ప్రసాదరావు స్నేహితులకు పట్టణ ప్రజలకు, తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు విశ్వావసునామ సంవత్సర శుభాకాంక్షలు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, వినోదరావు, ప్రధానోపాధ్యాయులు కవిత ప్రసాద్, బాలాజీ, ప్రశాంత్ సమన్వయ కర్తలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు మార్గదర్శకం

వెల్గటూర్, మార్చి29(నినాదం న్యూస్): మండలం లోని పాశి గామ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమము లో ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్ కుమార్ మాట్లాడుతూ... జీవితం కూడా ఉగాది పచ్చడి లాగా షడ్రుచుల సమ్మేళనం అని,అనేక రకాల కష్ట సుఖాల సమ్మిళతం అన్నారు.విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పేర్కొన్నారు.విద్యార్థులకు ఉగాది పచ్చడి, బూరెలు,స్వీట్స్ అందించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్, శ్రీనివాస్,రజిత,గ్రామస్తులు బొప్పు తిరుపతి,బార్పటి జనార్ధన్,గోపతీ నరేష్,నలిమెల సురేష్,శ్రీధర్,విద్యార్థుల తల్లిదండ్రులు మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు రామాక్క పాల్గొన్నారు.

పూర్వ విద్యార్తర్థుల ఆత్మీయ సన్మాన మహోత్సవం

కరీంనగర్, మార్చి 29(నినాదం న్యూస్): కరీంనగర్ పట్టణంలో ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో శనివారం రోజున పదవి విరమణ సన్మాన సభలో, పాల్గొన్న పదవ తరగతి 1993–1994 బ్యాచ్ తరపున హర్థిక శుభాకాంక్షలు .అదేవిధంగా విద్యా శాఖలో 33 సంవత్సరాలు బాధ్యతగా నిర్వహించి ఎంతోమంది విద్యార్థులను భావిత భారత పౌరులుగా,తీర్చిదిద్దిన శ్రీమతి జ్యోతిలక్ష్మి మేడం కు అభినందనలతో పూర్వ విద్యార్థులు పాల్గొని ఘనంగా వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఇందులో భాగంగా, ఆనంద్ రాజ్ ,సతీష్, రాజకుమార్, నాగరాజు,నదీముద్దీన్, నవీన్ రాజ్, శంకర్, సురేష్, రమేష్, మాధవి ,సరిత, సునీత, శ్రీ చరణ, స్నేహాలత, ఉదయచంద్రిక ,తదితరులు పాల్గొన్నారు.

ఆశల పొది.. ఆకాంక్షల విడిది

వసంత గమన శుభవేళ.. పచ్చగా కళకళలాడే ప్రకృతి పరంగా.. ఉత్తరాభాద్ర నక్షత్ర ప్రవేశంతో... చైత్ర శుద్ధ పాడ్యమి ఆదివారం ఉగాది పండుగ కాలగమనం ఆరంభమవుతుంది. ప్రమాదాలు, ప్రమోదాలు కలబోతగా గడిచిపోయిన తెలుగు సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ.. రాబోయే ఏడాదిలో తమ జీవితాల్లో నవ్య కాంతుల్ని ఇస్తుందనే ఆశతో.. మరో వసంతానికి స్వాగతించడం ఉగాది తెలుగునాట కాలగమనం శ్రీ విశ్వావసు నామ తెలుగు సంవత్సరం ప్రారంభమైంది... సకల చరాచర సృష్టి జగత్తుకు బ్రహ్మదేవుడు బీజం వేసింది ఈ రోజునే.. కాల ప్రవాహంలో ఉగాది పరిణమించినా నిజానికి ఇది యుగాది.

- నేడు తెలుగువారి నూతన సంవత్సరాది
- శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది
- షడ్రుచుల సమ్మేళనం పచ్చడి
- పంచాంగ శ్రవణానికి ఆలయాలు సిద్ధం

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం): సంప్రదాయ వాదుల మధ్య సౌహార్దతను సన్నిహితులు, శ్రేయోభిలాషుల మధ్య ఉల్లాసాన్ని ద్విగుణీకృతం చేసే అపురూప వేడుక ఇది. ఫాల్గుణ మాసంలో మోడు వారిన వృక్షాలన్నీ చైత్రమాస ఆరంభాన్ని మోసులెత్తి ఆహ్వానిస్తాయి. కొత్తగా చిగురు వేసి ఆకుపచ్చని వర్ణాన్ని సంతరించుకుంటాయి. వసంత శోభితాన్ని పుడమి తల్లి నుదుట అది ప్రకృతి కొత్త సింగారాలు పోస్తుంది. మత్త కోయిలలు చిగుళ్ళు వేసి కమనీయ కంఠాలను సవరించుకుంటాయి. ఉగాది వేడుక అంతర్లీనంగా భావాలనీ విడమరచి చెబుతుంది. మనిషి జీవితాన్ని ప్రకృతిలో సమన్వయం చేసుకుని సుఖాలకు పొంగి పోకుండా దుఃఖాలకు కుంగి పోకుండా ఆశావహంగా జీవించాలని విశదీకరిస్తుంది. తెలుగువారి నూతన సంవత్సర వేడుక ఉగాదిని గ్రామీణ, పట్టణ ప్రజలంతా ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించుకుంటున్నారు. పర్వదినం సందర్భంగా వివిధ ప్రాంతాల్లో వేద పండితులతో పంచాంగ శ్రవణం, ఉగాది పచ్చడి పంపిణీ, ధార్మిక కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు చేస్తారు.

యుగాలకు ఆది యుగాది..

హైందవ పురాణాల ప్రకారం సృష్టికర్త బ్రహ్మదేవుడు చైత్ర శుక్ల పాడ్యమి రోజున జగతిని సృష్టించాడు. జగతి సృష్టితోనే యుగాలు ప్రారంభమయ్యాయి. యుగాల ప్రారంభానికి ఆదిగా నిలిచే వేడుక అయినందున యుగాది అత్యంత ప్రాశస్త్యం పొందిన వేడుకగా ప్రాచుర్యం పొందింది. కాలగమనంలో యుగాదే 'ఉగాది'గా పరిణామం చెందిందని పండితులు చెబుతున్నారు. ఉగాది రోజున శ్రీరామచంద్రుడు రావణుడిపై విజయం సాధించాడని శ్రీరామ కళ్యాణం వేడుకలకు ముందుగా జరిగే నవరాత్రి ఉత్సవాలు కూడా ఉగాది నుంచి ప్రారంభించడం ఆనవాయితీగా వస్తుంది.

తొలి పండుగగా ఉగాది..

పండుగలలో తొలి పండుగ ఉగాది. ఈ ఉగాది పండుగ పుట్టుకకు సంబంధించి అనేక పురాణ గాథలు ఉన్నాయి. వేదాలను తస్కరించిన సోమకాసురుని బారి నుంచి వేదాలను కాపాడి బ్రహ్మ దేవుడికి అప్పగించేందుకు శ్రీమహావిష్ణువు మత్స్యావతారం దాల్చాడని పౌరాణిక గాథ. శ్రీమహావిష్ణువు చైత్ర శుద్ధ పాడ్యమినాడే మత్స్యావతారం ఎత్తాడు కనుక శ్రీమహావిష్ణువు అవతార గుర్తుగా ఈ పండుగ జరుపుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. ఈ రోజే బ్రహ్మ సృష్టికి శ్రీకారం చుట్టాడు అంటారు. చైత్ర శుద్ధ పాడ్యమి నాటికి ద్వాపర యుగం పూర్తయి కలియుగం ప్రారంభమైందని కృష్ణావతారం ముగిసిన ఆ రోజే భువిలో కలి ప్రవేశించిందని, అందువల్ల ఉగాదిని ఆ రోజు జరుపుకోవడం ఆచారమైందని చెబుతారు. ఈ రోజు ఉదయాన్నే స్నానం చేసి, ఉగాది పచ్చడి తయారు చేసి దైవానికి నైవేద్యం సమర్పించాక స్వీకరించాలి. పచ్చడిలో చేదు, తీపి, పులుపులను జీవితంలోని సుఖ దుఃఖాలకు అన్వయిస్తారు. జీవితమంటే అన్ని రుచుల సమ్మేళనం లాంటిదన్న వేదాంత సారాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియ జేస్తుంది.

షడ్రుచుల సమ్మేళనం ఉగాది పచ్చడి..

ఉగాది వేడుకల్లో ఆధ్యాత్మిక ధార్మిక చింతన భావాలతో పాటు ఆరోగ్య సూత్రాలు ఇమిడి ఉన్నాయి. ఆరు ఋతువుల్లో సహజంగా వాత, పిత్త, కఫ దోషాలు, చకప్రోప ప్రశమశాత కలుగుతాయి. వీటిని ఆయుర్వేద నిపుణులు త్రిదోషాలుగా పేర్కొంటారు. వసంత రుతువులో కపం ప్రకోపిస్తుంది. దాన్ని నివారించేందుకు కటు, తిక్త, కషాయ రసాలు ఉపకరిస్తాయి. అందుకే ఉగాది రోజున సంపూర్ణ ఆరోగ్యానికి షడ్రుచుల ఉగాది పచ్చడి రూపంలో స్వీకరిస్తారు. ఉగాది పచ్చడిలో వినియోగించే వస్తువుల్లో కొత్తబెల్లం, కొత్త చింతపండు, ఉప్పు, మామిడి కాయలు, పచ్చి మిరప, వేప పువ్వు ప్రాశస్త్యం పొందాయి. వీటినే ఆమ్లం(పులుపు) లవణం (ఉప్పు) కట్టు (కారం) తిక్తం(చేదు) కషాయం (ఒగరు) అనే శడ్రుచుల మేళవంగా పేర్కొంటారు. భిన్నమైన రుచులను ఒక చోట చేర్చడం జీవితంలోని సమన్వయత్వానికి సంకేతంగా ఈ ఉగాది పచ్చడి నిలుపుతుంది. ఈ ఉగాదికి తయారు చేసే పచ్చడి ఆరోగ్యానికి సంజీవనిలా పని చేస్తుంది. బెల్లం రక్తంలోని హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచుతుంది. దాని వల్ల అదనంగా శక్తి చేకూరు తుంది. ఈ పండుగ వచ్చేటప్ప టికి రుతువు ల్లోని తేడా వల్ల అనారోగ్యం కలుగుతుంది. అనారోగ్యాన్ని తొలగించేదే ఈ ఉగాది పచ్చడి.

ఆలయాల్లో పంచాంగ శ్రవణం..

ఉగాది పండుగ రోజు ముఖ్యమైన ఆచారం పంచాంగ శ్రవణం. వేదపండితులు పంచాంగాన్ని పఠిస్తుంటే ప్రజలు, భక్తులు శ్రవణంగా భావిస్తారు. పంచాంగం అంటే తిథి, వార, నక్షత్ర, యోగ, కరణ అనే ఐదు అంశాలు కలశాస్త్రం. పంచాంగ శ్రవణం ద్వారా తిథి, వార, యోగ, కరణములు ఫలితాలను తెలుసుకుంటే గంగాస్నాన ఫలం కలుగుతుంది. అంతేగాక భూమిని, బంగారాన్ని, గోవులను, ఏనుగుల్ని మొదలైన వాటిని దానం చేస్తే కలిగే ఫలం పంచాంగ శ్రవణం వల్ల కలుగుతుంది. పంచాంగ శ్రవణం కోసం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆలయాలు సిద్ధంగా ఉన్నాయి.

మంచి ఆశయాలతో ముందుకు సాగాలి

– తొగిటి శివానందచారి, వేద పండితులు

శతాయుర్వజ్ర దేవయ సర్వ సంపత్రాయచ.. సర్వతిష్ట వినాశయ నిబంకదళ బక్షణమ్' అనే శ్లోకం పఠించి ఉగాది ప్రసాదాన్ని స్వీకరించాలి. పంచాంగ శ్రవణం వినాలి. మంచి ఆశయాలతో ముందడుగు వేయాలి. ఉగాది రోజున పంచాంగాన్ని విన్న పక్షంలో ఏ గ్రహం మనకి అనుకూలంగా లేదో, ఎవరు మనకి సహాయకులో తెలిసి ఏయే కష్ట నష్టాలో తెలుసుకొని వాటికి సంబంధించిన ప్రత్యామ్నాయ మార్గాలను ఎన్నుకోగలుగుతాం.

నినాదం మార్కెట్

NINADAM MARKET

ప్రయాణికులకు అలెర్ట్.. మెట్రో టైమింగ్స్ మారుతున్నాయ్

ప్రయాణికులకు హైదరాబాద్ మెట్రో శుభవార్త చెప్పింది. నగరంలో ప్రయాణికుల రద్దీని దఈష్టిలో పెట్టుకుని కీలక నిర్ణయం తీసుకుంది. రైలు ప్రయాణ సమయాల్లో మార్పులను చేసింది. తాజాగా ప్రయాణికులకు మరింత చేరువయ్యేందుకు మెట్రో వెబ్ సైట్ ను అందుబాటులోకి తెచ్చింది.

అదే సమయంలో మెట్రో ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు రైలు సమయాలను పొడిగిస్తున్నట్టుగా తెలిపింది. దీంతో పాటు మరిన్ని కొత్త సేవలపైనా క్లారిటీ ఇచ్చింది. ఇక మారనున్న సమయాలు ఏప్రిల్ 1 వ తేదీ నుంచి అందుబాటులోకి రానున్నాయి. హైదరాబాద్ నగర రవాణాలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న ఎల్ అండ్ టి మెట్రో రైల్ (హైదరాబాద్) లిమిటెడ్ తాజా ప్రకటన చేసింది. ప్రయాణికులకు అనేక సౌకర్యాలు కల్పించింది. ప్రయాణికులకు మరింత సౌకర్యవంతంగా, సులభంగా ప్రయాణించేందుకు వీలుగా డిజిటల్ సేవలను

అందుబాటులోకి తెచ్చింది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా రైలు సమయాలను మెట్రో పొడిగించింది. ఏప్రిల్ 1, 2025 నుంచి టెర్మినల్ స్టేషన్ల నుంచి చివరి రైలు రాత్రి 11:45 గంటలకు బయలుదేరుతుంది. అలాగే, ఆదివారాల్లో మొదటి రైలు ఉదయం 7 గంటలకు బయలుదేరుతుంది.

విద్యార్థులకు ప్రత్యేక ఆఫర్

విద్యార్థుల కోసం అందిస్తున్న ప్రత్యేక ఆఫర్‌ను మరో ఏడాది పొడిగించింది. 20 ట్రిప్పులు చెల్లిస్తే 30 ట్రిప్పులు ప్రయాణించే అవకాశం మార్చి 31, 2026 వరకు అందుబాటులో ఉంటుందని మెట్రో యాజమాన్యం తెలిపింది.

కొత్త టి-సవారీ మొబైల్ యాప్, వెబ్‌సైట్

ప్రయాణికుల కోసం కొత్త టి-సవారీ మొబైల్ అప్లికేషన్‌ను, నూతనంగా రూపొందించిన హైదరాబాద్ మెట్రో ప్రయాణీకుల వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చింది.

ఇతర ఆఫర్లు

సూపర్ సేవర్ హాలిడే ఆఫర్, ఆఫ్-పీక్ డిస్కౌంట్ ఆఫర్ మార్చి 31, 2025తో ముగుస్తాయి.

ప్రయాణికులకు మరింత చేరువవుతాం..

హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్.వి.ఎస్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ మెట్రో కేవలం రవాణా వ్యవస్థ మాత్రమే కాదని, నగర అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. మెట్రో ఫెస్ట్, మెట్రో మెడ్లీ, ఆర్ట్ ఫెస్ట్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రజా రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరుస్తున్నామని తెలిపారు.

స్మార్ట్ ఫోన్ మత్తులో భారతీయులు..

ఆధునిక మానవ జీవితంలో స్మార్ట్ ఫోన్ అత్యంత అవసరమైన వస్తువుగా మారింది. ఇది లేకపోతే ఒక్క రోజు కూడా ముందుకు నడవని పరిస్థితి నెలకొంది. విద్యార్థుల నుంచి ఉద్యోగులు, వ్యాపారాలు.. ఇలా అన్ని వర్గాల ప్రజలు తమ అవసరాలకు అనుగుణంగా వినియోగిస్తున్నారు. స్మార్ట్ ఫోన్ వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నప్పటికీ, దాన్ని ఎక్కువగా వినియోగించడం వల్ల అనేక అనర్థాలు కలుగుతున్నాయి. ఇటీవల వెల్లడైన ఓ నివేదిక ప్రకారం.. భారతీయులు రోజుకు సగటున ఐదు గంటల సమయంలో ఫోన్ లో గడుపుతున్నారు. వీరందరూ సోషల్ మీడియాను ఫాలో కావడం, గేమింగ్ ఆడడం, వీడియోలను చూడటానికి ఇష్టపడుతున్నారు. మన దేశంలో 1.2 బిలియన్లకు పైగా స్మార్ట్ ఫోన్ వినియోగదారులు ఉన్నారు. వారిలో 950 మిలియన్ల మంది ఇంటర్నెట్ ను వినియోగిస్తున్నారు. తక్కువ ధరకు స్మార్ట్ ఫోన్లు లభించడం, చౌకైన ఇంటర్నెట్ ప్యాక్ ల కారణంగా ఫోన్ వినియోగం బాగా పెరిగింది. ఈ మార్పు దేశాన్ని డిజిటలైజేషన్ వైపు అడుగులు వేయించింది. ఇదే సమయంలో ఎక్కువ మంది ఫోన్ కు బానిసలుగా మారారని ఇటీవల విడుదలైన నివేదికలో వెల్లడైంది. ఆన్ లైన్ లో గంటల తరబడి సమయాన్ని గడుపుతున్నట్టు తెలిపింది. దేశంలోని మీడియా, వినోద పరిశ్రమలో డిజిటల్ ప్లాట్ ఫాంల వాటా విపరీతంగా పెరిగింది. టెలివిజన్ వాటాను అధిగమించి ముందుకు దూసుకుపోయింది. దీని విలువ 2024లో రూ.2.5 ట్రిలియన్లు ఉందని అంచనా. సోషల్ మీడియా, వీడియో స్ట్రీమింగ్, గేమింగ్ లతో భారతీయులు అధిక సమయం గడుపుతున్నారు. స్మార్ట్ ఫోన్ లో

ఎక్కువ సమయంలో గడిపే వారిలో ఇండోనేషియా ప్రజలు ముందున్నారు. తర్వాత బ్రెజిల్ కొనసాగుతోంది. అయితే భారతదేశం త్వరలోనే అతిపెద్ద డిజిటల్ మార్కెట్ గా మారనుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో మెటా, అమెజాన్ వంటి దిగ్గర సంస్థలు మన దేశంలో వ్యాపారాన్ని మరింత విస్తరించడానికి చర్యలు తీసుకుంటున్నాయి. డిజిటల్ మార్కెట్ లో ఆధిపత్యం కోసం ముఖేష్ అంబానీ, ఎలోన్ మస్క్ వంటి బిలియనీర్ల మధ్య పోటీ నెలకొంది. డిజిటల్ మార్కెట్ రోజు రోజుకూ విస్తరించుకుంటూ పోతుంటే, దానికి భిన్నంగా సంప్రదాయ మీడియా,టెలివిజన్, ప్రింట్, రేడియో రంగాలు వెనకడుగు వేస్తున్నాయి. ఆదాయం, మార్కెట్ పరంగా క్షీణతను చూస్తున్నాయి. షార్ట్ ఫామ్ వీడియోలు, లైవ్ స్ట్రీమింగ్, ఇంటరాక్టివ్ గేమింగ్ కు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. వాటిని చూడటానికి ఎక్కువ సమయం గడుపుతున్నారు. రాబోయే రోజుల్లో మీడియా కూడా ముందుకు వెళు తుందని భావిస్తున్నారు. భాగస్వామ్యాలు ఉంటాయని అంచనా.

ఏసీలకు పోటీ.. చల్లదనంలో సాటి

- అమెజాన్‌లో బెస్ట్ ఎయిర్ కూలర్లు ఇవే..!

వేసవి కాలం రావడంతో పెరిగిన ఎండలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మార్చి నుంచే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. చల్లని గాలి కోసం ప్రజలు అల్లాడిపోతున్నారు. వేసవి వచ్చిందంటే ఏసీలకు, ఎయిర్ కూలర్లకు ఎంతో డిమాండ్ ఉంటుంది. సంపన్నులు ఏసీలను కొనుగోలు చేసినా, సామాన్య ప్రజలందరూ ఎయిర్ కూలర్ల వైపు చూస్తారు. ప్రస్తుతం వివిధ బ్రాండ్లకు చెందిన ఎయిర్ కూలర్లు అనేక రకాల ప్రత్యేకతలతో అందుబాటులోకి వచ్చాయి. ఏసీలకు ఏమాత్రం తీసుపోని విధంగా పనిచేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ లో అత్యంత తగ్గింపు ధరలకే బెస్ట్ ఎయిర్ కూలర్లు అందుబాటులో ఉన్నాయి. వాటి ప్రత్యేకతలు, ధరల వివరాలు తెలుసుకుందాం. చిన్న పరిమాణం కలిగిన స్థలాలలో వినియోగించుకోవడానికి బజాజ్ డీఎంహెచ్ 65 నియో 65 లీటర్ల ఎయిర్ కూలర్ బాగుంటుంది. దీనిలో యాంటీ మైక్రోబయల్ కూలింగ్ ప్యాడ్లు చక్కని చల్లదనాన్ని అందిస్తాయి. తాజా, సూక్ష్మ క్రిములు లేని స్వచ్ఛమైన గాలిని ప్రసరిస్తాయి. గది చల్లగా ఉండడంతో పాటు అలర్జీ కారకాలను అరికడతాయి. మూడు రకాల స్పీడ్ మోడ్ లతో గాలి వేగాన్ని నియంత్రించుకోవచ్చు. అదనపు చల్లదనం కోసం ఐస్ చాంబర్ వినియోగించుకోవచ్చు. 60 లీటర్ల ట్యాంకు కెపాసిటీ కలిగిన ఈ కూలర్ ను అమెజాన్ లో రూ.10,299కు కొనుగోలు చేయవచ్చు. బజాజ్ డీఎంహెచ్ 90 నియో డెసర్ట్ కూలర్ లో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. తక్కువ నీటిని ఉపయోగించుకుని ఎక్కువ చల్లదనాన్నిఅందిస్తుంది. దీనిలోని టర్బో ఫ్యాన్ టెక్నాలజీతో గదిలోని అన్ని మూలలకు చల్లని గాలి ప్రసరిస్తుంది. అలాగే యాంటీ బ్యాక్టీరియల్ ప్యాడ్ లు బ్యాక్టీరియాను అడ్డుకుని స్వచ్ఛమైన గాలిని అందిస్తాయి. నీటిస్థాయిని పర్యవేక్షించడానికి ఆటో నీటి స్థాయి సూచిక ఉపయోగపడుతుంది. దీనిలోని డ్యూరామెరైన్ పంప్ కు రెండేళ్ల వారంటీ కూడా ఉంది. సుమారు 85 లీటర్ల ట్యాంక్ కెపాసిటీ కలిగిన బజాజ్ ఎయిర్ కూలర్ ను రూ.10,999కు అమెజాన్ లో కొనుగోలు చేయవచ్చు.

క్రాంప్టన్ ఆప్టిమస్ 100 లీటర్ల డెజర్ట్ ఎయిర్ కూలర్ తో ప్రతి రోజూ నీటిని నింపే పనికి స్వస్తి పలకవచ్చు. అస్తమాను రీఫిల్లింగ్ చేసే అవసరం లేకుండానే చల్లని గాలిని ఆస్వాదించవచ్చు. దీనిలోని ఎవర్ లాస్ట్ పంప్ టెక్నాలజీతో కూలర్ పనితీరు చాలా మెరుగ్గా ఉంటుంది. వేగవంతమైన గాలి, నాలుగు మార్గాల్లో ప్రసరణ, మూడు స్పీడ్ సెట్టింగ్, చల్లని గాలిని అందించే ప్యాడ్లు అదనపు, ఆటో ఫిల్ ఫీచర్ల, ఐస్ చాంబర్ తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. మధ్యస్తం నుంచి పెద్ద సైజు గదులకు చాలా బాగుంటుంది. అమెజాన్ లో రూ.16,499కి ఈ ఎయిర్ కూలర్ అందుబాటులో ఉంది. వేసవి కాలంలో మంచి చల్లదనాన్ని అందించే కూలర్లలో క్రాంప్టన్ ఓజోన్ రాయల్ ఒకటి. దీనిలోని ఎవర్ లాస్ట్ పంప్ టెక్నాలజీ తో పనితీరు బ్రహ్మాండంగా ఉంటుంది. పెద్ద గదులలో వినియోగించుకోవడానికి వీలుగా ఉంటుంది. మరింత చల్లని గాలిని పొందాలంటే వెనుక ఉన్న ఐస్ చాంబర్ ను ఉపయోగించుకోవచ్చు. దుమ్ము, కీటకాలను దూరంగా ఉండడంతో పాటు పూర్తిగా మడత పెట్టగల లైవర్లతో మన్నిక, శుభ్రత మరింత మెరుగ్గా ఉంటుంది. వైడ్ యాంగిల్ ఎయిర్ డిఫెక్షన్ దీనికి అదనపు ప్రత్యేకత. 75 లీటర్ల వాటర్ ట్యాంక్ కెపాసిటీ కలిగిన ఈ ఎయిర్ కూలర్ ను అమెజాన్ లో రూ.9,999కు కొనుగోలు చేయవచ్చు. తక్కువ నీటిని వినియోగించుకునే కూలర్లలో ఓరియంట్ డ్యూరాచిల్ ఎయిర్ కూలర్ ముందు వరుసలో ఉంటుంది. దీనిలోని డెన్సెస్ట్ హనీకంబ్ ప్యాడ్ లు నీటిని చాలా తక్కువ వినియోగించుకుంటాయి. దుమ్ము, కీటకాలను దూరంగా ఉంచడంతో పాటు పరిశుభ్రతను కాపాడుకోవడానికి లౌవర్లు ఉపయోగపడతాయి. అలాగే ఐస్ చాంబర్ తో అదనపు చల్లదనం పొందవచ్చు. మూడు స్పీడ్ ఎంపికలతో సరిపడిన విధంగా గాలిని సర్దుబాటు చేసుకోవచ్చు. 40 లీటర్ల ట్యాంకు కెపాసిటీ కలిగిన ఓరియంట్ కూలర్ .. అమెజాన్ లో రూ.6,099కు అందుబాటులో ఉంది.

వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన

.మంథని టౌన్ మార్చి 29 (నినాదం న్యూస్): ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంథని పట్టణ ప్రజలకు వైద్య సిబ్బంది శని వారం అవగాహన కల్పించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో మధ్యాహ్నపు ఎండల్లో ఎక్కు వగా పని చేసే వాళ్లకు సన్ స్ట్రోక్ తగిలే అవకాశం ఎక్కువగా ఉంటుందని వారు తెలిపారు.రానున్న ఏప్రిల్,మే నెలల్లో ఎండలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలందరూ మధ్యాహ్నం 12 గంటల లోపే పనులు పూర్తి చేసుకోవాలని, 12 నుంచి మధ్యాహ్నం 3 వరకు బయట తిరగవద్దని, అత్యవసరమైతే గొడుగు వాడాలని పండ్ల రసాలు, పానీయాలు ఎక్కువగా తీసుకోవాలని, చిన్న పిల్లలు ఎండల్లో తిరగకుండా జాగ్రత్త పడాలని ఐస్ క్రీమ్స్ కూల్ డ్రింక్స్ లాంటి వాటికి దూరంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ శంకరమ్మ, ఏఎన్ఎం సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

-ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య

.8 ఇంక్లైన్ కాలనీ, 29 మార్చి, నినాదం న్యూస్: సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ ఆదేశాల మేరకు సింగరేణి పాలిటెక్నిక్ సాంకేతిక విద్యా కళాశాలలో సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ కళాశాల శ్రీరాంపూర్ లో ఐదు విభాగాలలో అనగా మైనింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్ మెకానికల్ ఇంజనీరింగ్‌లలో ప్రవేశాల కొరకు సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సి విద్యార్థులు పాలిసెట్ ప్రవేశ పరీక్ష కొరకు తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (టి ఎస్ బి టి ఈ టి) పాలిటెక్నిక్ నోటిఫికేషన్-2025 జారీ చేయడం జరిగింది. ఇంజనీరింగ్ మరియు ఇతర విభాగాల్లో పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులలో విద్యనభ్యసించాలంటే ఎస్ ఎస్ సి తర్వాత విద్యార్థులు పాలిసెట్ రాయవలసి ఉంటుంది. నోటిఫికేషన్ ప్రకారం పాలిసెట్ దరఖాస్తు 19 మార్చి 2025 నుండి 19 ఏప్రిల్ 2025 వరకు చేసుకోవచ్చును. ఈ యొక్క పాలీసెట్ పరీక్ష 13-5-2025 న నిర్వహించడం జరుగుతుంది. పరీక్ష ఫలితాలు జూన్ లో ప్రకటిస్తారు. పాలిటెక్నిక్ కాలేజీలలో డిప్లమా కోర్సులలో విద్యనభ్యసించుటకు ఈ ప్రవేశ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించవలసి ఉంటుంది. పాలిటెక్నిక్ డిప్లమా ద్వారా మంచి నైపుణ్యత సాధించవచ్చు. మూడు సంవత్సరాల డిప్లమా పూర్తి చేసిన తర్వాత ఉద్యోగ అవకాశాలు ఉంటాయి, సొంతగా ఏదైనా పరిశ్రమ పెట్టుకోవచ్చు. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్ (బిటెక్) లాటరల్ ఎంట్రీ ద్వారా ఈసెట్ ప్రవేశ పరీక్ష రాసి నేరుగా బీటెక్ రెండవ సంవత్సరంలో ప్రవేశం పొందవచ్చు. ఇంటర్మీడియట్ ద్వారా ఎంసెట్ పరీక్ష రాసి యూనివర్సిటీ కాలేజీలలో మరియు మంచి ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో సీట్లు సాధించడం ఉన్న పోటీ కన్నా పాలిటెక్నిక్ పూర్తి చేసి ఈసెట్ ప్రవేశ పరీక్ష ద్వారా మంచి కాలేజీలలో బీటెక్ లో సీటు సాధించడం సులభం. ఈ యొక్క ప్రయోజనాలన్నీ దృష్టిలో ఉంచుకొని సింగరేణి పాఠశాలలో ఈ సంవత్సరం ఎస్ ఎస్ సి పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులు సింగరేణి ఉద్యోగుల పిల్లలు మరియు ఇతర పాఠశాలలో ఎస్ ఎస్ సి పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులు ఈ పాలీసెట్-2025 ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకొని పరీక్ష కోసం సన్నద్ధమై మంచి ర్యాంకు లేదా ఉత్తీర్ణత సాధించి డిప్లమా కోర్సులు చేయాలి. సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ కళాశాల శ్రీరాంపూర్ లో ఐదు విభాగాలలో అనగా మైనింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్ మరియు మెకానికల్ ఇంజనీరింగ్ లలో కోర్సులు నిర్వహించబడుతున్నాయి. పాలీసెట్ ల ద్వారా ప్రవేశం లభిస్తుంది. 50% సీట్లు ఓపెన్ గా ఎవరైనా ప్రవేశం పొందవచ్చు, 50% సీట్లు సింగరేణి ఉద్యోగుల పిల్లల కోసం కేటాయించబడతాయి. కావున ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య , మరియు ఎడ్యుకేషనల్ సెక్రటరీ గుండా శ్రీనివాస్, డిజిఎం పర్సనల్ అధికార ప్రతినిధి మరియు పాటశాల కరస్పాండెంటు ఎస్.అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

వేసవికాలం దృష్ట్యా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ స్వప్న

.సుల్తానాబాద్, మార్చి 29 : వేసవికాలం దృష్ట్యా గ్రామా ల్లోని ప్రజలు తగు జా గ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ స్వప్న ప్రజలను కో రారు. సుల్తానా బాద్ మండ లంలోని కొదురు పాక గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యులు స్వప్న ఆధ్వర్యంలో గ్రామం లోని ప్రజలకు వడ దె బ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురిం చి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఉదయం లేదా సాయంకాలం వేళ, వేడి ప్రభావం తక్కువగా ఉన్నప్పుడు మాత్రమే ప్రజలు బయ టికి వెళ్లాలని సూచించారు. మధ్యాహ్నం వేళ అ త్యవసరమైతే తప్ప బయటికి రాకుండా ఉండా లని మాట్లాడారు. ఈ వేసవి కాలంలో ఆరోగ్యం జాగ్రత్తగా ఉండాలంటే తప్పనిసరిగా మంచినీరు అధికంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ వేడి ప్రభావం నుంచి ఉపశమనం పొందాలంటే కాటన్ దుస్తులు ఎక్కువగా దరించాలన్నారు.వాటర్ మి లన్ మరియు కీర వంటి పండ్లు తీసుకోవడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఐకేపీ కేంద్రాలు, రేషన్ షాపులు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు,ఉపాధి హామీ పని కేంద్రాల వద్ద ప్రజలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంటాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాల ని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రా మ పీసీ రవీందర్ రెడ్డి, ఆశా వర్కర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అభిమాని అంతిమయాత్రలో మధన్న

- తుదిశ్వాస వరకు మధన్నపేరే కలవరింపు
- కన్నీటి పర్వంతమైన కుటుంబసభ్యులు

.మంథని మార్చి 29(నినాదం న్యూస్): ఓ వృద్దురాలు తన అభిమా నాన్ని చాటుకుంది. తుది శ్వాస విడిచే సమయం లోనూ తన అభిమాన నాయకుని గురించే మాట్లా డుతూ కన్ను మూసిన సం ఘటన కమాన్ పూర్ మం డలంలో చోటు చేసుకుంది. కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అభిమాని పెద్దవ్వ కుంభం లచ్చమ్మ అనే వృద్దురాలు మృతి చెందగా ఆమె అంతిమయాత్రలో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. లచ్చమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించిన పుట్ట మధూకర్ ఆమె అంతిమయాత్రలో పాల్గొని పాడె మోశారు. లచ్చమ్మ పుట్ట మధూకర్‌కు పెద్ద అభిమాని కమాన్‌పూర్ మండలం పెంచికల్‌పేటకు ఎప్పుడు వెళ్లినా లచ్చమ్మను కలిసి ఆమె యోగక్షేమాలు తెలుసుకునే వారు. అయితే అనారోగ్యంతోమంచంపట్టిన లచ్చమ్మ తుదిశ్వాస విడిచే సమయంలోనే మధన్నబిడ్డా అంటూ కలవరిస్తూ కన్నుమూసినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఇంత పెద్ద అభిమాని మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ భావోద్వానికి గురయ్యారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడిగా బందెల రాజ్‌కుమార్

.మంథని మార్చి 29(నినాదం న్యూస్): భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా మంథని మండలం తోట గోపయ్యపల్లి గ్రామానికి చెందిన బందెల రాజ్ కుమార్ ఎన్నికయ్యారు.శుక్రవారం పెద్దపెల్లి పట్టణంలోని సిపిఎం కార్యాల యంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనగర రజనీకాంత్, రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీలో మంథని మండలం సూరయ్య పల్లి గ్రామానికి చెందిన ఆర్ల సందీప్ కూడా జిల్లా అధ్యక్షునిగా రెండవసారి ఎన్నిక య్యాడు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడిగా తనను ఎన్నుకోన్న సభ్యులందరికీ రాజ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్లో విద్య రంగ సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తామని తెలిపారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- సుల్తానాబాద్ సింగిల్ విండో 102 కోట్లతో పారదర్శక పాలన అందిస్తుంది
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు
- రైతుల కళ్ళలో ఆనందం చూడడమే మా ఆశయం

.సుల్తానాబాద్, మార్చి 29(నినాదం న్యూస్): సుల్తానాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సం ఘం 102 కోట్లతో పారదర్శక పాలన అందిస్తుం దని,రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమ ణరావు కొనియా డారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఎస్.వి.ఆర్ ఫంక్షన్ హాల్ లో శనివా రం సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ అధ్యక్ష తన ఏర్పాటు చేసిన 130 వ సర్వసభ్య సమావే శానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంత రం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి కటింగు లు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి పారదర్శక పాలన అందించడం జరుగుతుందని చెప్పారు. ఎ న్నికల ముందు తాము రూ.2 లక్షల వరకే రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చి అమలు చేశామని అన్నారు.గతంలో బీఆర్ఎస్ 10 సంవత్సరాల పా లనలో ధాన్యం కొనుగోళ్లలో పెద్ద ఎత్తున కటింగ్లు పెట్టి రైతు లకు అన్యాయం చేశారని, ధాన్యం క టింగులు లేకుండా కొనుగోలు జరిపి రాష్ట్రంలోనే పెద్దపల్లి నియో జకవర్గం ఆదర్శంగా నిలిచిందన్నా రు. అలాగే, సన్న వడ్లకు రూ.5 వందల బోనస్ అందించి రైతులను ప్రోత్సహిం చామన్నారు. మళ్లీ ఇ దేవిధంగా బోనస్ అందిస్తామని చెప్పారు.

తెల్ల రేషన్ కార్డులు కలిగి ఉన్న వారందరికీ రానున్న ఉగాది నుండి సన్న బియ్యం అం దించి కాంగ్రెస్ ప్రభుత్వం మరో చరిత్ర సృష్టించబోతుందని అ న్నారు. రైతులు రోడ్లపైకి కేజీ వీల్స్ తీసుకొస్తే చర్య లు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, డిసిఓ శ్రీమాల, అసిస్టెం ట్ రిజిస్టర్ వెంకటేశ్వర్లు, కోపరేటివ్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, కేడీసీసీబీ బ్యాంకు మేనేజర్ శశిధర్ రావు, మండల, పట్టణ అధ్యక్షులుచిలుక సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్, సీఈవో బూర్గు సంతోష్, కాం గ్రెస్ శ్రేణులు బిరుదు కృష్ణ, పన్నాల రాములు, డి. శ్రీనివాసరావు, ముస్త్యాల రవీందర్, డి.ఆనందరా వు,దుగ్యాల సంతోష్ రావు, కందుసూరి ముత్యా లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరు లు పాల్గొన్నారు.

మూఢత్వంతో పరువు హత్య

.పెద్దపల్లి రూరల్ మార్చ్ 29 (నినాదం): ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామంలో జరిగిన పరువు హత్య ఘటన నేపథ్యంలో మృతుని తండ్రి పరుశరాములు గౌడ్ కుటుంబాన్ని శనివారం సి.పి.ఎం,జిల్లా కమిటీ బృందం పరామర్శించి,సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సి.పి.ఎం,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి మృత్యంరావు మాట్లాడుతూ,కులం, కట్టుబాట్ల పేరుతో మూఢత్వంలో సాయికుమార్ ను హత్య చేశారని, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో అత్యంత ఆధునిక సమాజం వైపు ప్రయాణిస్తున్న కాలంలో ఇంకా ఇలాంటి మూడ విశ్వాసాలు, కట్టు బాట్లు, సాంప్రదాయాల పేరుతో ప్రేమించుకున్న పాపానికి,అత్యంత దారుణంగా గొడ్డలితో నరికి హత్య చేయడం క్షమించరాని నేరమని సి.పి.ఎం,భావిస్తుంది,ఇలాంటి సంఘటన జరగడం పట్ల నతో పాటు సభ్య సమాజం సిగ్గుతో తలదించుకోవాలని,ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృద్ధం కాకుండా ప్రజల్లో ఎవర్నెస్ కల్పించే విధంగా ప్రభుత్వం,అధికార యంత్రాంగం కృషి చేయాలని అన్నారు.అత్యకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని,అందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి,విచారణ త్వరితగతిన పూర్తి చేయాలని, మృత్యంరావు డిమాండ్ చేశారు.ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఎం,జిల్లా కమిటీ సభ్యులు కల్లేపల్లి అశోక్, నాయకులు మోదంపెల్లి శ్రావణ్, జిల్లాల ప్రశాంత్,నవీన్ పాల్గొన్నారు.

నూతనోత్సాహాలకు నాంది తెలుగువారి ఉగాది

.మంథని టౌన్ మార్చి 29 (నినాదం న్యూస్) నూతన ఉత్సాహాలకు నాంది మన తెలుగువారి ఉగాది పండుగ అని బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోసం శ్రీనివాస్ అన్నారు. మంథని పట్టణంలో ని బాలుర ఉన్నత పాఠశాల లో శనివారం ముందస్తు ఉగాది పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉగాది అనే పదం యుగాది నుండి వచ్చిందని సంవత్సరంలో మొదటి రోజు చైత్ర శుద్ధ పాడ్యమి రోజున జరుపుకుంటారని నూతన ఉత్సాహాలకు నాంది ఈ ఉగాది పండుగని వసంత రుతువు ఆగమనంతో ప్రారంభమైన రోజున షడ్రుచులు కలిపిన ఉగాది పచ్చడి తయారు చేసి సేవిస్తారని తెలిపారు. తీపి ,పులుపు, ఉప్పు ,కారం చేదు ,వగరు అనే ఆరు రుచులు కలిపి బెల్లం చింతపండు ఉప్పు, కారం ,వేపపువ్వు, మామిడికాయలు తగిన మోతాదులో మన రుచికి తగినట్టుగా కలిపి తయారు చేస్తారని అన్నారు. షడ్రుచుల సమ్మేళనమే ఉగాది అని కష్టసుఖాలను సమానరీతిలో చూడాలని కష్టం వచ్చినప్పుడు కుంగిపోవద్దని సుఖం వచ్చినప్పుడు పొంగిపోవద్దని జీవితమంటే తీపి,చెడుల కలయికని అన్నింటిని తట్టుకొని జీవిత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం షడ్రుచులతో తయారుచేసిన ఉగాది పచ్చడిని విద్యార్థులందరికీ అందజేసి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

గాయత్రి విద్యానికేతన్‌లో ముందస్తు ఉగాది వేడుకలు

.పెద్దపల్లి,మార్చి29(నినాదం న్యూస్): పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో విశ్వావసునామ సంవత్సర ఉగాది వేడుకలను శనివారం ముందస్తుగా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ దంపతులు లక్ష్మీ గణపతి సరస్వతి కి పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ,శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఉగాది పండుగ తెలుగు వారి నూతన సంవత్సరానికి మొదటి రోజు, చైత్ర శుక్ల పక్ష పాడ్యమి నాడు జరుపుకుంటామని తెలిపారు.ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం మొదలవుతుంది కాబట్టి ఇది మొదటి పండుగని అన్నారు.ఉగాది పండుగ యొక్క పౌరాణిక,ఆధ్యాత్మిక ప్రాధాన్యతను వివరిస్తూ,నూతన సంవత్సర ఆరంభంలో ఆచరించాల్సిన ఆచారవ్యవహారాలు, పంచాంగ శ్రవణం యొక్క ప్రాముఖ్యత, పంచాం గంలోని గ్రహ గమనాలు మన జీవితంపై చూపే ప్రభావం వంటి అంశాల గూర్చి చక్కగా వివరించారు.గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉగాది నుండి పచ్చదనం చిగురిస్తుం దని, ఉగాది పండుగలో ప్రధానమైనది ఉగాది పచ్చడి.తీపి, కారం,చేదు,పులుపు, వగరు,ఉప్పు వంటి షడ్రుచుల సమ్మేళనంగా చేసే ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుందని గుర్తు చేశారు.జీవితంలో అన్ని భావనలను చెప్పే భావం ఇందులో ఇమిడి ఉందని, పచ్చడి ఒక్కొక్క పదార్థం ఒక్కో భావానికి,అనుభవానికి ప్రతీక అని అన్నారు.ఈ సందర్భంగా అందరికీ విశ్వావసునామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపి,అందరూ ఈ నూతన సంవత్సరంలో తమ తమ లక్ష్యాలను సాధించాలని ఆకాక్షించారు.ఈ వేడుకలలో ప్రముఖ వేద పండితులు శ్రీ ప్రవీణ్ సిద్ధాంతి ముఖ్య అతిథిగా పాల్గొని,ఉగాది పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు చేసిన పలు నృత్యాలు అలరించాయి.అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని వేద పండితుల ప్రసంగం ద్వారా సాంస్కృతిక, ఆధ్యాత్మిక పరిజ్ఞానాన్ని పొందారు.

నెలరోజుల్లో సమస్యలు పరిష్కరించాలి

-కలెక్టర్ కుమార్ దీపక్

.మంచిర్యాల ప్రతినిధి, మార్చి 29(నినాదం న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని సింగరేణి సంస్థ పరిధిలోకి వచ్చే భూములకు సంబంధించి వచ్చే దరఖాస్తులపై రెవెన్యూ రికార్డులను సరి చూసి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఒక నెల లోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్ లో బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాల జనరల్ మేనేజర్లు శ్రీనివాస్, దేవేందర్, ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజావాణి కార్యక్రమాన్ని మండల, సబ్-డివిజన్, జిల్లా స్థాయిలలో నిర్వహించడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లాలోని సింగరేణి పరిధిలోకి వచ్చే భూములకు సంబంధించి వచ్చే దరఖాస్తులపై రెవెన్యూ రికార్డులను సరి చూసి సింగరేణి సంస్థ అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి నిబంధనల ప్రకారం సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సింగరేణి ఓపెన్కాస్టు ప్రాజెక్టులో భాగంగా జిల్లాలోని జైపూర్ మండలం గుత్తేదారుపల్లె గ్రామంలో భూములు, ఇండ్లు కోల్పోతున్న బాధితులకు నిబంధనల ప్రకారం అర్హులైన వారికి నష్టపరిహారం త్వరగా అందించే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ భూములకు సంబంధించి ఆక్రమణకు పాల్పడిన అనర్హులకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా ఆక్రమణలను తొలగించాలని తెలిపారు. నష్టపరిహారం కొరకు తప్పుడు వివరాలతో వచ్చిన దరఖాస్తులపై తగు చర్యలు తీసుకోవాలని, సింగరేణి భూములు ఆక్రమణ గురైనట్లయితే సంబంధిత అధికారుల ద్వారా క్షేత్రస్థాయి నివేదిక రూపొందించి, తద్వారా ఆక్రమణలు తొలగించే విధంగా సింగరేణి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. సింగరేణి సంస్థ పరిధిలోకి వచ్చే భూములు, ఆస్తి పన్ను లను ఎలాంటి బకాయి లేకుండా పూర్తిగా చెల్లించాలని, సింగరేణి సంస్థ ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు.

ప్రతి ఒక్కరూ ఉగాదికి ఇంటిపై కాషాయం జెండా ఎగరవేయాలి

-సామాజిక వ్యక్త మిట్టపల్లి ప్రవీణ్‌కుమార్

.సుల్తానాబాద్, మార్చి 29(నినాదం న్యూస్): సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ప్రతి ఒక్క రూ ఉగాది పండుగను పురస్కరించుకొని తన ఇంటిపై కాషాయ జెండా ఎగర వేయాలని సామా జిక వ్యక్త మిట్ట పల్లి ప్రవీణ్ కుమార్ పిలుపు ని చ్చారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయం వద్ద మా ట్లాడుతూ మున్సిపల్ కేంద్రంలోని ప్రతి ఇంటింటికి కాషాయం జెండాను ఉచితంగా ఇస్తున్నామని దీ ని ద్వారా మన హిందువుల ఐక్యత చాటేందుకు ఇది మంచి సమయమని భారత దేశం హైందవ దేశం కాబట్టి అన్ని మతాల కంటే హైందవ మతం గొప్పదని అన్నారు. అనంతరం సామాజిక కార్య కర్త తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ హిందూ ధర్మం పట్ల చిన్న వయసు నుండే అవగాహన తె చ్చుకోవాలని ప్రతి ఒక్కరు దేవాలయాలను సం దర్శించి దేవుళ్లను పూజించాలని సుల్తానాబాద్ పట్టణ ప్రజలకు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఈ కా షాయం జెండాను అది కూడా శ్రీరాముని ఫోటోతో కూడిన జెండాను ఉచితంగా ఇవ్వడం చాలా సం తోషమని దీన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసు కొని ఈ ఉగాది పండుగ రోజున ప్రతి ఇంటిపై కా షాయం ధ్వజాని ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని నాయకులు కా మనీ రాజేంద్రప్రసాద్,బండారి సూర్యం,కందునూ రి కుమార్, ఎనగందుల మల్లేశం, శెట్టి శ్రీనివాస్, రామిడి రవి,రాపోలు ధర్మేందర్, బ్రహ్మచారి, వైద్య లక్ష్మణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత ఈఏపీ సెట్ నమూనా పరీక్ష

.మంచిర్యాల ప్రతినిధి, మార్చి 29 (నినాదం న్యూస్): నస్పూర్ లోని సృష్టి ఇనిస్టిట్యూట్ లో సోమవారం ఉచిత ఈఏపీ సెట్ న మూనా పరీక్ష నిర్వ హించనున్నట్లు డైరెక్టర్ అంబాల రాజ్‌కుమార్ తెలిపారు. ఇంటర్ పూర్తి చేసుకుని ఇంజనీరింగ్ ,అగ్రికల్చర్ సీట్ కోసం ఈఏపీ సెట్ అప్లై చేసుకున్న విద్యార్థుల కోసం ఉచిత నమూనా పరీక్ష ను నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. ఆసక్తి ఉన్నవారు 8797870303 నెంబర్ కి ఆదివారం సాయంత్రం లోగా పేరు,గ్రూప్,ఊరు,మొబైల్ నెంబర్ ద్వారా తెలియజేసి రిజిస్టర్ చేసుకోవాలి అని తెలిపారు. నమూన పరీక్ష సోమవారం ఉదయం 10 గంటలకు సృష్టి ఇనిస్టిట్యూట్ లో నిర్వహిస్తామని సకాలం లో హాజరై ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సృష్టి ఇనిస్టిట్యూట్ డైరెక్టర్లు భాస్కర్ రెడ్డి మరియు కట్ల బిందియా యాదవ్ పాల్గొన్నారు.

నూతన కమిటీ నియామకం

.మంచిర్యాల ప్రతినిధి, మార్చి 29(నినాదం న్యూస్):తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ మరియు ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ మంచిర్యాల కార్పొరేషన్ పరిధి నూతన కమిటీని శనివారం ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులు మేకల దాసు అధ్యక్షులు నాగపూరి రవి ఉపాధ్యక్షులు బొడ్డుపెల్లి గోపి , ఎండి జాఫర్ గొలుసుల వెంకటస్వామి సురిమిల్ల సందీప్ ప్రధాన కార్యదర్శి కారం గంటి భాస్కర్ తదితరులను నియమించారు.ఈ కార్యక్ర మంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి ఖలిందర్ ఆలీ ఖాన్,మున్సిపల్ సంఘం అధ్యక్షులు రవి,కార్యదర్శి భాస్కర్,గోపి,జాఫర్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ పరిధిలో..

పలు అక్రమ నిర్మాణాల కూల్చివేత

- పేదల ఇళ్లపై పోలీసుల పహారాతో రెవెన్యూ అధికారుల జులుం
- పేదల బతుకులపైనే మీ ప్రతాపమా..? అని బాధితుల ఆవేదన
- ఆదుకోవాలని వేడుకోలు

జవహర్‌నగర్, మార్చి 29 (నినాదం న్యూస్): జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు సర్వే నెంబర్లలోని అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు పోలీసుల సహాయంతో శనివారం కూల్చివేతలు చేపట్టారు. పలు నిరసనల మధ్య గరీబోళ్ల అహకారాల మధ్య రెవెన్యూ అధికారులు, కూల్చివేతలు చేపట్టగా అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా బాధితులు విలేకరులతో తమ గోడును వెల్లబోసుకుంటూ , రెవెన్యూ అధికారులు పోలీసులతో వాగ్వివాదానికి దిగుతూ సారు మా గరీబోళ్ల ఇళ్లను కూల్చితే ఏమొస్తది? కూలీ నాలి చేసి పస్తులుండి చిన్న రేకుల నిర్మించుకొని జీవిద్దాము అనుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మా పేదల పైన ఉగ్రరూపం చూపడం ఏం పని బాధితులు నిలదీశారు. రెక్కల కష్టంతో పనిచేసి నాలుగు గోడల తో రేకులు వేసుకొని చంటి పిల్లలతో పాములు దోమల మధ్య నివసిస్తుంటే ప్రభుత్వం మాపై దయ చూపకుండా నిలువ నీడ లేకుండా చేయడం ఇందరమ్మ రాజ్యానికి చెల్లుతుందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలు సంతోషంగా బతుకుతారని అనుకుంటే కేంద్ర రాష్ట్ర పోలీసు బలగాలతో రెవెన్యూ యంత్రాంగం పేదలను బతకనీయకుండా చేస్తుందని అయ్యా పెద్ద సారు జవహర్ నగర్ లో పేదలపై జరుగుతున్న అన్యాయాన్ని చూడాలంటూ బాధితులు మొరపెట్టుకున్నారు. సుచరిత ఆధ్వర్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పలు అక్రమ కట్టడాలపై రెవెన్యూ పోలీస్ సిబ్బంది సహాయంతో శనివారం కూల్చివేతల చేపట్టారు. కార్పొరేషన్ లోని అంబేద్కర్ నగర్, బిజెపి నగర్, లక్ష్మీనరసింహస్వామి కమాన్ ఎదురుగా నిర్మించిన కట్టడాలపై అక్రమం అంటూ పోలీసులతో ఇళ్లల్లో ఉన్న మహిళలను సామాన్లను బయటకు లాగి కూల్చివేస్తుండడంతో మహిళలు బోరున విలపించారు. అంబేద్కర్ నగర్, బి జె ఆర్ నగర్లో ఇళ్ల మధ్యన ఉన్న రేకుల ఇంటిని కూలగొట్టి స్లాబ్ వేసుకుందామని పిల్లర్లు వేయగా నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడంతో ఐదు లక్షల మేర నష్టపోయామంటూ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోశారు. జవహర్ నగర్ లో 20 ఏళ్ల నుంచి నివసిస్తూ ఇంటి నల్లా టాక్సీలు ప్రభుత్వానికి చెల్లిస్తుంటే మా ఇంటిని ఎలా కులగోడతారు అంటూ రెవెన్యూ యంత్రాంగానికి బాధితులు ప్రశ్నలు సంధించారు. చిన్న పిల్లలు ఉన్నారు ఇలా కూల్చుతూ ఉంటే మేం ఎలా బతకాలి అంటూ పోలీసులను ప్రాధేయపడినా వినకుండా మహిళలను లాకెళ్లి ఇంటిని కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ వీరేంద్ర సాయి, సిబ్బంది రవి, సాయి, కాన్సిరాం, నరసయ్య, రమేష్, పోలీసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అధికారులు జవాబుదారి తనంతో పనిచేయాలి

- ప్రభుత్వ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండేలా స్థల ఎంపిక
- ఉగాది నుండి రేషన్‌కార్డుదారులకు ఉచితంగా సన్నబియ్యం సరఫరా
- తహసీల్దార్ కార్యాలయం నిర్మాణ పనులకు శంకుస్థాపన
- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు

మంథని, మార్చి 29(నినాదం న్యూస్): చట్టానికి లోబడి అధికారులంతా జవాబు దారి తనంతో పని చేయాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి కమాన్ పూర్ మండలంలో 50 లక్షల డి.ఎం.ఎఫ్.టి నిధులతో వ్యయంతో చేపట్టిన తహసిల్దార్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగామంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే కార్యాలయాల నిర్మాణ పనులను ప్రజా ప్రభుత్వం చేపడుతుందని ఆయన తెలిపారు. కమాన్ పూర్, రామగిరి మండల కేంద్రాలలో తహసిల్దార్ కార్యాలయం భవనం, మంథని డివిజన్ కేంద్రంలో సమీకృత అధికారుల సముదాయం, నూతన ఆర్డిఓ కార్యాలయ నిర్మాణం చేపట్టామని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశంతో మాత్రమే ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు ఉన్న సమస్యలను చట్ట ప్రకారం పరిష్కారానికి కృషి చేయాలని, అధికారులలో జవాబుదారితనం తీసుకుని రావడానికి చర్యలు చేపట్టామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి వ్యవస్థ వల్ల జరిగిన నష్టాలను భూ భారతి చట్టంతో పూడ్చేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నామని అన్నారు. మండల కేంద్రాలలో కూడా కార్యాలయాలు అంతా ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా అనువైన స్థలాలను ఎంపిక చేయాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. కుమార్ పూర్ మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కార్యాచరణ చేపడతామని, దీనికి ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని మంత్రి కోరారు. షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు ప్రతిపాదనలు పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. పాఠకుల కోసం ఆధునిక సౌకర్యాలతో గ్రంథాలయం నిర్మిస్తామని అందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని మంత్రి సూచించారు.ప్రభుత్వం కల్పించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం ప్రతి రోజూ కమాన్ పూర్ మండలంలో వేలాది మహిళలు వినియోగించు కుంటున్నారని అన్నారు. మహిళలకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. రైతులకు 2 లక్షల రుణ మాఫీ, 500 రూపాయల బోనస్ అందించామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. ఉగాది నుండి రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేయనున్నామని అన్నారు. రైతులకు ఒక గింజ కూడా తాలు కట్ చేయకుండా మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నేడు కమాన్ పూర్ మండలం తో పాటు రామగిరి, ముత్తారం మండలాల్లో కూడా నూతన తహసిల్దార్ కార్యాల భవనాలను నిర్మిస్తున్నామని , మంథని లో డివిజన్ కు సంబంధించిన అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండే విధంగా సమీకృత కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నామఅన్నారు. అనంతరం కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రామగిరి మండలంలో 65 లక్షలతో చేపట్టిన తహసిల్దార్ భవన నిర్మాణ పనులకు, 67 లక్షలతో చేపట్టిన కస్తూర్బా గాంధీ విద్యాలయానికి అప్రోచ్ రోడ్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం వద్ద 4.5 కోట్ల డి.ఎం.ఎఫ్.టి నిధులతో చేపట్టిన సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులకు, 30 లక్షలతో చేపట్టిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు రిన్నోవేషన్ పనులకు, 35 లక్షలతో చేపట్టిన ముత్తారం కస్తూర్బా గాంధీ విద్యాలయ అభివృద్ధి పనులకు, 80 లక్షలతో చేపట్టిన ముత్తారం మోడల్ స్కూల్ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ లు కే చక్రవర్తి ఈ ఈ పి పి ర్.గిరీష్ బాబు, డీ ఈ.నవీన్ కుమార్ సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అల్వాల్, మార్చి 29 (నినాదం న్యూస్)
తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించారు. మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని సఫిల్‌గూడా చౌరస్తాలోని శనివారం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, టీడీపీ జెండా ఎగుర వేసి, కేకు కట్ చేసి టీడీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఒక పండుగ లాగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ అధికార ప్రతినిధి తిరుమల తిరుపతి దేవస్థానం మెంబర్ నన్నూరి నర్సిరెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ కందికంటి అశోక్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. మౌలాలిగాంధీ నగర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి జెండా ఎగురవేయడం, మల్కాజిగిరి చౌరస్తాలో టీడీపీ జెండా ఎగుర ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి అసెంబ్లీ మాజీ కోఆర్డినేటర్లు ప్రస్తుత అడహాక్ కమిటీ మెంబర్స్ వగ్గు చంద్రశేఖర్ రావు, కారణం గోపి, పిట్ల రామకృష్ణ ముదిరాజ్, బిగుళ్ల శ్రీనివాస్, ఉప్పల్ ప్రకాష్, రమేష్, నాగమణి, లలిత చౌదరి, సుధాకర్, సుమన్, శ్రీనివాస్, భాస్కర చారి, సుందర్, సుబ్బారావు పాల్గొన్నారు.

NINADAM CINEMA

వరుస సినిమాలతో..

కీర్తిసురేష్ బిజీబిజీ

భోళా శంకర్ వచ్చి రెండేళ్లు కావొస్తుంది.. ఇప్పటి వరకు మరో తెలుగు సినిమా సైన్ చేయలేదు కీర్తి సురేష్. దానికి ముందు దసరాలో నానితో నటించారీమే. ఈ సినిమాలో వెన్నెల పాత్రకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆ తర్వాత ఆఫర్స్ కూడా బాగానే వచ్చాయి. కానీ తమిళం, హిందీపైనే ఎక్కువగా ఫోకస్ చేసారు కీర్తి. తాజాగా మళ్లీ ఈమె చూపులు టాలీవుడ్‌పై పడుతున్నాయి. కీర్తి సురేష్ ఓకే అనాలే గానీ తెలుగులో ఈమెకు అవకాశాల కొరత ఎప్పుడూ రాలేదు. కాకపోతే చాలా సెలెక్టివ్‌గా కథలు ఎంచుకుంటారు కీర్తి. పైగా పెళ్లి హడావిడి, బాలీవుడ్ డెబ్యూ ఇవన్నీ ఉండేసరికి తెలియకుండానే తెలుగులో భారీ బ్రేక్ వచ్చేసింది. దీన్ని ఒకేసారి తీర్చేయాలని చూస్తున్నారు ఈ బ్యూటీ. అందుకే రెండు తెలుగు సినిమాలు సైన్ చేసినట్లు తెలుస్తుంది. కీర్తి సురేష్ నటిస్తున్న రివాల్వర్ రీటా, కన్నివేది త్వరలోనే విడుదల కానున్నాయి. వీటితో పాటు మలయాళంలో టొవినో థామస్‌తో ఓ సినిమా చేస్తున్నారు. అలాగే హిందీలో రణ్‌బీర్ కపూర్ సినిమాలోనూ ఆఫర్ వచ్చినట్లు టాక్. ఇవన్నీ ఉండగానే.. తాజాగా తెలుగులో నితిన్, విజయ్ దేవరకొండ సినిమాల్లో కీర్తికి ఆఫర్ వచ్చినట్లు తెలుస్తుంది. నితిన్ హీరోగా వేణు తెరకెక్కించబోయే ఎల్లమ్మ సినిమాలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా ఎంపికైనట్లు ప్రచారం జరుగుతుంది. అలాగే విజయ్ దేవరకొండ, రవికిరణ్ కోలా రౌడీ జనార్ధనలోనూ ఈ భామే హీరోయిన్. ఈ రెండూ దిల్ రాజే నిర్మించబోతున్నారు. గతంలో ఇదే బ్యానర్‌లో నేను లోకల్ చేసారు కీర్తి. మొత్తానికి కాస్త గ్యాప్ ఇచ్చినా.. ఒకేసారి రెండు క్రేజీ ప్రాజెక్ట్‌లతో రాబోతున్నారు ఈ బ్యూటీ.

తెలుగులో చేసింది ఒక్కసినిమానే అయినా..

అమ్మడి అందాలు అదుర్స్

తాన్య రవిచంద్రన్... తెలుగు సినీప్రియులకు పరిచయం అవసరంలేని హీరోయిన్. ఉదయనిధి నటించిన నెంజుక్కు నీది చిత్రంతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే అందం, అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఆ తర్వాత ఆయన శిబిరాజ్ 'మాయోన్' , రవి మోహన్ 'అకిలన్' చిత్రాలలో నటించింది. ఇటీవలే అర్జున్ దాస్ ప్రధాన పాత్రలో నటించిన రసవాడి చిత్రంతో అడియన్స్ ముందుకు వచ్చింది. ప్రస్తుతం అరుణ్ విజయ్ నటిస్తున్న రెట్ట తల చిత్రీకరణలో బిజీగా ఉంది. తమిళంలో వరుస సినిమాలతో బిజీగా ఉన్న తాన్య.. ఇప్పుడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు నెటిజన్స్ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. లెహంగాలో మైండ్ బ్లాంక్ చేస్తోంది తాన్య. లెహంగాలో ట్రెడిషనల్ టచ్ ఇస్తూనే గ్లామర్ పోజులతో మతిపోగొట్టేస్తుంది తాన్య. నిషా కళ్లతో తాన్య మరింత గార్జియస్ గా కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. మెగాస్టార్ చిరంజీవి నటించిన గాడ్ ఫాదర్ చిత్రంలో కనిపించింది తాన్య రవిచంద్రన్. ఇందులో చిరు, నయనతార చెల్లి పాత్రలో నటించింది. ఈ సినిమా తర్వాత తెలుగులో ఈ అమ్మడుకు అంతగా అవకాశాలు రాలేదు.

రిలేషన్‌ను కాపాడుకోవడం ఎంతో కష్టం : విజయ్‌వర్మ

మొన్నటివరకు ప్రేమపక్షుల్లా విహరించిన మిల్కీ బ్యూటీ తమన్నా, నటుడు విజయ్ వర్మ రిలేషన్‌కి పులిస్టాప్ పడిందని కొద్ది రోజులుగా జోరుగా చర్చ నడుస్తుంది. ఇక వారిద్దరు కలిసి ఉండలేరని, ఎవరి దారులు వారు చూసుకున్నారంటూ కూడా ప్రచారం జరిగింది. ఈ సమయంలో విజయ్ వర్మ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రిలేషన్‌షిప్‌ను కాపాడుకోవడం ఎంతో కష్టమైన పని. దాన్ని ఐస్‌క్రీమ్ తిన్నట్లుగా ఆస్వాదించాలి. అప్పుడే సంతోషంగా ఉంటాము. సంతోషాన్ని కాదు బాధ, కోపం, చిరాకు.. ఇలా ప్రతి అంశాన్ని స్వీకరిస్తూ ముందుకుపోతేనే జీవితం బాగుంటుంది. మరోవైపు ఒక బంధాన్ని సంతోషంగా మార్చుకొనే సమయంలో ఎలాంటి పరిస్థితులనైనా స్వీకరించాల్సి ఉంటుందని విజయ్ వర్మ అన్నారు. ఇటీవల తమన్నా-విజయ్ వర్మ బ్రేకప్‌కి సంబంధించి కూడా అనేక ప్రచారాలు నడిచాయి. ఆ సమయంలో ఓ వేదికపై తమన్నా ప్రేమ గురించి మాట్లాడారు. నిస్వార్థమైన ప్రేమను నేను నమ్ముతాను. ప్రేమను ఎప్పుడైతే వ్యాపార లావాదేవీగా చూడటం మొదలుపెడతామో అప్పుడే సమస్యలు ఉత్పన్నమవుతాయి అని ఓపెన్‌గా చెప్పుకొచ్చింది. తాను రిలేషన్‌లో ఉన్నప్పుడు కన్నా లేనప్పుడే చాలా ఆనందంగా ఉన్నాను. భాగస్వామి విషయంలో జాగ్రత్తగా లేకపోతే ఇబ్బందులు తప్పవు అని కూడా తమన్నా హెచ్చరించింది. విజయ్ వర్మ, తమన్నా దాదాపు రెండేళ్లు చెట్టాపట్టాలేసుకుని తిరిగారు. కాని ఇటీవల తమన్నా, వర్మలు జంటగా కనిపించడమే లేదు. ఏ కార్యక్రమానికైనా విడివిడిగానే హాజరవుతుండడంతో అందరిలో అనేక అనుమానాలు కలిగాయి. ఈ

మధ్య రవీనా టాండన్ నివాసంలో జరిగిన హోలీ వేడుకల్లోనూ తమన్నా ఒంటరిగానే పాల్గొన్నారు. విజయ్ వర్మ సపరేట్‌గా వచ్చారు. సెలబ్రేషన్స్ కూడా విడివిడిగానే జరుపుకున్నారు. ఇక 2023లో విడుదలైన 'లస్ట్ స్టోరీస్ 2'లో తమన్నా, విజయ్ వర్మ నటించారు. ఈ సిరీస్ చిత్రీకరణ సమయంలోనే వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. అప్పటి నుండి ఇద్దరు చాలా అన్యోన్యంగా ఉంటూ కలిసి తిరిగారు. కాని ఈ మధ్య మాత్రం ఎక్కడా ఇద్దరు కలిసున్న ఫొటోలు కూడా లేవు. దీంతో ఈ జంట నిజంగా విడిపోయారని ప్రచారం మొదలైంది.

ఎప్పుడు కాంట్రవర్సీలతో..

సినిమా హిట్ అవ్వదు

- సల్మాన్‌ఖాన్

బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ ప్రస్తుతం తన సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా గడుపుతున్నాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం సికందర్ ఒకటి. కోలీవుడ్ దిగ్గజ దర్శకుడు ఏఆర్ మురుగదాస్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. ఈ సినిమాను నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తున్నారు. రష్మిక మందన్నా కథానాయికగా నటిస్తుండగా.. ఈ చిత్రంలో సత్యరాజ్ విలన్‌గా నటిస్తున్నాడు. రంజాన్ కానుకగా మార్చి 30న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో భాగంగా మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు. ఒక ఇంటర్వ్యూలో భాగంగా.. ఈ సినిమా కాంట్రవర్సీ అవుతుందన్న ప్రశ్నకు సల్మాన్ సమాధానమిస్తూ.. తాను కాంట్రవర్సీలకు దూరంగా ఉంటున్నట్లు తెలిపాడు. నా జీవితంలో చాలా కాంట్రవర్సీలను ఎదుర్కొన్నాను. ఇకపై ఎటువంటి వివాదం అవసరం లేదు. నా జీవితంలో ఇప్పటికే చాలా వివాదాలను చూశాను. ఇకనుంచైన ఈ జీవితంలో వివాదాలు లేకుండా ఉండాలని కోరుకుంటున్నా. అలాగే కాంట్రవర్సీలతో ఏ సినిమా కూడా హిట్ అవ్వదంటూ సల్మాన్ చెప్పుకోచ్చాడు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741